


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




## అరాచకమా? అనాగరికమా?

### “ఎక్కడ అన్యాయం జరిగినా ప్రతిచోటా న్యాయానికి ముప్పు వాటిల్లుతుంది ”

- మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్



అధికార యంత్రాంగం ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరిస్తే ఇలాంటి ఘటనలే చోటు చేసుకుంటున్నాయి. ఇటువంటి పరిస్థితిపై ప్రజాస్వామ్య పరిరక్షకులందరూ ఐక్యంగా గళం విప్పాలి. ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండించాలి.

- చంద్రబాబు నాయుడు

( కావలిలో జరిగిన అరాచక సంఘటనపై ట్విట్టర్‌లో చంద్రబాబు స్పందన)



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

"అమరావతి రైతుల కోసం సంఘీభావ పాదయాత్ర" తలపెట్టిన జై భీమ్ భారత్ పార్టీ అధినేత జడ శ్రవణ్ కుమార్ గారి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను. జగన్ రెడ్డి కక్షకు బలి అవుతున్న రాజధాని రైతులకు మద్దతుగా, శాంతియుతంగా పాదయాత్ర చేసుకుంటే ప్రభుత్వానికి భయమెందుకు? తక్షణమే శ్రవణ్ కుమార్ ను విడుదల చేయాలి.

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# యువగళం ... ప్రజాగళం

- రేపటితో వంద రోజులు పూర్తి
- 34 అసెంబ్లీ నియోజకవర్గాలలో పూర్తి
- జననేతకు అడుగడుగునా జనహారతి
- అన్నివర్గాల ప్రజలతో మమేకమైన లోకేష్
- సమస్యల పరిష్కారానికై అక్కడికక్కడే స్పష్టమైన హామీలు



రాష్ట్రంలో అరాచకపాలనను అంత మొందించడమే లక్ష్యంగా జనగళమే యువగళమై మహోజ్వలంగా సాగుతున్న యువనేత నారా లోకేష్ చేపట్టిన చారిత్రాత్మక పాదయాత్ర 100వ రోజుకు చేరుకుంది. 400రోజుల్లో 4వేల కిలోమీటర్లకు చేరుకోవాలని పాదయాత్ర ప్రారంభించిన లోకేష్ వడివడిగా అడుగులువేస్తూ, ప్రజల కష్టాల్లో మమేకమవుతూ ముందుకు సాగుతున్నారు. జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనను క్షేత్రస్థాయిలో ఎండగట్టి, ప్రజలను చైతన్యవంతం చేయడంలో యువగళం తొలిమజిలీ విజయం సాధించింది. జనవరి 27వతేదీన కుప్పంలో ప్రారంభమైన యాత్ర ఇప్పటివరకు 34 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 1269 కి.మీ. మేర యువగళం పాదయాత్ర కొనసాగింది. వందరోజుల సుదీర్ఘ పాదయాత్రలో 32 బహిరంగసభలు, వివిధవర్గాలతో 87 ముఖాముఖి కార్యక్రమాలు, హలో లోకేష్ పేరిట 4 ప్రత్యేక కార్యక్రమాల్లో యువనేత ప్రసంగించారు. రోజురోజుకు యువగళం పాదయాత్రకు ప్రజలనుంచి వస్తున్న అనూహ్య స్పందన అధికారపార్టీలో ప్రకంపనలు సృష్టిస్తోంది. దారిడిపొడవునా జనం యువనేతకు నీరాజనాలు పడుతూ తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువు పెడుతున్నారు. వైసిపి సైకోమూకలు ఒకవైపు, జగన్ రెడ్డి తొత్తులుగా మారిన పోలీసులు మరోవైపు అడుగడుగునా ఆటంకాలు సృష్టించినా లోకేష్ ఉక్కుసంకల్పం ముందు దిగదుడుపే అయ్యాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో 45రోజులు, ఉమ్మడి అనంతపురంలో 9 నియోజకవర్గాల్లో 23 రోజులు, ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఇప్పటివరకు 11 నియోజకవర్గాల్లో 32 రోజులు యువగళం పాదయాత్ర కొనసాగింది. 100రోజుల (Iవ)

# అమెరికాలో ఎన్టీఆర్‌కు అరుదైన గౌరవం

ఎన్టీఆర్ జయంతిని తెలుగు హెరిటేజ్ డే గా గుర్తించిన టెక్సాస్ ఫ్రిస్కో నగర మేయర్ అధికారిక ప్రకటన



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు కు శతజయంతి సంవత్సరంలో అరుదైన గౌరవం దక్కింది. ఎన్టీఆర్ నూరవ జయంతి రోజైన మే 28, 2023 వ తేదీని అమెరికాలోని అతి పెద్ద రాష్ట్రాలలో ఒకటైన టెక్సాస్ నగరం " తెలుగు హెరిటేజ్ డే " గా ప్రకటించింది. టెక్సాస్ రాష్ట్రంలో ఫ్రిస్కో నగర మేయర్ జెఫ్ చెనీ ఈ మేరకు అధికారికంగా ప్రకటించారు. అమెరికాలోని ఒక నగరం ఎన్టీఆర్ జయంతి కి ప్రత్యేక గుర్తింపు ఇవ్వటం తెలుగువారందరికి గర్వకారణమే. తెలుగు హెరిటేజ్ డే గా గుర్తింపునిస్తూ జారీ చేసిన అధికారిక పత్రంలో తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రశంసించటం విశేషం. " తెలుగు అనేది దీర్ఘకాలం జీవించిన జాతి భాష, భారత రాజ్యాంగం గుర్తించిన శాస్త్రీయ భాషలలో ఒకటిగా వున్నది. తెలుగు మాట్లాడే భారతీయులు గొప్ప సాహిత్యం, సాంస్కృతిక చరిత్రను కలిగి వున్నారు. ప్రతి దేశంలోనూ తెలుగు మాట్లాడే వారున్నారు. పారిశ్రామిక వేత్తలుగా, శాస్త్రవేత్తలుగా, సాంకేతిక నిపుణులుగా, రాజకీయ వేత్తలుగా, కళాకారులుగా వున్నత స్థానాలలో రాణిస్తున్నారు. వారిలో అందరూ ఎన్టీఆర్ గా పిలిచే నందమూరి తారకరామారావు ప్రముఖులు. భారత దేశంలోనే (2వ)

## సిబిఐని అడ్డుకుంటున్న సైంధవుడు జగనే: వర్ల రామయ్య

(VIIIవ)




రేపు ఏపీలో మన పరిస్థితి కూడా ఇంతేనేమో!

# ఎర్రిపప్ప జగన్... ధాన్యం ఎప్పుడు కొంటావ్?

నారా లోకేష్



మంత్రి డిక్షనరీ ప్రకారం మీది ఎర్రిపప్ప ప్రభుత్వం
జిఓ.1ను కోర్టు కొట్టేసింది... ఎ1 జెండా పీకేయడం పక్కా!
2024లో రూ.లక్షకోట్ల జగన్ కి, పేదలకు మధ్య యుద్ధం
నన్ను అడ్డుకోవడానికి వైకాపా కుక్కల్ని పంపుతున్నారు
జగన్ రెడ్డిది దొంగలు, డెకాయిట్ల పార్టీ
శ్రీశైలంలో అడుగడుగునా చీటింగ్ చక్రపాణి అక్రమాలు
ఆత్మకూరు సభలో నిప్పులు చెరిగిన యువనేత లోకేష్

తడిచిన ధాన్యం కొనమని ఒక రైతు అడిగితే మంత్రి కారుమూరు ఎర్రిపప్ప అని తిట్టడమేగాక ఎర్రపప్పకు కొత్త అర్థం చెప్పాడు. ఎర్రిపప్ప అంటే బుజ్జినాన్న అని అర్థం అంట. మంత్రి డిక్షనరీ ప్రకారం వైసిపి ది ఎర్రిపప్ప ప్రభుత్వం. జగన్ ఒక ఎర్రిపప్ప సీఎం. నేను మంత్రి డిక్షనరీ ప్రకారం అడుగుతున్నా, ఎర్రిపప్ప జగన్... ధాన్యం ఎప్పటిలోగా కొంటారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు బహిరంగసభలో యువనేత లోకేష్ మాట్లాడుతూ... రైతులంటే మీకు అంత చులకనా? మంత్రి కారుమూరు, జగన్ రాష్ట్ర రైతులకు క్షమాపణ చెప్పే వరకూ మీ ప్రభుత్వాన్ని ఎర్రిపప్ప ప్రభుత్వం అని, ఎర్రిపప్ప జగన్ అని పిలుస్తూనే ఉంటాం. జగన్ ఒక పిరికోడు. అందుకే మీ లోకేష్ ని అడ్డుకోవడానికే జిఓ1 తెచ్చాడు. ఏ1 నువ్వు తెచ్చిన జిఓ1 మడిచి పెట్టుకో అని నేను ఆరోజే చెప్పా. ఏ1 తెచ్చిన జిఓ1 ని హైకోర్టు కొట్టేసింది. జిఓ1 పోయింది. 2024 ఎన్నికల్లో ఏ1 జెండా పీకేయడం పక్కా. అంబేద్కర్ గారి రాజ్యాంగం గెలిచింది. రాజారెడ్డి రాజ్యాంగం చెత్త బుట్టలో పడింది. నన్ను అడ్డుకోవడానికి ఏ1 దగ్గర ఉన్న అన్ని అస్త్రాలు అయిపోయాయి. ఇప్పుడు గొడవలు చెయ్యమని వైసిపి కుక్కల్ని పంపుతున్నాడు. బ్రదర్ జి కేర్ ఫుల్ భయం మా బయోడేటాలో లేదు. సాగనిస్తే పాదయాత్ర అడ్డుకుంటే దండయాత్ర. ఎవడైనా అడ్డుకుంటాం అంటూ ఎగేసుకొని వస్తే తోలు వలుస్తాం. యువగళం...మనగళం...ప్రజాబలం. నాది అంబేద్కరిజం... (IVవ)

# చైతన్యరథం

https://www.telugudesam.org/



> భారతదేశంలో రైతు ఆత్మహత్యల ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి, అభివృద్ధిలో అట్టడుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ రైతుల ఆత్మహత్యలో మాత్రం అగ్రస్థానంలో ఉంది
>
> – బోండా ఉమామహేశ్వరరావు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు

## లోకేష్ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు: కోండ్రు



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ కోండ్రు మురళీమోహన్ అన్నారు. లోకేష్ ప్రజా క్షేత్రంలో రెట్టింపు ఉత్సాహంతో ముందుకు అడుగులేస్తూ ఎన్నో కష్టాలు ఓర్చుకుని అందరినీ ఆప్యాయంగా చిరునవ్వుతో సమస్యలపై వినతులు స్వీకరిస్తూ ముందుకు సాగుతోన్న లోకేష్ పాదయాత్ర సోమవారం కు 100 వ రోజుకు చేరువ సంధర్భంగా లోకేష్ పాదయాత్ర కు సంఘీభావం వ్యక్తం చేస్తూ రాజాం నియోజకవర్గం పట్టణ గ్రామీణ ప్రాంతాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు సోమవారం నాడు రేగిడి మండలం బూరాడ జంక్షన్ నుండి బొబ్బిలి రోడ్డులో గల పోలిపల్లి పైడితల్లి అమ్మవారి దేవాలయం వరకు ప్రజలు భారీగా పాదయాత్ర నిర్వహించాలని కోండ్రు పిలుపునిద్చారు. లోకేష్ పాదయాత్ర తో వైసీపీ ప్రభుత్వం కు కంటిమీద కునుకు లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో అన్యాయాలు, అక్రమాలు, దోపిడీలు పెచ్చుమీరి పోయాయని వాటిని చెక్ పెట్టేందుకు తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు ఓటుతో గట్టిగా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర భవిష్యత్తు సంక్షేమం మొదలవుతుందన్నారు.

## 18న చంద్రబాబు పర్యటనపై టిడిపి నాయకుల సమావేశం



శృంగవరపుకోట మండలం, శృంగవరపుకోట గ్రామంలో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో మండలం కేంద్రంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో ఆమె మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు మన నియోజకవర్గంలో ఈ నెల 18న జరగబోయే ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమములో భాగంగా బహిరంగ సభ కు, రోడ్ షోకు అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అందరూ పాల్గొని విజయవంతం చేయాలవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజీ, గ్రామ కమిటీ అధ్యక్షులు కె.మల్లేశ్వరరావు, మండల పార్టీ ప్రచార కార్యదర్శి, క్లస్టర్ ఇంఛార్జ్ ఇందుకూరి శ్రీను రాజు తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 1 హైకోర్టు రద్దు చేయడం జగన్ ప్రభుత్వానికి చెంపపెట్టు



రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వము తీసుకువచ్చిన బ్రిటీష్ చట్టం జీవో నెంబర్.1 రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయము. ముఖ్యమంత్రి జగన్‌కి చెంప పెట్టని. గాజువాక నియోజవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్. రాష్ట్ర టిడిపి కార్యదర్శి 87వ కార్పొరేటర్ బండా జగన్. జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు. మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ 67 వార్డ్ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు హైకోర్టు ఇచ్చిన తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ హైకోర్టు తీర్పుతో నైనా ఈ రాష్ట్రంలో అధికారంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం జ్ఞానోదయం తెచ్చుకుని అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగాన్ని గౌరవించాలన్నారు. ఈ సందర్భంగా మరణించిన తెలుగుదేశం పార్టీ కార్యదర్శి స్వర్గీయ నామాలు పెంటయ్యకి ఘన నివాళులర్పించారు.

## ఉమ్మడి విశాఖ జిల్లా సర్పంచుల సదస్సు



ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం, పంచాయతీరాజ్ ఛాంబర్ ఆదేశానుసారం ఉమ్మడి విశాఖ జిల్లా సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో అనకాపల్లిలోని కన్యకా పరమేశ్వరి గుడి దగ్గర, వై.ఎం.వి.ఏ కమ్యూనిటీ హాల్ నందు ఉమ్మడి విశాఖ జిల్లా సర్పంచుల సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా వై.వి.బి. రాజేంద్రప్రసాద్ మరియు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వై.వి.బి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ "ప్రస్తుతం రాష్ట్రంలో గ్రామానికి సేవ చేద్దామని ఎన్నో ఆశలతో, ఆశయాలతో సుమారు రెండు సంవత్సరాల క్రితం ఎన్నికై వచ్చిన సర్పంచులు పలు ఇబ్బందులు పడుతున్నారని.73,74వ రాజ్యాంగ సవరణ చట్టాల ద్వారా సర్పంచులకు రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవలసిన నిధులు, విధులు అధికారాలను ఇవ్వకపోగా, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన (2018-2019 నుంచి 2021-2022 వరకు) 14,15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.8660 కోట్లను దారి మళ్లించేసుకొని తన సొంత అవసరాలకు రాష్ట్ర ప్రభుత్వం వాడేసుకోవడంతో గ్రామాలు నిర్వీర్యమైపోతున్నాయని మండిపడ్డారు. అదేవిధంగా "రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించిన రూ.8660 కోట్లు మా సర్పంచులకు తిరిగి ఇవ్వాల్సిందే అని" వై.వి.బి. రాజేంద్రప్రసాద్, వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చింతకాయల సుజాత ముత్యాలు ఉమ్మడి విశాఖ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు, దాడి ఎరుక నాయుడు ఉమ్మడి విశాఖ జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ కన్వీనర్, బిర్రు ప్రతాపరెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్, బొర్రా నాగరాజు రాష్ట్ర కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్, సన్యాసినాయుడు ఉపాధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం.వానపల్లి ముత్యాలరావు కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్, చింతకాయల ముత్యాలు ఉపాధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్, ఆనెపు రామకృష్ణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



పల్నాడు జిల్లాలోని సత్తెనపల్లి నియోజకవర్గంలోని సత్తెనపల్లి పట్టణంలో ఆర్యవైశ్య ప్రముఖులు కొత్త వెంకటేశ్వర్లుని పరామర్శించిన మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ నాయకులు కన్నా లక్ష్మీనారాయణ, సత్తెనపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ రామస్వామి, పట్టణ పార్టీ అధ్యక్షులు కటకం రామకృష్ణ, చౌటా శ్రీనివాసరావు, రామ్మోహన్ రావు, కట్టా రమేష్, నర్రా బాబురావు, తోట శ్రీనివాస్, ఎస్‌కే బాబు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తడిసిన ధాన్యాన్ని వైసిపి ప్రభుత్వమే కొనాలి: బోండా ఉమా

వైసిపి ప్రభుత్వ రైతు విధానాల్ని వ్యతిరేకిస్తూ తడిసిన ధాన్యాన్ని కొనాలని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు డిమాండ్ చేస్తూ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బోండా ఉమా మాట్లాడుతూ భారతదేశంలో రైతు ఆత్మహత్యల ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటని అభివృద్ధిలో అట్టడుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రైతుల ఆత్మహత్యలో మాత్రం అగ్రస్థానంలో ఉందని దుయ్యబట్టారు. రైతులు ఒకవైపున తడిసిన ధాన్యం అమ్మలేక ఇబ్బంది పడుతుంటే వ్యవసాయ శాఖ మంత్రి వాటిని సందర్శించడం కూడా లేదని, అధికారులు తడిసిన ధాన్యం కొనాలంటే రైతులు ఎదురు డబ్బులు ఇవ్వాల్సిన పరిస్థితి కల్పించారని భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటి విధంగా ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులు కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. తక్షణమే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## వైసీపీ కాపులకు తీరని ద్రోహం చేసింది: ఫణీంద్ర నాయుడు



వైసిపి కాపులకి ఎంతో అన్యాయం చేసిందని, అయినా పదవులు కోసం కాపు నాయకులు వైసిపికి వత్తాసు పలుకుతున్నారని విశాఖపట్నం యువత కార్యదర్శి ఫణింద్ర నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. కాపులను గుర్తించిన పార్టీ టిడిపి మాత్రమేనని అన్నారు. కాపులకి మొదటగా కాపు కార్పోరేషన్ ఇచ్చింది చంద్రబాబే అని ఆయన అన్నారు. కొన్ని వేల మంది విదేశాల్లో చదువుతున్నారంటే చంద్రబాబు అమలు చేసిన విదేశీ విద్య పథకమేనని, కాపు నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి రుణాలు ఇచ్చి వారిని ప్రోత్సహించిన ఘనత టిడిపిదే అని అన్నారు. అధికారంలోకి రాగానే 10 వేల కోట్లు ఇస్తావని మాయ మాటలు చెప్పిన జగన్ రూపాయి కూడా ఇవ్వలేదని గుర్తుచేశారు. మన రాష్ట్రం అభివృద్ధి కావాలన్న, అమరావతి రాజదాని కావాలన్న, కాపులకి గౌరవం పెరగాలన్న, వచ్చే ఎన్నికలలో చంద్రబాబును అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఓ నెంబర్ 1 రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయంతో వైసిపి పతనం ఆరంభం మొదలైంది.

- ప్రత్తిపాటి పుల్లరావు, మాజీ మంత్రి

# ఆంధ్రప్రదేశ్ లో అంతిమంగా అంబేద్కర్ రాజ్యాంగమే గెలిచింది: నల్లమిల్లి



అనపర్తిలో తూర్పుగోదావరి జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు తమలంపూడి సుధాకర్ రెడ్డి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరొక్కమారు అంబేద్కర్ రాజ్యాంగం గెలించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2023 నూతన సంవత్సర కానుకగా జగన్ జీవో నెం.1 ను ఒక నిరంకుశ జీవో ను తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతిపక్ష పార్టీలు కానీ, ప్రజా సంఘాలు కానీ, ఇతరులు కానీ ఎవరు బహిరంగ సభలు పెట్టుకోరాదు రోడ్ షో లు చేయరాదు. తనకు మాత్రమే ఆ అవకాశం ఉండాలి వేరే వ్యక్తులకు ఆ అవకాశం ఇవ్వకూడదు అనే ఫ్యాక్షనిష్టు ధోరణితో రాజారెడ్డి రాజ్యాంగం,భారతి రెడ్డి రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకురావడానికి జీవో నెం.1 తీసుకువచ్చారు. జీవో నెం.1 వచ్చిన తరువాత మొట్టమొదటి సారిగా ఇదేం ఒక నిరంకుశ జీవో ను తీసుకువచ్చిన తరువాత ఇదేం ఖర్మ కార్యక్రమానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పర్యటన చేయడం జరిగిందన్నారు. ఇప్పటికి రాష్ట్రంలో దాదాపుగా 80-90 కేసులలో ప్రభుత్వానికి మొట్టికాయలు వచ్చాయి ఎదురు దెబ్బలు వచ్చాయి అయిన కానీ సిగ్గులేని ముఖ్యమంత్రి ఇంకా ఇంకా తన ఫ్యాక్షనిస్టు ధోరణిని, పరిపాలన ను కొనసాగించడం చాలా దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దత్తుడు శ్రీను, తూర్పుగోదావరి జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వరరావు, తూర్పుగోదావరి జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,తూర్పుగోదావరి జిల్లా అధికార ప్రతినిధి వెంకటరామారెడ్డి,రాష్ట్ర బీసీ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వంలో బీసీలకు తీవ్ర అన్యాయం



రాజాం పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన బీసీ సమావేశంలో బీసీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి బీసీలకు జరిగిన అన్యాయం కంటే జగన్ నాలుగేళ్ల పాలనలో జరిగిన అన్యాయమే ఎక్కువ అని బీసీ నాయకులు అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, స్టడీ సర్కిల్స్, స్కిల్ డెవలప్ మెంట్, రెసిడెన్షియల్ స్కూల్స్ వంటి ఎన్నో పథకాలు చంద్రబాబు చేపట్టి బీసీలు చదువుకోవాలని ప్రోత్సహించారు. కానీ జగన్ అన్నీ రద్దు చేసి బీసీలను అన్నివిధాల అణగదొక్కుతున్నారన్నారు. బీసీలను అన్ని రంగాల్లో ముందుకు నడిపించేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తే జగన్ బీసీలను దగా చేస్తూ అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారని, బీసీలు ఏకమైతే జగన్‌ని గద్దె దింపి మళ్లీ టీడిపి అధినేత చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసి మళ్లీ బీసీల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని కొండ్రు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టీడిపి నాయకులు గురవావ నారాయణరావు,రాష్ట్ర బీసీ సాధికారిక విశ్వబ్రాహ్మణ కమిటీ సభ్యులు, జిల్లా కన్వీనర్ ముగడ. శ్రీనువాసరావు,సాధికార తూర్పు కాపు కమిటీ సభ్యులు కర్నేన.మహేష్, రఘుమండల గణపతి, మరిపి.జగన్ మోహన్, మాడుగుల జయరాం, డి.చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ సంఘీభావంగా జరిగే పాదయాత్రను విజయవంతం చేయాలి: ప్రత్తిపాటి



ఎన్నికలు మరో సంవత్సరం లోపు మాత్రమే ఉన్న పరిస్థితులలో రాష్ట్ర పార్టీ పిలుపునిచ్చే ప్రతి కార్యక్రమాన్ని పార్టీ నేతలు, కార్యకర్తలు విజయవంతం చేసే విధంగా కృషి చేయాలని మాజీ మంత్రి ప్రత్తిపాటి పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు. ఇటీవల కాలంలో పార్టీ ఆరంభించిన ఓటర్ వెరిఫికేషన్, హౌస్ మ్యాపింగ్ కార్యక్రమాల నిర్వహణలో రాష్ట్రంలో చిలకలూరిపేట నియోజకవర్గం 11వ స్థానంలో ఉండడం పట్ల ప్రత్తిపాటి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేసినందుకు కృషిచేసిన క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్లు, గ్రామ/వార్డు అధ్యక్షులు, నేతలు ప్రత్యేకంగా ప్రత్తిపాటి అభినందించారు. ఈ సందర్భంగా పలువురు నేతలతో ప్రత్తిపాటి ముఖాముఖి చర్చించి పలు అంశాలపై తమ అభిప్రాయాలను తెలుసుకున్నారు. యువగళం పేరుతో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర ఆరంభింది 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా 15వ తారీఖున పట్టణంలో యువగళం పాదయాత్రకు సంఘీభావంగా 7 కిలోమీటర్ల పాదయాత్రను చిలకలూరిపేట పట్టణంలో నిర్వహించనున్నారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా లోకేష్ పాదయాత్ర విజయవంతంగా సాగుతున్న నేపథ్యంలో, మన వంతుగా ప్రతి ఒక్కరు రాష్ట్ర ప్రభుత్వ అసమర్థ విధానాలను ప్రజల్లోకి ఈ సంఘీభావ పాదయాత్ర ద్వారా విస్తృతంగా తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. 7 కిలోమీటర్లు పాటు జరిగే ఈ పాదయాత్రలో పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలన్నారు.



టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ ఆరుమిల్లి రాధాకృష్ణ నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులతో ముచ్చటించారు.





పశ్చిమగోదావరి జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు పాతూరి రాంప్రసాద్ చౌదరి కుమార్తె యశ్వంత్ దేవి ఆరుమిల్లి రాధాకృష్ణ నివాసంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు కలిసింది. తన తండ్రితో పాటు తాను ఇకపై క్రియాశీలక రాజకీయాలలో పనిచేస్తానని అందుకు ఆశీస్సులు కావాలని చంద్రబాబుని కోరింది

# లోకేష్ పాదయాత్ర సంఘీభావంగా 15న జ్యోతుల నెహ్రూ పాదయాత్ర



స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో జగ్గంపేట గండేపల్లి కిర్లంపూడి గోకవరం మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు 12 క్లస్టర్ ఇంచార్జిలు నియోజకవర్గ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈనెల 15వ తేదీన లోకేష్ యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో జగ్గంపేట రావులమ్మ తల్లి గుడి వద్ద నుండి తాళ్లూరు జియ్యన్న గుడి వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని జ్యోతుల నెహ్రూ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యులు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

"పోలవరం ప్రాజెక్టు విషయంలో జగన్‌రెడ్డి చరిత్ర హీనుడుగా మిగిలిపోతాడు. పోలవరంలో టీడీపి చేసిన పనులకు కేంద్రం డబ్బులు మొత్తం చెల్లించింది. మీ వైసీపీ ప్రభుత్వంలో చేసిన పనులకు డబ్బులెందుకు తీసుకురాలేకపోతున్నావు జగన్‌రెడ్డి?"

– దేవినేని ఉమామహేశ్వరావు, మాజీ మంత్రి





## యువగళం ప్రజాగళంకు సన్నాహక సమావేశం

లోకేష్ పాదయాత్ర ఈనెల 15వ తేదీ నాటికి వంద రోజులు పూర్తవుతున్న సందర్భంగా సంఘీభావ పాదయాత్రను అమ్మిరెడ్డిగూడెం నుంచి గంపలగూడెం వరకు నిర్వహిస్తున్నట్లు తిరువూరు నియోజకవర్గ టీడిపి ఇన్‌చార్జి శావల దేవదత్ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం సంఘీభావ పాదయాత్రకు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దేవదత్ మాట్లాడుతూ జీవో నెంబర్ 1ను హైకోర్టు కొట్టివేయడం భారత రాజ్యాంగ విలువలకు శుభ సూచకమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సంఘీభావ పాదయాత్రను విజయవంతం చేయాలి

యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తవుతున్న సందర్భగా ఈ నెల 15 తారీఖున నరసరావుపేట నియోజకవర్గంలో నిర్వహించే సంఘీభావ పాదయాత్రను విజయవంతం చేయాలని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ చదలవాడ అరవిందబాబు పిలుపునిచ్చారు. ఈ సంధర్భంగా పార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రను అడ్డుకునేందుకు జగన్ ప్రభుత్వం ఎన్నికుట్రలు పన్నినా వాటన్నటిని పటాపంచలు చేస్తూ లోకేశ్ ముందుకు సాగుతున్నారని అన్నారు. పార్టీ కార్యాలయం నుండి నరసరావుపేట మండలం ఇక్కుర్రి గ్రామం వరకు పాదయాత్ర నిర్వహిస్తుమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నరసరావుపేట మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి విశ్వేశ్వరరావు, రాష్ట్ర హెచ్ఆర్డి డైరెక్టర్ వల్లెపు నాగేశ్వరరావు, పెద్దరెడ్డిపాలెం గ్రామ సర్పంచ్ ఇండ్లమూరి రామారావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పులిమిరామిరెడ్డి, కొల్లి బ్రహ్మయ్య, క్లస్టర్ ఇంఛార్జీలు వసంత ఎలమంద,కావూరి శ్రీనివాసరావు, అబ్బూరి శ్రీనివాసరావు, రావిళ్ళ నాగేశ్వరరావు, కడియం కోటి సుబ్బారావు, పచ్చవ కృష్ణ, అత్తులూరి సుబ్బారావు, నాగూర్, యంపరాల ఖాసీం, గుండాల సురేష్, కాండ్రతి సాంబయ్య, గర్నెపూడి నాయుడు, దమ్మటి మల్లికార్జునరావు, పెంట్యాల శివప్రసాద్, మనుకొండ జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.

## జర్మనీలో ఎన్టీఆర్ శతజయంత్యోత్సవాలు

తెలుగునాట సినీ మరియు రాజకీయ రంగాలలో చరిత్ర సృష్టించిన తెలుగుజాతి కీర్తి కిరీటం విశ్వవిఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రాముని శతజయంతి ఉత్సవాలు జర్మనీలోని ఫ్రాంక్ఫర్ట్ నగరంలో మే 20వ తారీఖున జరగబోతున్నాయి.



# పేదల ఆకలి తీర్చడమే టీడీపీ లక్ష్యం



పేదల ఆకలి తీర్చడమే టీడీపీ లక్ష్యమని, టిడిపి అధికారంలోకి రాగానే ప్రతి మండలంలో పెద్దఎత్తున అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తామని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. మైలవరంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసి శనివారానికి 300 రోజులు పూర్తయిన సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి కేక్‌కట్ చేసి పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు స్ఫూర్తితో ప్రతిఒక్కరూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని అన్నారు. జక్కంపూడి కాలనీలో పెద్దఎత్తున మొబైల్ అన్నా క్యాంటీన్లను నిర్వహిస్తున్న కేశినేని శివనాథ్ (చిన్ని)కి ధన్యవాదాలు తెలియజేశారు. గరికపాటి కృష్ణమూర్తి, చింత శేఖర్, ఉప్పులూరి కృష్ణ, నాంపల్లి శ్రీనివాసరావు, నిమ్మగడ్డ మోహన్ తదితరులు అన్నాక్యాంటిన్ నిర్వహణకు బియ్యం అందజేశారు. గరికపాటి శ్రీనివాసరావు రూ.3 లక్షలు, నిమ్మగడ్డ సత్యనారాయణ, తెలుగు యువత లంక లితీష్ చేరో రూ.లక్ష, చేబ్రోలు రాజు సోదరులు రూ.50 వేల ధాన్యం అన్నా క్యాంటీన్‌కు విరాళం అందజేశారు.

## జీవో నెంబరు-1 రద్దు ప్రజా విజయం



జీవో నెంబర్ 1 కొట్టివేత ప్రజాస్వామ్య విజయం అని మాజీ ఎమ్మెల్యే బోడే ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. పెనమలూరు నియోజకవర్గ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఫ్యాక్షన్ పాలనపై ప్రజాస్వామ్యం గెలిచింది. పాదయాత్ర, ర్యాలీ, సభలకు ఆటంకం కలిగించడం సరికాదు. ప్రశాంతంగా నిరసన తెలిపే హక్కు ప్రజలకు, ప్రతిపక్షాలకు ఉంది. ప్రజాస్వామ్యంలో హిట్లర్ వంటి నియంత పాలన శాసనాలు చెల్లవు అని త్వరలోనే ఈ ప్రభుత్వం కూలిపోక తప్పదు. రాన్నున్నది తెలుగుదేశం ప్రభుత్వం అని వ్యక్తం చేసి భారత రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ గారికి నివాళి అర్పించటమైనది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి విస్తృతస్థాయి సమావేశం



వినుకొండ పట్టణంలోని టీడిపి కార్యాలయంలో నియోజకవర్గ టిడిపి అధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు పాల్గొని పార్టీ బలోపేతానికి దిశా నిర్దేశం చేశారు.

## తెనాలిలో 15న 'సంఘీభావ ర్యాలీ'



లోకేష్ పాదయాత్ర ఈనెల 15వ తేదీ నాటికి వంద రోజులు పూర్తవుతున్న సందర్భంగా సోమవారం సాయంత్రం తెనాలిలో సంఘీభావ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర తెలిపారు. ఈ సంధర్భంగా పార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై చర్చించారు.



బెల్లంకొండ మండలంలోని నందిరాజుపాలెంలో "గాండ్ల వీరాంజనేయులు" కుమారుల పంచల బహుకరణ మహొత్సవంలో మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని వారిని ఆశీర్వదించారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి crnews.tdp@gmail.com

దక్షిణ కోస్తా

చైతన్యరథం

https://www.telugudesam.org/



ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇవ్వడానికి ప్రయత్నించిన బిజేపి నాయకులు మొగరాల సురేష్ పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత దుర్మార్గం

– సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మాజీ మంత్రి

# నాలుగేళ్ల వైసీపీ పాలనలో బీసీలకు ఏం ఒరిగింది?

గుంటూరు జిల్లా బిసి విభాగం అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా బిసి సాధికారత కన్వీనర్ల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. బిసి విభాగం అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ సాధికార కన్వీనర్లు అందరు రాష్ట్ర సాధికార కన్వీనర్లతో సమన్వయము చేసుకొని కమిటీలు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈనెల 18 నుండి 22 వరకు బిసి సాధికార వర్గాలు పార్లమెంట్‌లోని అన్ని నియోజకవర్గాలలో పర్యటించి టీడీపీ హయాంలో బిసిలకు జరిగిన మేలు ప్రస్తుత ప్రభుత్వ హయాంలో బిసిలకు జరుగుతున్న నష్టాన్ని టిడిపిని గెలిపించుకోవాల్సిన ఆవశ్యకతను ప్రజలకు



క్షుణ్ణంగా వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి మేదరి సాధికార కన్వీనర్ ధూళిపాళ్ల యేసుబాబు రాష్ట్ర బిసి కృష్ణ బలిజ సాధికార కన్వీనర్ కావేటి వేణుగోపాల్ , రాష్ట్ర బిసి బట్రాజు సాధికార కన్వీనర్ హనుమంతరాజు, మద్దిరాల గంగాధర్, మల్లెల ఈశ్వరరావు, మల్లె విజయ, మాదాల చిన కొండలరావు, వంగర ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ రాజకీయాలకు దూరం కాలేదు: కోటంరెడ్డి

రాజకీయాల్లో నారాయణ ఉండకూడదని ఆయన పై ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టించి వేధిస్తున్నారని టిడిపి సిటీ ఇంచార్జి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. నారాయణ పనిచేసే వ్యక్తి అని నగర ప్రజలకు తెలుసని, ఆయన్ని కావాలనే వైసీపీ ఇబ్బంది పెడుతోందని కోటంరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు కప్పిర శ్రీనివాసులు, వార్డు ఇంచార్జి ఖాదర్ బాషా ఆధ్వర్యంలో సుమారు 100 మంది టిడిపిలో చేరగా వారిని సిటీ ఇంచార్జి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ, నగర అధ్యక్షులు మామిడాల మధు కండువా



కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రేవతి, పిట్టి సత్య నాగేశ్వర్ రావ్, ప్రశాంత్,ఇక్బాల్, బాబు గౌడ్, కమ్మ కల్యాణి, నారా శ్రీనివాసులు, కేపీ చౌదరి,అల్లాబక్షు, కరిముళ్ళ,గోపి, తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 1 రద్దు ప్రజా విజయం



కేవలం ప్రతిపక్షాలను అణగదొక్కేయటానికి జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 1ని హైకోర్టు రద్దు చేయడాన్ని స్వాగతిస్తున్నామని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఇది ప్రజా విజయమని, ఇకనైనా జగన్ బుద్ధి తెచ్చుకొని ఇలాంటి చర్యలకు స్వస్తి పలకాలని అన్నారు. జీవో నెంబర్ 1ని హైకోర్టు రద్దు చేసిన సందర్భంగా, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కందుకూరు పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి, హైకోర్టు తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేశారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు, గుంటూరు సంఘటనలను సాకుగా చూపి, కేవలం టిడిపిని ఇబ్బంది పెట్టేలా కుట్ర చేసి, బ్రిటీష్ కాలం నాటి జీవో నెంబర్ ఒకటిని ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల అధ్యక్షులు నార్నే రోశయ్య, రాష్ట్ర కమిటీ నాయకులు చిలకపాటి మధు, చదలవాడ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బిసి సామాజికవర్గాలను అణచివేస్తున్న జగన్ ప్రభుత్వం

పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బిసి సాధికారత సమితి రాష్ట్ర నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా జాతీయ క్రమశిక్షణ సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆనాడు అన్న ఎన్టీఆర్ బిసిలకు రాజకీయంగా స్థానిక సంస్థల్లో ప్రాధాన్యత కల్పిస్తే, నేడు ఈ వైసిపి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో బిసిలు నష్టపోయి అణచివేతకు గురయ్యారని, రాష్ట్రంలో సగం భాగం పైన ఉన్నటువంటి బిసి లను ఆర్థికంగా, రాజకీయంగా అణగదొక్కుతూ, నవరత్నాల పేరుతో నవరంధ్రాలు వేస్తున్న జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైసిపి వచ్చాక బిసి సబ్ ప్లాన్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని, బిసిల కోసం ఖర్చు చేయాల్సిన 75 వేల కోట్లు దారి మల్లించి ఆర్థికంగా అణగదొక్కారన్నారు. జగన్ రెడ్డి అన్యాయాలను దౌర్జన్యాలను ప్రశ్నించినందుకు



26మంది బిసి కుటుంబ సభ్యులను హత్య చేశారన్నారు. ఈ నెల 18 నుంచి 22 వరకు తెలుగుదేశం పార్టీ తరపున జగన్ రెడ్డి అరాచకాల పై బిసిలందరిని ఏకంచేస్తూ పోరుబాటకు పిలుపునిచ్చామన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## స్పందించిన హృదయం..

### రూ.5వేలు, మంచం, పరుపు, తలగడ సహాయం.. వృద్ధురాలి కళ్లలో ఆనందం..



చంద్రగిరి మండలం, కొత్తశానంబట్ల గ్రామంలో గత కొంతకాలంగా అంతుచిక్కని మంటలతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమాచారం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తి నాని గ్రామంలో పర్యటించారు. బాధితుల పరిస్థితి చూసి చలించిపోయారు. స్పందించిన ఆయన తక్షణ సాయం కింద 7 కుటుంబాలకు రూ.10వేలు చొప్పున 70 వేల రూపాయలు నగదు సహాయం చేశారు. తీవ్రంగా నష్టపోయి నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధురాలు మునిలక్ష్మికి రూ.5వేల నగదుతో పాటు మంచం, పరుపు అందజేశారు పులివర్తి నాని. బాధితురాలు మునిలక్ష్మి కళ్లలో ఆనందం తొణికిసలాడింది. కృతజ్ఞతలు తెలిపి కన్నీటిపర్యంతమైంది.

# ముఖ్యమంత్రి మోసపూరిత వాగ్దానాలు చేయొద్దు: మాలేపాటి



కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రాన్ని పాలించిన ఎంతోమంది ముఖ్యమంత్రులను చూసామిగాని, ఇటువంటి ముఖ్యమంత్రిని ఎన్నడూ చూడలేదన్నారు. ప్రజలు జగన్ పరిపాలన పోయి చంద్రబాబు నాయుడు పరిపాలన రావాలని కోరుకుంటున్నారని హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్ కావలికి వచ్చి 150 కోట్లు కావలి అభివృద్ధికి ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ సమావేశంలో టిడపి నాయకులు మొగిలి కల్లయ్య, మన్నవ రవిచంద్ర, జ్యోతి బాబురావు, బొట్లగుంట శ్రీహరి నాయుడు తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలకు కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేదా

నెల్లూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో టిడిపి నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ కావలి పర్యటనకు వచ్చిన సందర్భంగా, ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇవ్వడానికి ప్రయత్నించిన బిజెపి నాయకులు మొగరాల సురేష్ పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు



అత్యంత దుర్మార్గమని. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలకు కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేదా! మనం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామా! లేక నిరంకుశ వ్యవస్థలో ఉన్నామా అని ఆరోపించారు. జగన్ పాలన లో పోలీసులు వ్యవహరించి నట్లు, నాడు బ్రిటీష్ వారి పాలనలో కూడా పోలీసులు వ్యవహరించలేదని వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బిజేపి నాయకులు మోగారాల సురేష్ పట్ల అనుచితంగా ప్రవర్తించిన పోలీసు అధికారులు పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/



రాష్ట్రంలో ప్రతిపక్షాల గొంతు నొక్కి రాక్షస పాలన సాగించి, రాష్ట్రాన్ని దోచుకోవాలన్న ఉద్దేశ్యం తోనే ఈ జీవో నెంబర్ 1 తీసుకురావడానికి ప్రయత్నించారు.

– మన్నూరు సుగుణమ్మ, మాజీ ఎమ్మెల్యే

# జీవో నెంబర్ 1 రద్దు ప్రజావిజయం: గొల్ల

పదేపదే హైకోర్టు మొట్టికాయలు వేస్తున్నా జగన్ బుద్ధి మారదని తిరుపతి పార్లమెంట్ కార్యాలయంనందు పార్లమెంట్ అధ్యక్షులు గొల్లనరసింహయాదవ్ దుయ్యబట్టారు. ఈ సందర్భంగా విలేకర్లతో 3మాట్లాడుతూ కేవలం ప్రతిపక్షాలను అణగదొక్కేయటానికి జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 1 హైకోర్టు రద్దు చేయడాన్ని



స్వాగతిస్తున్నామని వ్యాఖ్యానించారు. ఇది ప్రజా విజయమని, ఇకనైనా జగన్ బుద్ధి తెచ్చుకొని ఇలాంటి చర్యలకు స్వస్తి పలకాలని అన్నారు. గొల్ల నరసింహయాదవ్ మాట్లాడుతూ కందుకూరు, గుంటూరు సంఘటనలను సాకుగా చూపి, కేవలం తెలుగుదేశం పార్టీని ఇబ్బంది పెట్టేలా కుట్ర చేసి జీవో నెంబర్ 1 ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందన్నారు.

# ప్రతిపక్షాల గొంతు నొక్కి రాష్ట్రాన్ని దోచుకోవడానికి జీవో నెంబర్ 1

రాష్ట్రంలో ప్రతిపక్షాల గొంతు నొక్కి రాక్షస పాలన సాగించి అన్ని వనరులను దోచుకోవాలన్న ఉద్దేశ్యం తోనే జీవో నెంబర్ వన్ తీసుకురావడానికి ప్రయత్నించారని అనంతపురం జిల్లా. కళ్యాణదుర్గం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు పేర్కొన్నారు. జీవో నెంబర్ 1 కొట్టి వేస్తూ కోర్టు ఉత్తర్వులు ఇవ్వడంతో కళ్యాణదుర్గం ఎన్టీఆర్ భవన్ ముందు ఆంధ్రుల ఆరాధ్య దైవం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం



ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కనబెట్టి రాక్షస పాలన కొనసాగిస్తూ జీవో నెంబర్ వన్ బలవంతంగా ప్రతిపక్షాలపై రుద్దుతూ గొంతు నొక్కేందుకు ప్రభుత్వం ప్రయత్నించిందని ఆయన ఆరోపించారు.

# బిసీ ద్రోహి జగన్‌పై, పోరుబాటలో బీసీల సత్తా చాటుదాం

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు బీసీ సెల్ విభాగం పెనుకొండ టీడీపీ కార్యాలయం నందు విలేఖరుల సమావేశంలో బీసీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ పాలనలో అత్యంత తీవ్రంగా నష్టపోయి, దగాకు, అణచివేతకు గురి అయినది బీసీలని. ఎంతో మహోన్నత లక్ష్యం కలిగిన సబ్ ప్లాన్ వ్యవస్థను నిర్వీర్యం చేసి, బీసీల కోసం ఖర్చు చేయాల్సిన 75 వేల కోట్లను దారి మళ్లించి ఆర్థికంగా అనగదొక్కారు. అందుకే ఈ నెల 18 నుండి 22 వరకు జగన్  అరాచకాలపై బీసీలందరిని ఏకం చేస్తూ పోరు బాటకు పిలుపునిచ్చామన్నారు. జగన్‌ని గద్దె దింపి "బీసీ బాంధవ్యుడైన చంద్రన్నను ముఖ్యమంత్రిని చేసుకుంటాము. ఈ కార్యక్రమంలో హిందూపురం



పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు కుంటిమద్ది రంగయ్య, రాష్ట్ర వడ్డెర సాధికార కన్వీనర్ వడ్డే వెంకట్, రాష్ట్ర కురుబ సాధికార కన్వీనర్ రమణ, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, రాష్ట్ర కురుబ సాధికార డైరెక్టర్ నీళ్లపాల రాజగోపాల్, బీసీ సెల్ పెనుకొండ నియోజకవర్గ అధ్యక్షులు అశ్వర్థ నారాయణ, పెనుకొండ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు శంకరప్ప, పెనుకొండ మండల బీసీ సెల్ అధ్యక్షులు ఆదిశేషు, బోయ అనిల్ కుమార్, నాగరాజు, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# చుక్కల భూముల రైతులకు చుక్కలు చూపిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

చుక్కలు భూములు 22ఎ జాబితాలో చేర్చింది అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని దాని మూలంగా రాష్ట్రంలో కొన్ని లక్షలమంది సన్న చిన్న కారు రైతులు ఇబ్బంది పడ్డారని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మన్సూర్ అక్బర్ మాట్లాడుతూ చుక్కల భూములు రైతులు దాదాపు 18 లక్షల మంది కోర్టుకు పోయి ఇబ్బందులు పడ్డారని వారి కష్టాలను గమనించి టీడీపీ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు పేద రైతు ఇబ్బంది పడకూడదు అని 2017 చుక్కల భూములు చట్టం తెచ్చారు. ఈ చట్టం ద్వారా  12 సంవత్సరాలు అనుభవం తో ఉన్న రైతులు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి న్యాయం చేయాలని టీడీపీ ప్రభుత్వం అధికారుల మీద ఒత్తిడి తెచ్చి ఎంఆర్ఓ నుండి ఆర్‌డిఓ ద్వారా కలెక్టర్ ఆఫీస్ కు పరిష్కారం కోసం పంపిచ్చామన్నారు.



తరువాత టీడీపీ ప్రభుత్వం అధికారం కోల్పోవడం జరిగిందన్నారు. నిరంతరం చుక్కల భూములు పరిష్కరించే దిశగా చట్టం చేశామన్నారు. ఈ ప్రభుత్వం లో సంబంధిత అధికారులు రైతులకు లేని పోని సందేహాలు చెప్పి నిరాషకు గురిచేస్తుందన్నారు. ఈ చట్టాన్ని వ్యాపారంగా చేసుకుని రైతులకు చుక్కలు చూపిస్తున్నారు. ఇప్పటికైనా ఎంఆర్ఓ, ఆర్‌డిఓ, కలెక్టర్ కార్యాలయాల్లో పెండింగ్ ఉన్న రైతుల ఫైల్లు పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బేస్తల శంఖారావం పేరుతో పోరుబాట

బేస్తల సమస్యలపై స్పందించకుండా ఆర్థికంగా కుంగ తీస్తున్న జగన్ సర్కారుపై ఈనెల 18 నుంచి దశల వారీగా పోరుబాట నిర్వహిస్తున్నామని బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా కడప టీడిపి కార్యలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బెస్తల సమస్యలపై



ఇప్పటికే పలు రకాలుగా నిరసన కార్యక్రమాలు చేపట్టినా ప్రభుత్వం స్పందించక పోవడం చూస్తే బెస్తలపై ఈ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవు తోందన్నారు. ఇలా అనేక సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను తీవ్ర తరం చేసేందుకు పోరుబాట పట్టనున్నామన్నారు.



ఎమ్మిగనూరు పట్టణంలోని హెచ్‌బిఎస్ కాలనిలో గల మెడికల్ అసోసియేషన్ భవన్ యందు ఎమ్మిగనూరు నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టీడిపి ఉపాధ్యక్షులు డా బి.వి జయనాగేశ్వర రెడ్డి ఇంఛార్జీలు, యూనిట్ ఇంఛార్జీలు, బూత్ ఇంఛార్జిలు, నియోజకవర్గ పరిధిలోని ఆయా గ్రామ, వార్డు టీడిపి అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులతో కలిసి ఆర్‌టిఎస్, టెలిగ్రామ్‌లలో ఇంటిగ్రేటెడ్ శిక్షణా తరగతులు సమావేశం యొక్క ఉద్దేశాన్ని క్లుప్తంగా వివరించారు.

# జీవో నెంబర్ 1 రద్దుపై హర్షం



శ్రీకాళహస్తి పట్టణమునందు పట్టణ అధ్యక్షుడు జి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో హైకోర్టుకు జీవో నెంబర్ 1 రద్దుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ వైసిపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలను రోడ్ల పైన నిలబెట్టిన ప్రభుత్వం అని మా నాయకుడు చంద్రబాబు, మా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు తలపెట్టిన యువగళంకు వస్తున్న ప్రజా మద్ధతును చూసి ఓర్చుకోలేక ఈ వైసిపి ప్రభుత్వం వారు చీకటి జీవో 1 ను రాష్ట్రంలో కొనసాగించింది అన్నారు. ఇకనైనా ఈ వైయస్సార్సీపి పార్టీవారు బుద్ధి తెచ్చుకుని ఇలాంటి జీవోలను తీసుకురావద్దని హితవు పలికారు.

# ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

మైదుకూరు మండలం, ముసల్ నాయిని పల్లె గ్రామంలో



మైదుకూరు టీడీపీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యం.సుబ్బా రాయుడు, చీకిరి వెంకట సుబ్బయ్య, ఇస్మాయిల్,బండి తిరుమలయ్య, యన్.సుబ్బా రాయుడు, సలీం భాష, జయభారత రెడ్డి, శీను, నాగమోహన్, రమణ, కిషోర్, పోలయ్య, లక్ష్మి నారాయణ రెడ్డి, ఇమామ్ సాబ్, జాఫర్ ,రామ్ బాబు,లాలా నాయక్,ప్రభాకర్,మేకల బాబు,నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# షిరాసముద్రంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ, ఎస్.ఆర్ పురం మండలం, నెలవాయి గ్రామం



షిరాసముద్రం బీసీ కాలనీలో మండల టిడిపి అధ్యక్షులు గంధమనేని జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పొన్న దామోదర్, బాలాజీ నాయుడు, గంధమనేని రాజశేఖర్ నాయుడు, బలగాల బాబు నాయుడు, కామసాని నిరంజన్ రెడ్డి, యామాద్రి యాదవ్, సిద్దయ్య శెట్టి, మోహన్ నాయుడు, బల్ల దేవరాజుల నాయుడు, మోహన్ నాయుడు, రామకృష్ణ యాదవ్, భూపతిరెడ్డి, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# యువగళం... ప్రజాగళం

(మొదటి పేజీ తరువాయి)

పాదయాత్రలో రాతపూర్వకంగా యువనేతకు 1900 వినతిపత్రాలు అందగా, దారిపొడవునా వేలాది ప్రజలు లోకేష్ ను కలిసి తమ కష్టాలు చెప్పుకున్నారు. పాదయాత్ర చిత్తూరు జిల్లాలో పూర్తికాకముందే రాష్ట్రవ్యాప్తంగా 9జిల్లాలు, 108 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో జరిగిన 3పట్టభద్రుల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ క్లీన్ స్వీప్ చేయడంద్వారా యువగళం సత్తాచాటారు. పాదయాత్రలో వైసిపి ఎమ్మెల్యేల అవినీతిని ఆధారాలతో సహా బయటపెడుతూ అధికారపార్టీ పెద్దలకు సింహస్వప్నంగా మారారు యువనేత లోకేష్.

**విరామం లేని యువగళం**

యువగళం పాదయాత్ర విరామం లేకుండా ముందుకు సాగుతోంది. 100 రోజుల ప్రయాణంలో యువనేత కేవలం మూడు సార్లు అనివార్య పరిస్థితుల్లో మాత్రమే సెలవులు తీసుకోవాల్సి వచ్చింది. 1. తారకరత్న మరణం 2. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ 3.ఉగాది సందర్భంలో మాత్రమే లోకేష్ పాదయాత్రకు విరామం ఇచ్చారు. గతంలో జగన్ శుక్రవారం వీక్లీ ఆఫ్ పాదయాత్రను చూసిన ప్రజలు... నేడు విరామం లేని లోకేష్ పాదయాత్రపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. కాళ్లకు బొబ్బలు వచ్చినా లెక్కచేయకుండా కష్టాల్లో ఉన్న ప్రజల చెంతకు చేరేందుకు యువనేత ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. శని, ఆదివారాల్లో కూడా లోకేష్ పాదయాత్రను కొనసాగిస్తున్నారు. అందరి సమస్యలను ఓపిగ్గా వింటూ మండుటెండలు, హోరువర్షంలో సైతం యువనేత ఎటువంటి బ్రేక్ లేకుండా పాదయాత్ర కొనసాగిస్తుండటం పార్టీ కేడర్ లో నూతనోత్సాహాన్ని నింపుతోంది.

**సెల్ఫీ ఛాలెంజ్ తో అధికారపార్టీ ఉక్కిరిబిక్కిరి!**

యువగళం పాదయాత్ర దారిలో టిడిపి హయాంలో చేపట్టిన ప్రాజెక్టుల తాలుకూ విజయగాథలు, వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ లోకేష్ విసురుతున్న సెల్ఫీ ఛాలెంజ్ లు అధికార పార్టీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. పెనుగొండ నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహిస్తున్న సమయంలో పాలసముద్రం కియా ఫ్యాక్టరీ వద్ద యువనేత విసిరిన సెల్ఫీ చాలెంజ్ ఇప్పటివరకు యాత్రలో హైలైట్ గా నిలచింది. కళ్లున్నోడు ముందు మాత్రమే చూస్తాడు..ధిమాక్ ఉన్నోడు దునియా మొత్తం చూస్తాడు. చంద్రబాబు దునియా మొత్తం చూసేశారు. ఆ దూరదృష్టి నుంచి వచ్చే ఆలోచనలను ఆచరణలో పెడతారు కాబట్టే ఆయనని దార్శనికుడు అని అంటారు. చంద్రబాబు ఎన్నో ప్రయసలకోర్చి కియాని తీసుకొచ్చినప్పుడు, కమీషన్ల కోసం తెచ్చారని అన్నారు. ఈరోజు కరువుసీమలో వేలమంది యువతకు కియా ఉపాధి చూపిందంటూ చేసిన వ్యాఖ్యలు యువతను కదిలించాయి. టిసిఎల్, జోహో, డిక్సన్ వంటి కంపెనీల వద్ద లోకేష్ విసిరిన సెల్ఫీ చాలెంజ్ లు యువతను ఆకట్టుకున్నాయి. డిక్సన్ కంపెనీ ఉద్యోగుల బస్సు ఎక్కి లోకేష్ సెల్ఫీ దిగుతూ మిస్టర్ జగన్ రెడ్డీ... నేను తెచ్చిన డిక్సన్ కంపెనీ ఇది.. అందులో ఉద్యోగాలు చేస్తున్న అక్కాచెల్లెళ్లు వీరు..నువ్వు ఒక్క కంపెనీ అయినా తెచ్చానని చెప్పుకోగలవా!?, ఒక్క ఉద్యోగమైనా ఇప్పించగలిగానని ప్రకటించగలవా" అంటూ సీఎం జగన్ పై ప్రశ్నల వర్షం కురిపించారు.

**సెల్ఫీ విత్ లోకేష్ తో కార్యకర్తల్లో జోష్**

ప్రతిరోజూ తనను కలవడానికి వచ్చే కార్యకర్తలు, అభిమానులతో సెల్ఫీ విత్ లోకేష్ పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమానికి అనూహ్య ఆదరణ లభిస్తోంది. ఇప్పటివరకు యువనేత లోకేష్ 1.40లక్షలమంది అభిమానులతో ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమం కారణంగా ఒకానొక సమయంలో తీవ్రమైన రెక్కనొప్పి వచ్చింది. ఈ సమయంలో సెల్ఫీలు వద్దని వ్యక్తిగత వైద్యులు వారించిన యువనేత వినలేదు. అభిమానులను నిరాశపర్చకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. యువనేతతో సెల్ఫీ దిగిన వారి ఫోటోలను స్కానింగ్ చేయించి, ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ ద్వారా వారి ఫోన్లకే చేరేవిధంగా ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు ఫోటోలను అప్ లోడ్ చేస్తున్నారు. సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమంతోపాటు



దారిపొడవునా తనను కలిసేందుకు వచ్చిన ఏ ఒక్కరినీ కాదనకుండా ఓపికగా ఫోటోలు దిగుతున్నారు.

ముఖాముఖి సమావేశాలతో సమస్యలపై అధ్యయనం పాదయాత్ర కొనసాగుతున్న సమయంలో ప్రతి నియోజకవర్గంలో వివిధ వర్గాలతో ముఖాముఖి సమావేశాలు నిర్వహిస్తూ వారి సమస్యలపై యువనేత లోకేష్ లోతైన అధ్యయనం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఆయావర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని అధికారంలోకి వచ్చాక తాము ఏం చేయబోతున్నారో స్పష్టం చేస్తున్నారు. రైతులు, యువత, మహిళలు, ముస్లింలు, బిసిలు, ఎస్సీలు, ఎస్టీలు, వ్యాపారులు, ఐటీ ప్రొఫెషనల్స్ తదితర వర్గాలతో యువనేత సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. ముఖ్యంగా జగన్ ప్రభుత్వం ఫీజు రీఎంబర్స్ మెంట్ చెల్లించకపోవడంతో వివిధ కళాశాలలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న విషయాన్ని గమనించిన లోకేష్... అధికారంలోకి వచ్చిన వెంటనే వన్ టైమ్ సెటిల్ మెంట్ ద్వారా సర్టిఫికెట్లు అందజేస్తామని చెప్పారు.

అధికారంలోకి వచ్చిన వెంటనే ఖాళీగా ఉన్న ఉద్యోగాలతో జాబ్ నోటిఫికేషన్, ప్రతిఏటా జాబ్ క్యాలెండర్, పరిశ్రమల ఏర్పాటుద్వారా యువతకు స్థానికంగా ఉద్యోగావకాశాలు కల్పిస్తామని హామీలతో యువతకు భరోసా ఇస్తున్నారు. క్యాస్ట్ సర్టిఫికెట్లు కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా మొబైల్ ఫోన్లకే శాశ్వత కులధృవీకరణ పత్రాలు పంపిస్తామని హామీ ఇచ్చారు. బిసిల రక్షణకు ఎస్సీ, ఎస్టీ తరహా చట్టం, ముస్లింలకు ఇస్లామిక్ బ్యాంక్, వక్ఫ్ బోర్డుకు జ్యుడీషియల్ అధికారాలు, చేనేతలు, రజక వృత్తి పనివారికి ఉచిత విద్యుత్ వంటి హామీలు ఆయా వర్గాలు ఆనందం వ్యక్తంచేస్తున్నాయి.

**ఆకట్టుకుంటున్న హలో లోకేష్!**

పాదయాత్ర నిర్వహించేటప్పుడు ప్రతిజిల్లాలో ఒకచోట నిర్వహించే హలో లోకేష్ కార్యక్రమానికి వివిధ వర్గాల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. తిరుపతిలో ఫిబ్రవరి 2న యువతతో నిర్వహించిన హలో లోకేష్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి పెద్దఎత్తున యువతీయువకులు తరలివచ్చారు. యువత భవిష్యత్ కోసమే తాను యువగళం ప్రారంభించినట్లు చెప్పారు. యువత విషయంలో తెలుగుదేశం పార్టీ విధానాన్ని యువనేత వ్యక్తీకరించారు. ఏప్రిల్ 8న అనంతపురం జిల్లా శింగనమలలో నిర్వహించిన రైతన్నతో లోకేష్ కార్యక్రమానికి భారీఎత్తున రైతులు తరలివచ్చి తమ అభిప్రాయాలను యువనేతకు తెలియజేశారు. టిడిపి అధికారంలోకి వచ్చాక పోలవరాన్ని పూర్తిచేసి, గోదావరి మిగులుజలాలను రాయలసీమకు తెస్తామని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని చెప్పారు. రైతులమోములో ఆనందం చూసినపుడే తన యాత్ర విజయవంతమైనట్లు అని లోకేష్ తెలిపారు. ఏప్రిల్ 24న పంచాయితీరాజ్ దినోత్సవం సందర్భంగా ఆదోని నియోజకవర్గం తుంబళం క్రాస్ వద్ద పల్లెప్రగతి కోసం మీ లోకేష్ పేరుతో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి పార్టీరహితంగా సర్పంచులు తరలివచ్చారు. టిడిపి అధికారంలోకి రాగానే పంచాయితీలకు నిధులు, విధులు కల్పిస్తామని, వాటర్ గ్రిడ్ ఏర్పాటుతో గ్రామాల్లో 24/7 సురక్షితమైన తాగునీరు అందిస్తామని, సర్పంచ్ లకు గౌరవవేతనంతోపాటు గౌరవం పెంచేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. సచివాలయ వ్యవస్థను పంచాయితీలకు అనుసంధానిస్తామని తెలిపారు. మే 7వతేదీన కర్నూలులో ముస్లిం మైనారిటీలతో నిర్వహించిన లోకేష్ తో గుప్తగు కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి ముస్లిం సోదరులు తరలివచ్చి వైసిపి ప్రభుత్వం వచ్చాక తాము పడుతున్న కష్టాలు చెప్పుకున్నారు. జగన్ ప్రభుత్వ అసమర్థత వల్లే మైనారిటీలపై దాడులు పెరిగాయని, టిడిపి అధికారంలోకి వచ్చాక ముస్లింలకు రక్షణ కల్పిస్తామని యువనేత భరోసా ఇచ్చారు. కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటుచేస్తామని, మైనారిటీల ఆస్తుల పరిరక్షణకు వక్ఫ్ బోర్డుకు జ్యుడీషియల్ అధికారాలు కల్పిస్తామని చెప్పారు.

**యువగళం గొంతునొక్కేందుకు విఫలయత్నాలు!**

యువగళం పాదయాత్రకు ప్రజలనుంచి వస్తున్న అనూహ్య స్పందనతో ప్రభుత్వ పెద్దల్లో వణుకు మొదలైంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో యువనేత ప్రచారరథం మొదలు నిలబడే స్టూల్ వరకు అన్నీ లాగేసి గొంతునొక్కే ప్రయత్నం చేశారు. యువనేత లోకేష్ ఏ మాత్రం వెన్నుచూపకుండా కోట్లాదిమంది ప్రజల గొంతుకనే తనగళంగా వినిపిస్తూ రెట్టింపు ఉత్సాహంతో ముందుకుసాగారు. కుప్పంలో యువగళం పాదయాత్ర ప్రారంభం మొదలు తంబళ్లనియోజకవర్గం వరకు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రతి 20 కిలోమీటర్లకు ఒకటి చొప్పున మొత్తంగా 25పోలీసు కేసులు నమోదయ్యాయి. సగటున రెండురోజులకు ఒక కేసు చొప్పున బనాయించారంటే యువగళం గొంతునొక్కేందుకు ప్రభుత్వం ఎంత తీవ్రంగా ప్రయత్నించిందో అర్థం చేసుకోవచ్చు. ఇందులో యువనేత లోకేష్ పై 3కేసులు నమోదు చేశారు. ప్రచార రథం, సౌండ్ సిస్టమ్, మైక్, స్టూల్ తో సహా అన్నింటినీ పోలీసులు సీజ్ చేశారు. చివరకు వైసిపి పెద్దలు ఏస్థాయికి దిగజారారంటే పీలేరులో బాణాసంచా కాల్చారని కూడా అక్కడి ఇన్ చార్జి నల్లారికిషోర్ కుమార్ రెడ్డి, మరికొందరిపై పోలీసులు 3కేసులు నమోదు చేశారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనకు ఇది పరాకాష్ట. యువనేత లోకేష్ తో పాటు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, కుప్పం పీఎస్ మనోహర్, పలమనేరు ఇన్ చార్జి అమర్ నాథ్ రెడ్డి, చంద్రగిరి ఇన్ చార్జి పులివర్తి నాని, పీలేరు ఇన్ చార్జి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిలతో సహా పలువురు టిడిపి నేతలపై పోలీసులు తప్పుడు కేసులు నమోదుచేశారు. ఎంతలా వేధించినా, ఎన్ని తప్పుడు కేసులు బనాయించినా క్రమశిక్షణకు మారుపేరైనా లోకేష్ నేతృత్వంలో యువగళం బృందాలు మొక్కవోని పట్టుదలతో ముందుకు సాగుతున్నాయి. పాదయాత్ర దారిలో పత్తికొండ, కర్నూలు వంటి ప్రాంతాల్లో వైసిపి పేటిఎం బ్యాచ్ యువనేతను అడ్డుకునేందుకు నల్లజెండాలతో విఫలయత్నం చేయగా, లోకేష్ దీటుగా సమాధానమిచ్చి తిప్పికొట్టారు.

IIలో

చైతన్యరథం

# యువగళం... ప్రజాగళం

( I వ పేజి తరువాయి)

పదునైన ప్రసంగాలతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు

యువనేత లోకేష్ తాను పాదయాత్ర నిర్వహించే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకచోట బహిరంగసభ నిర్వహిస్తూ వాడి.వేడి వాగ్బాణాలతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తున్నారు. రాష్ట్రంలో నాలుగేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనా వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారు. ప్రతి బహిరంగసభలో ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు చేస్తున్న అవినీతిని ఆధారాలతో సహా బట్టబయలు చేస్తుండటంతో అధికారపార్టీ నేతలకు ముచ్చెమటలు పడుతున్నాయి. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ఆయా నియోజకవర్గాల్లో తాము ఏంచేస్తామని స్పష్టంగా చెబుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరుతున్న తీరు ప్రజలను ఆకట్టుకుంటోంది. చిత్తూరు జిల్లా పర్యటనలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేస్తున్న అవినీతి, అక్రమాలను ఎత్తిచూపుతూ పాపాల పెద్దిరెడ్డీ... అంటూ సింహగర్జన చేశారు. చిత్తూరు జిల్లాకు ఎవరేంచేశారో చర్చకు రావాలంటూ యువనేత విసిరిన సవాల్ కు ఉక్కిరిబిక్కిరైన మిథున్ రెడ్డి... చివరకు ఎన్నికల కోడ్ నెపంతో లోకేష్ ను జిల్లానుంచి పంపించేశారంటే ఎంతలా భయపడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. అనంతపురం జిల్లాలో ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అక్రమాలను వీడియో ఆధారాలతో సహా ఎండగట్టి సంచలనం సృష్టించారు. కర్నూలు జిల్లాలో కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అవినీతిని తూర్పారబట్టారు. తమబండారాన్ని బట్టబయలు చేస్తున్నాడన్న అక్కసుతో పలుచోట్ల ఎమ్మెల్యేలు బూతులతో ఎదురుదాడికి దిగుతుండగా, డాక్యుమెంట్లు, ఆధారాలతో లోకేష్ వారిని నిలదీస్తూ ప్రజాకోర్టులో దోషులుగా నిలబెట్టడం సంచలనం సృష్టిస్తోంది.

పాదయాత్రలో ఇన్ స్టంట్ గా సాయం!

పాదయాత్ర సందర్భంగా తమ కష్టాలు చెప్పుకున్న పలువురికి ఇన్ స్టంట్ గా సాయం అందిస్తున్నారు. తీవ్రమైన సమస్యల కారణంగా జీవితంలో దెబ్బతిన్న వారికి లోకేష్ ఆర్థికసాయం అందించడం లోకేష్ లోని మానవీయ కోణానికి అద్దం పడుతున్నాయి. ఏప్రిల్ 2న ధర్మవరంలో చేనేతలతో నారా లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత వర్గానికి చెందిన రాములమ్మ అనే మహిళ అప్పుల బాధతో తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని కన్నీరుమున్నీరైంది. దీంతో చలించిన లోకేష్..ఆమె ఇద్దరి బిడ్డల చదువు బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చి, ఎన్టీఆర్ ట్రస్ట్ కు రిఫర్ చేశారు.

ఏప్రిల్ 28న కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు నియోజకవర్గంలో రైతులతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో దళిత మహిళా రైతు రంగమ్మ తన బాధను వెళ్లబోసుకుంది. 12 ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేయడం వల్ల రూ.30 లక్షల అప్పవ్వడంతో తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పగానే..రంగమ్మకు రూ.1 లక్ష సాయాన్ని నారా లోకేష్ ప్రకటించారు. ఆ సాయాన్ని ఎమ్మిగనూరులో 30వ తేదీన రంగమ్మకు అందించారు. అధికారంలోకి వచ్చాక రూ.10 లక్షలు ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చారు.

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో యువనేత పాదయాత్ర సందర్భంగా రజకమహిళ మునిరాజమ్మ యువనేతకు తన కష్టాలు చెప్పుకున్నారు. దీన్ని ఓర్చుకోలేని వైసిపినేతలు ఫిబ్రవరి 27న ఆమె టిఫిన్ కొట్టు ధ్వంసం చేసి..నడివీధిలో నా చీర విప్పుతామని బెదిరించారు. లోకేష్ తో మాట్లాడినందుకు ఊరి వదిలి ఏడాదిపాటు బయటకు పొమ్మంటున్నారు. వైసీపీ కార్యాలయానికి వచ్చి క్షమాపణ చెప్పంటున్నారు. నేను చనిపోవడానికైనా సిద్ధమే..క్షమాపణ చెప్పనని మునిరాజమ్మ కరాఖండీగా చెప్పింది. తర్వాత లోకేష్ ను కలిసి వైసిపినేతల ఆగడాలని తెలియజేసింది. ఆమెకు ధైర్యం చెప్పిన లోకేష్, మునిరాజమ్మకు కొత్తషాపు ఏర్పాటుచేసుకోవడానికి ఆర్థిక సాయం ప్రకటించారు. పార్టీ అధికారంలోకి వచ్చాక ఆమె భర్తకు ఉద్యోగం ఇస్తామని చెప్పారు.



మంత్రి రోజా లోకేష్ కు చీర,గాజులు ఇస్తానని చెప్పడంతో ఆటోలో టీడీపీ మహిళా నేతలు నగరిలోని ఆమె ఇంటికి చీరలు, గాజులు ఇవ్వడానికి వెళ్లారు. ఈ సందర్భంలో మహిళా నేతలను పోలీసులు అరెస్టు చేయడంతో పాటు, వారు వెళ్లిన ఆటోను కూడా పోలీసులతో రోజా సీజ్ చేయించారు. ఆటో కార్మికుడు హమీద్ బాషా ఆటోతోనే తాను జీవనం సాగిస్తున్నానని, దానిని పోలీసులు తీసుకెళ్లారని బాధపడ్డాడు. దీంతో లోకేష్ ఆయనకు ధైర్యం చెప్పి, ఫిబ్రవరి 24న కొత్తఆటో హమీద్ బాషాకు అందించారు.

**వంద కిలోమీటర్లకు ఓ వరం**

యువగళం పాదయాత్ర సందర్భంగా యువనేత నారా లోకేష్ సరికొత్త సాంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. ప్రతి వందకిలోమీటర్ల మజిలీలో ఒక శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తూ... తాము అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో సంబంధిత అభివృద్ధి కార్యక్రమాన్ని చేపడతామని ప్రకటిస్తున్నారు. ఇప్పటివరకు ప్రతి వంద కిలోమీటర్లకు ఒకటి చొప్పున 12 అభివృద్ధి కార్యక్రమాలకు యువనేత లోకేష్ శిలాఫలకాలను ఆవిష్కరించారు. పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చాక ఆయా ప్రాంతాల్లో సంబంధిత అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, లేకపోతే ఆయా ప్రాంత ప్రజలు తనను నిలదీయవచ్చని చెప్పడం యువనేత లోకేష్ నిజాయితీకి అద్దంపడుతోంది.

**ఉమ్మడి చిత్తూరు జిల్లా**

- యువనేత పాదయాత్ర 8వరోజు పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యంలో 100కిలోమీటర్ల మైలురాయిని చేరుకుంది.ఈ సందర్భంగా బంగారుపాళ్యంలో కిడ్నీవ్యాధిగ్రస్తుల కోసం డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు శిలఫలకాన్ని ఆవిష్కరించారు.
- 16వరోజు జిడినెల్లూరు నియోజకవర్గం కత్తెరపల్లిలో 200 కిలోమీటర్లకు చేరుకున్న సందర్భంగా అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో జిడి నెల్లూరులో మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటుచేస్తామని ప్రకటించారు.
- 23వరోజు శ్రీకాళహస్తి నియోజకవర్గం తొండమానుపురం వద్ద యాత్ర 300 కిలోమీటర్లకు చేరుకున్న సందర్భంగా అక్కడ 13 గ్రామాలకు తాగునీరందించే రక్షిత మంచినీటి పథకాన్ని అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో చేపడతామని ప్రకటించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.
- యువగళం పాదయాత్ర 31వరోజు 400 కి.మీ చేరుకున్నసందర్భంగా పాకాల మండలం నరేంద్రకుంట మజిలీలో ఆధునిక వసతులతో 10 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసేందుకు శిలాఫలకం వేశారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లో నరేంద్రకుంటలో పీహెచ్ సీ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.
- 39వరోజు మదనపల్లి శివారు చినతిప్పసముద్రంలో పాదయాత్ర 500వరోజుకు చేరుకున్న సందర్భంగా మదనపల్లిలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్, కోల్డ్ స్టోరేజి ఏర్పాటుచేస్తామని ప్రకటించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

**ఉమ్మడి అనంతపురం జిల్లా**

- 47వరోజు కదిరి నియోజకవర్గం చిన్నయ్యగారిపల్లి వద్ద పాదయాత్ర 600 కి.మీ. చేరుకున్న సందర్భంగా ఆ ప్రాంతంలో టెంపుల్ టూరిజం సర్క్యూట్ ఏర్పాటుచేస్తామని ప్రకటించారు.
- 55వరోజు పెనుగొండ నియోజకవర్గం గుట్టూరు వద్ద 700 కిలోమీటర్ల మైలురాయి చేరుకున్న సందర్భంగా గోరంట్ల, మడకశిర ప్రాంతాల తాగు,సాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి హంద్రీనీవా కాల్వ నుంచి ఎత్తిపోతల పథకం నిర్మిస్తామని శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.
- యువగళం పాదయాత్ర 63వరోజు 800 కిలోమీటర్ల మైలురాయి చేరుకున్న సందర్భంగా శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం మార్తాడు వద్ద చీనీ ప్రాసెసింగ్ యూనిట్ కు యువనేత శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

**ఉమ్మడి కర్నూలుజిల్లా**

- యువగళం పాదయాత్ర 70వరోజు నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం ప్యాపిలిలో ఈరోజు 900 కి.మీ. మైలురాయి చేరుకుంది. ఈ సందర్భంగా ఆలూరు, పత్తికొండ, డోన్, బనగానపల్లె నియోజకవర్గాల ప్రజలకు తాగు, సాగు నీరందించే గుండాల ప్రాజెక్టు నిర్మాణానికి శిలాఫలకం ఆవిష్కరించారు.
- ఆదోని సిరిగుప్ప క్రాస్ వద్ద 77వరోజు యువగళం పాదయాత్ర చారిత్రాత్మక 1000 కి.మీ. మైలురాయి చేరుకుంది. ఈ సందర్భంగా ఆదోని టౌన్ వార్డ్ 21 ని దత్తత తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే 21వ వార్డులో త్రాగునీరు, డ్రైనేజ్, మరుగుదొడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇస్తూ శిలాఫలకం ఆవిష్కరించారు.
- ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగుడ్లలో 86వరోజు యువగళం పాదయాత్ర 1100 కి.మీ. మైలురాయికి చేరుకుంది. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 10వేలమందికి ఉపాధి కల్పించే టెక్స్ టైల్ పార్కు ఏర్పాటుచేస్తామని హామీ ఇస్తూ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.
- జనగళమే యువగళమై మహోజ్వలంగా సాగుతున్న యువగళం పాదయాత్ర 105-2023న నందికొట్కూరు నియోజకవర్గం అల్లూరులో 1200 కి.మీ మైలురాయిని చేరుకుంది. ఈ సదర్భంగా హంద్రీనీవా నుంచి మిడుతూరు ఎత్తిపోతల పథకానికి హామీ ఇచ్చి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

**రాయలసీమలో ప్రధాన సమస్యలు - యువనేత హామీలు**

- రాయలసీమలో సాగు, తాగునీటి ప్రాజెక్టుల పూర్తి, వలసల నివారణ.
- కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు
- హంద్రీనీవా, గాలేరు-గాలేరు నగరి పూర్తిచేస్తాం.
- తుంగభద్ర హెచ్ఎల్ సి, ఎల్ఎల్ సిల కాల్వ ఆధునీకరణ పూర్తి.
- రూ.1986కోట్లతో ఆర్ డిఎస్ కుడికాల్వ పనులు పూర్తి.
- వాటర్ గ్రిడ్ ఏర్పాటు, ఇంటింటికీ తాగునీటి కుళాయి.
- తిరుపతిలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు.
- 90శాతం సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్.
- మదనపల్లిలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు.
- ఉరవకొండ నియోజకవర్గంలో మెగా డ్రిప్ ప్రాజెక్టు పూర్తి
- గ్రామ సచివాలయాలు, వాలంటీర్లను పంచాయితీలతో అనుసంధానం.
- పట్టు రైతులకు సిల్క్ సబ్సిడీ.
- కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీ.
- ఆదోనిలో మిర్చియార్డు, కోల్డ్ స్టోరేజిల ఏర్పాటు.
- వేదవతి ప్రాజెక్టు పూర్తిచేసి సాగునీరు అందిస్తాం.
- కదిరి నియోజకవర్గం చినఎల్లంపల్లి వద్ద టెంపుల్ టూరిజం సర్క్యూట్ ఏర్పాటు.
- శింగనమల నియోజకవర్గం మార్తాడు వద్ద చీనీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు.
- ఎమ్మిగనూరులో మెగా టెక్స్ టైల్ పార్కు ఏర్పాటు.
- ఆలూరు, పత్తికొండ, డోన్, బనగానపల్లి నియోజకర్గాలకు తాగునీరు అందించే గుండాల ప్రాజెక్టు నిర్మాణం.
- రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాలకు సాగు, తాగు నీటిని అందించే జీడిపల్లి- భైరవానితిప్ప ప్రాజెక్టుకు కృష్ణా జలాల తరలింపు పథకాన్ని పూర్తిచేస్తాం.

IIIలో

చైతన్యరథం

# యువగళం... ప్రజాగళం

(1వ పేజీ తరువాయి)

రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాల్ మండలంలో ఉంతకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు నిర్మాణం.

వైకాపా భూబకాసురులు కబ్జా చేసిన లేపాక్షి భూములని స్వాధీనం చేసుకుని, ఆ భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు.

వివిధ వర్గాలకు లోకేష్ ఇచ్చిన హామీలు:

యువనేత లోకేష్ 100 రోజుల పాదయాత్ర వివిధ వర్గాలకు హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక హామీలను అమలుచేసే బాధ్యత తమదని చెప్పారు.

యువతకు హామీలు

- ఏటా జనవరిలో జాబ్ కేలండర్, పోస్టుల భర్తీ.
- ప్రతియేటా డీఎస్సీ.
- జాబ్ మేళాలు నిర్వహించి ప్రైవేటు ఉద్యోగాలు
- యువతకు ప్రత్యేక మ్యానిఫెస్టో.
- జిఓ నెం.77 రద్దు, పాత ఫీ రీఎంబర్స్ మెంట్ విధానం.
- ఓటిఎస్ ద్వారా విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత.
- చంద్రన్న బీమా రూ.10లక్షలకు పెంపు.
- టిడిపి అధికారంలోకి వచ్చాక పరిశ్రమలు రప్పించి, యువతకు ఉద్యోగాలు.
- స్వయం ఉపాధి కోసం నియోజకవర్గం స్థాయిలో ట్రైనింగ్ సెంటర్ల ఏర్పాటు. సబ్సిడీ రుణాల అందజేత.
- కేజీ టూ పీజీ ఉచిత బస్ పాస్ సౌకర్యం.
- మైనార్టీ బాలికలకు ప్రత్యేక కళాశాలలు.

మహిళలకు హామీలు

- మహిళలను గౌరవించేలా ప్రత్యేక పాఠ్యాంశాలు.
- మహిళల రక్షణకు ఈశాన్య రాష్ట్రాల తరహాలో ప్రత్యేక విధానాలు.
- మహిళలను పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దేలా ప్రోత్సాహకాలు.
- అభయ హస్తం పథకం పునరుద్ధరణ.

రైతులకు ఇచ్చిన హామీలు

- అధికారంలోకి రాగానే పోలవరం నిర్మాణం పూర్తి.
- గోదావరి మిగులుజలాలను రాయలసీమకు తెస్తాం
- పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి సీమకు సాగు, తాగునీరు.
- టెక్నాలజీతో వ్యవసాయం అనుసంధానం.
- రాయలసీమ రైతాంగానికి సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్, బోర్లు.
- కల్తీ విత్తనాల విక్రేతలపై ఉక్కుపాదం
- ఎపి సీడ్స్ కార్పొరేషన్ ద్వారా విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు.
- డీకేటీ పట్టాల విషయంలో కర్ణాటక విధానాలు అమలు.
- గతంలో రైతులకు అమలుచేసిన పథకాలు పునరుద్ధరణ

పాదయాత్రలో కార్మికులకు ఇచ్చిన హామీలు

- కార్పెంటర్లకు అవసరమైన విధంగా షెడ్ల నిర్మాణం
- ఆటో యూనియన్ బోర్డు ఏర్పాటు
- సౌకర్యాలతో ఆటో స్టాండ్ల ఏర్పాటు
- చంద్రన్న బీమా పున:రుద్ధరణ, బీమా మొత్తం రూ.10లక్షలకు పెంపు.
- అన్న క్యాంటీన్ పునరుద్ధరణ
- పెట్రోల్, డీజల్ ధరలు తగ్గించి నిత్యవసర సరుకుల ధరలు తగ్గింపు
- అర్హులైనవారికి ఫించన్లు, రేషన్ కార్డులు మంజూరు.
- మొబైల్ ఫోన్లకే శాశ్వత కులధృవీకరణ పత్రాలు.

దళితులకు హామీలు

- అధికారంలోకి వచ్చాక ఎస్సీలకు భూమి కొనుగోలు పథకం
- ఎస్సీ, ఎస్టీలకు గత ప్రభుత్వంలో అమలుచేసిన 27 సంక్షేమ పథకాల పునరుద్ధరణ
- ఎస్సీలపై పెట్టిన అక్రమ కేసుల మాఫీ.
- కార్పొరేషన్ ద్వారా గతంలో అమలైన పథకాలు పునరుద్ధరణ.
- నియోజకవర్గ కేంద్రాల్లో కమ్యూనిటీ హాళ్లు.
- అంబేద్కర్ విదేశీవిద్య, స్టడీ సర్కిళ్ల పునరుద్ధరణ.



- వర్గీకరణ విషయంలో మాదిగలకు సామాజిక న్యాయం.
- అమరావతిలో బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహం, విజ్ఞాన కేంద్రం.

ఎస్టీ/లంబాడీలకు

- తాండాలకు సురక్షిత నీరు, రోడ్ల నిర్మాణం
- ఫైబర్ నెట్ ద్వారా ఇంటర్ నెట్ సదుపాయం
- బడ్జెట్ లో నిధులు కేటాయించి తాండాలలో దేవాలయాల నిర్మాణం.
- కదిరి నియోజకవర్గం కొక్కంటి క్రాస్ పరిధిలో వద్ద ఎస్టీ భవనం నిర్మాణం.
- పార్టీ పెద్దలతో చర్చించిన అనంతరం ఎస్టీలకు భూ పంపిణీపై నిర్ణయం.

ముస్లింలకు ఇచ్చిన హామీలు

- ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు
- ముస్లింలకు ప్రత్యేక మ్యానిఫెస్టో
- వక్ఫ్ బోర్డుకు జ్యుడీషియరీ అధికారం
- ముస్లిం కార్పొరేషన్ కు నిధులు కేటాయింపు.
- ముస్లింలపై పెట్టిన అక్రమ కేసులు మాఫీ
- రంజాన్ తోఫా, దుల్హన్, దుకాన్, మకాన్ పునరుద్ధరణ
- విజయవాడ, కడపల్లో హజ్ హౌస్ ల నిర్మాణాల పూర్తి .
- పేదముస్లింలకు ప్రభుత్వ ఖర్చుతో హజ్ యాత్రకు ఏర్పాట్లు

వెనుకబడిన తరగతులకు హామీలు

- బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం
- బిసిలకు శాశ్వత కులధృవీకరణ పత్రాలు
- బిసి కార్పొరేషన్లకు దామాషా ప్రకారం నిధులు

చేనేతలుబి

- మగ్గం ఉన్న చేనేతలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్.
- మరమగ్గాలున్న వారికి 500 యూనిట్ల ఉచిత విద్యుత్ .
- ముడిసరుకు కొనుగోలుకు రాయితీలతోపాటు రుణాలు మంజూరు.
- చేనేత వస్త్రాలపై జిఎస్టీ రద్దు.
- జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కామన్ వర్కింగ్ షెడ్ల నిర్మాణం
- ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం.

రజకులు

- రజకుల దోబీ ఘాట్లకు ఉచిత విద్యుత్
- ఆదరణ ద్వారా వాషింగ్ మెషీన్లు, 500 యూనిట్లు ఉచిత విద్యుత్
- తిరుపతిలో రజక భవన్ ఏర్పాటుకు కృషి
- దేవుడి వస్త్రాలు ఉతికేందుకు రజకులకే కేటాయించేలా చర్యలు
- అవసరమైన చోట బోర్లు వేయించి దోబీ ఘాట్ల నిర్మాణం

వడ్డెరలు

- వైసీపీ నేతలు లాక్కున్న క్వారీలు స్వాధీనం చేసుకుని తిరిగి వడ్డెర్లకు అప్పగింత.
- ప్రమాదాల్లో మరణించిన వడ్డెర్లకు చంద్రన్న బీమా.

యాదవులు

- యాదవ కార్పొరేషన్ నిధులు కేటాయింపు
- గోశాలలో యాదవులకు రిజర్వేషన్లపై చర్చించి... నిర్ణయం
- గోపాలమిత్రల పునరుద్ధరణ
- గోకులాలు పున:ప్రారంభం
- సబ్సిడీపై గొర్రెలు, ఆవులు అందజేసి, ఇన్సూరెన్స్ సౌకర్యం.
- 22 గొర్రెలు యూనిట్ గా తీసుకుని సబ్సిడీలో అందిస్తాం.
- ఖాళీగా ఉన్న బంజరు భూములను గొర్రెలు మేపుకునేందుకు అప్పగిస్తాం.
- సబ్సిడీపై మేత పంపిణీ చేస్తాం.
- జీవాలను ప్రకృతి వైపరీత్యాల నుండి కాపాడేందుకు సబ్సిడీపై షెడ్ల నిర్మాణం.

గౌడ

- మద్యం షాపుల్లో 20 శాతం రిజర్వేషన్
- ఉపాధిహామీ అనుసంధానంతో కల్లుచెట్ల పెంపకానికి ప్రోత్సాహం
- నీరా కేఫ్ ఏర్పాటు
- ఆదరణ ద్వారా పనిముట్లు
- ప్రమాదంలో చనిపోయిన వారికి రూ.10 లక్షల బీమా

కురుబ/మాదాసి కురుబ

- రాష్ట్ర పండుగలా కనకదాసు జయంతి
- సబ్సిడీపై గొర్రెలు, ఆవులు అందజేసి, ఇన్సూరెన్స్ సౌకర్యం.
- 22 గొర్రెలు యూనిట్ గా తీసుకుని సబ్సిడీలో అందిస్తాం.
- ఖాళీగా ఉన్న బంజరు భూములను గొర్రెలు మేపుకునేందుకు అప్పగిస్తాం.
- మాదాసి కురుబలకు ఎస్సీ సర్టిఫికేట్ మంజూరు చేసేలా చర్యలు
- ప్రభుత్వ నిధులతో బీరప్ప దేవాలయ నిర్మాణం
- బీరప్ప దేవాలయంలో అర్చకులకు జీతాలు అందిస్తాం.

బుడగ/బేడ జంగాలు

- అధికారంలోకి వచ్చిన పదిరోజుల్లో ఎస్సీ సర్టిఫికేట్
- అన్ని రకాల సంక్షేమ పథకాల అందజేత
- దామాషా ప్రకారం నిధుల కేటాయింపు

షత్ర కులస్తులు

- షత్ర కులస్థులకు దామాషా ప్రకారం కార్పొరేషన్ ఏర్పాటుతో నిధుల కేటాయింపు(కదిరి)
- కదిరిలో షత్ర కులస్థులకు యేడాదిలో భవన నిర్మాణం.
- దామాషా ప్రకారం నిధులు కేటాయింపు

ఉప్పర/సగర

- దామాషా ప్రకారం నిధుల కేటాయింపు
- ఉప్పరసోది, ఉప్పర మీటింగ్ అనే మాటలు నిషేధం

వక్కలిగ

- వక్కలిగలను ఓబీసీలో చేర్చే అంశంపై నిర్ణయం
- దామాషా ప్రకారం నిధులు కేటాయింపు

వాల్మీకి/బోయ

- సత్యపాల్ కమిటీ నివేదిక ఆధారంగా ఎస్టీల్లో చేర్చే అంశంపై న్యాయః
- దామాషా ప్రకారం నిధుల కేటాయింపు
- పెండింగులో ఉన్న కమ్యూనిటీ భవనాల నిర్మాణం

మత్స్యకారులుబి

- వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన 217 జీవో రద్దు
- ఆదరణ ద్వారా వలల అందజేత
- బోట్లకు మళ్లీ డీజల్ రాయితీ

ఆర్యవైశ్యులు

- రోశయ్య చేసిన సేవలకు గుర్తుగా మ్యూజియం ఏర్పాటు
- ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ కు నిధులు. చిరువ్యాపారులకు రుణాలు.
- ఆర్యవైశ్య మహాసభను ప్రక్షాళన
- స్వేచ్ఛాయుత వాతావరణంలో వ్యాపారాలు చేసుకునేలా చర్యలు
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం రూపకల్పన
- కాస్ట్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తగ్గింపు
- జీఎస్టీ పోర్టల్ సమస్య పరిష్కారం

# ఎర్రిపప్ప జగన్... ధాన్యం ఎప్పుడు కొంటావ్?

(మొదటి పేజీ తరువాయి)

జగన్ ది సైకోయిజం. మీరు అంబేద్కర్ గారి వైపు ఉంటారా? సైకో వైపు ఉంటారా తేల్చుకోండి. టిడిపి కార్యకర్తల పార్టీ...జగన్ రెడ్డిది దొంగలు, డెకాయిట్ల పార్టీ. చంద్రబాబు గారు విజనరీ...జగన్ ప్రిజనరీ. మనది కియా... వాళ్ళది కోడి కత్తి నాలుగేళ్లలో ప్రిజనరీ పీకింది ఏమి లేదు ఇక పీకబోయేది ఏమి లేదు. శ్రీశైలం సత్తా ఏంటో చూపించారు. ఇక్కడికి వచ్చిన జనాన్ని చూస్తే జగన్ మొఖం మాడిపోవడం ఖాయం. శ్రీశైలం ప్రముఖ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రం. మల్లన్న ఆలయం, భ్రమరాంబికాదేవి దేవాలయం, శ్రీ మహానందీశ్వరుడి క్షేత్రం కొలువైన పుణ్యభూమి శ్రీశైలం. వృధాగా పోతున్న కృష్ణా జలాలను రాయలసీమకు తరలించాలని మొదట ఆలోచించింది స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు. తెలుగుగంగ ప్రాజెక్టు, వెలుగోడు జలాశయం నిర్మించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసారు. ఎంతో చరిత్ర ఉన్న ఈ ప్రాంతంలో పాదయాత్ర చెయ్యడం నా అదృష్టమన్నారు.



## ఊసరవెల్లి జగన్ పేదవాడా?

రోజుకో రంగు మార్చే ఊసరవెల్లి జగన్. అందుకే పేరు మార్చి ఊసరవెల్లి జగన్ అని పెట్టా అని లోకేష్ చెప్పారు. ఊసరవెల్లి జగన్ ఈ మధ్య రెండు విషయాలు పదేపదే మాట్లాడుతున్నాడు. ఆ మాటలు వింటే ఊసరవెల్లి కూడా షాక్ కి గురవుతుంది. ఆ రెండు అంశాల పై నేను క్లారిటీ ఇవ్వాలి అనుకుంటున్నాను. మొదటిది ఊసరవెల్లి జగన్ పేదవాడు అంట. ప్రపంచంలో 8వ వింత ఇదే. లక్ష కోట్ల ఆస్తి ఉంది. లక్ష రూపాయల చెప్పులు వాడతాడు. వెయ్యి రూపాయల నీళ్ల బాటిల్ తాగుతాడు. 2024 ఎన్నికల్లో కోటీశ్వరుడు జగన్ కి, కూటికి లేని పేదలకు మధ్య యుద్ధం జరగుతుంది. రెండోవది సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేస్తారు అంటూ ఊసరవెల్లి జగన్ అసత్య ప్రచారం మొదలు పెట్టాడు. కరప్షన్ కి కేర్ ఆఫ్ అడ్రస్ వైసిపి. సంక్షేమానికి కేర్ ఆఫ్ అడ్రస్ టీడీపీ. ఊసరవెల్లి జగన్ నిక్కర్ వేసుకునే టైం లోనే దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారు. రెండు రూపాయిలకే కిలో బియ్యం, రైతులకు 50 రూపాయలకే హార్స్ పవర్ విద్యుత్, 65 ఏళ్లు దాటిన వారికి 30 రూపాయల పెన్షన్, జనతా వస్త్రాల పేరుతో తక్కువ ధరకే బట్టలు అందించడం, పక్కా ఇళ్ళ నిర్మాణం ఇలా చెప్పుకుంటూ పోతే దేశంలో అమలవుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించింది టీడీపీనే. రూ.200 పెన్షన్ ని రూ.2 వేలు చేసింది. అన్న క్యాంటీన్, చంద్రన్న భీమా, పెళ్లి కానుక, పండుగ కానుకలు ఇచ్చింది చంద్రబాబు గారు. కుడి చేత్తో పది రూపాయలు ఇచ్చి, ఎడమ చేత్తో వంద రూపాయలు దొబ్బేది ఊసరవెల్లి జగన్. పేదరికం, సంక్షేమం, అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు ఊసరవెల్లి జగన్ కి లేదు. ఊసరవెల్లి జగన్ హయాం కంటే చంద్రబాబు గారి హయాంలోనే ఎక్కువ సంక్షేమం.అభివృద్ధి జరిగింది. దీని పై చర్చకు నేను రెడీ ఊసరవెల్లి జగన్ నువ్వు రెడీనా? అని ప్రశ్నించారు.

## ఊసరవెల్లి జగన్ కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్!

ఊసరవెల్లి జగన్ కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్. ఫిట్టింగ్ ఎలా ఉంటుందో చెబుతానన్నారు. ఊసరవెల్లి జగన్ కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 8 సార్లు బాదుడే బాదుడు. ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు. ఇంటి పన్ను బాదుడే బాదుడు. చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు. నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు. ఊసరవెల్లి జగన్ కి దమ్ముంటే ఇంటికి స్టిక్కర్ కాదు కరెంట్ బిల్లుకి, బస్సు టికెట్ మీద, పెట్రోల్, డీజిల్ బిల్లు మీద, చెత్త పన్ను మీద, ఇంటి పన్ను మీదా స్టిక్కర్ వెయ్యాలి. ఊసరవెల్లి జగన్ కట్టింగ్ మాస్టర్. అది ఎలాగో చెబుతాను. అన్న క్యాంటీన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ ఊసరవెల్లి జగన్ అని లోకేష్ విమర్శించారు.



## యువత భవితను నాశనం చేసిన జగన్

ఊసరవెల్లి జగన్ యువత భవిష్యత్తును నాశనం చేశాడని లోకేష్ ఆరోపించారు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు. 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు. ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు. గ్రూప్2 లేదు. డీఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జిఓ77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికి ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం. ఊసరవెల్లి జగన్ మహిళల పసుపు, కుంకుమ చెరిపేస్తున్నాడు. సంపూర్ణ మద్యపాన నిషేధం హామీ ఏం అయ్యింది? సొంత జే బ్రాండ్లు అమ్ముకొని వేల కోట్లు సంపాదిస్తున్నాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సి, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మ ఒడి ఇస్తా అని మోసం చేసాడు. అధికారంలోకి వచ్చాకా పన్నుల భారం తగ్గిస్తాం. నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తామన్నారు. ఊసరవెల్లి జగన్ రైతులు లేని రాజ్యం తెస్తున్నాడు. ఊసరవెల్లి జగన్ పరిపాలనలో పురుగుల మందులు పనిచేయవు. జగన్ బ్రాండ్లు ప్రెసిడెంట్ మెడల్, గోల్డ్ మెడల్, ఆంధ్రా గోల్డ్ కొడితే మాత్రం పురుగులు చస్తాయి. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మీటర్లు పెడుతున్నాడు. రాయలసీమ లో 1000 అడుగుల వరకూ బోర్లు వేస్తే కానీ నీళ్లు రావు....మరి కరెంట్ బిల్లు ఎంత వస్తుందో ఆలోచించండి. మోటార్లకు మీటర్లు రాయలసీమ రైతులకు ఉరితాళ్లు. ఊసరవెల్లి జగన్ ఉద్యోగస్తులను కూడా వేధించాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. పోలీసులకు 4 సరెండర్స్, 8 టీఏ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపీఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు. ఆఖరికి పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వలేని చెత్త ప్రభుత్వం ఇది అని విమర్శించారు.



## బిసిలు, దళితుల ద్రోహి జగన్

బీసీలకు బ్యాక్ బోన్ ఊసరవెల్లి జగన్ విరిచాడని లోకేష్ విమర్శించారు. పేరుకే బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసారు. నిధులు కేటాయించలేదని లోకేష్ చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్ కట్ చేసి 16,500 మందిని పదవులకు దూరం చేసాడు. బీసీలను అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల అక్రమ కేసులు బీసీల పై పెట్టాడు. అందుకే బీసీల భద్రత కోసం ప్రత్యేక బీసీ రక్షణ చట్టం తీసుకొస్తాం. బీసీలకు శాశ్వత కుల ధృవ పత్రాలు అందిస్తాం. బీసీలమని ఆరు నెలలకోసారి కుల ధృవపత్రాలు తీసుకోవాల్సిన దుస్థితి లేకుండా చేస్తాం. మొబైల్ లో ఒక్క బటన్ నొక్కగానే ఇంటికి బిసి కుల ధృవ పత్రాలు వచ్చే ఏర్పాటు చేస్తాం.అవి శాశ్వత కుల ధృవ పత్రాలు గా ఉపయోగపడేలా చట్టం లో మార్పులు తీసుకొస్తాం. దామాషా ప్రకారం బీసీ ఉపకులాలకు నిధులు, రుణాలు ఇస్తాం. ఊసరవెల్లి జగన్ దళిత ద్రోహి. డాక్టర్ సుధాకర్ దగ్గర మొదలైంది. ఇప్పుడు డాక్టర్ అచ్చెన్న వరకూ వచ్చింది. ఇసుక అక్రమాలను ప్రశ్నించినందుకు వరప్రసాద్ కి గుండు కొట్టించారు. మాస్క్ పెట్టుకోలేదని కిరణ్ ని కొట్టి చంపారు. జగన్ లిక్కర్ స్కామ్ పై పోరాడినందుకు ఓం ప్రతాప్ కి చంపేసారు. పెద్దిరెడ్డి అవినీతి పై పోరాడినందుకు జడ్జ్ రామకృష్ణ ని హింసించారు. ఒక్క కేసులో అయినా దళితుల పై దాడి చేసిన వారికి శిక్ష పడిందా? సుబ్రహ్మణ్యం అనే దళిత యువకుడిని చంపేసిన ఎమ్మెల్సీ అనంతబాబు కి సన్మానం చేసి ఉరేగించారు. వైసిపి పాలనలో దళితులను చంపడానికి జగన్ స్పెషల్ లైసెన్స్ ఇచ్చారని ఆరోపించారు.



## జగన్ పాలనలో మైనారిటీలపై వేధింపులు

మైనారిటీలను మోసం చేసాడు ఊసరవెల్లి జగన్ అని లోకేష్ విమర్శించారు. దుల్హన్, రంజాన్ తోఫా వంటి పథకాలు రద్దు చేశాడు. మసీదు, ఈద్గా, ఖబర్ స్తాన్ ల అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కేటాయించలేదు. ఆత్మహత్య చేసుకోవడం మైనార్టీలు మహా పాపంగా భావిస్తారు. ఊసరవెల్లి జగన్ సీఎం అయ్యాక నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. కేవలం వైసీపీ నాయకుల వేధింపుల వల్లే వాళ్లు ఆత్మహత్య చేసుకున్నారు. ఇబ్రహీం అనే ముస్లిం నేతను నరసరావుపేటలో



దారుణంగా నరికి చంపేశారు. పలమనేరులో మిస్బా అనే పదో తరగతి చెల్లిని వైసీపీ నాయకుడు సునీల్ టీసీ ఇప్పించి, బలవంతంగా వేధించడంతో, చదువుకు దూరం చేయడంతో ఆత్మహత్య చేసుకుంది. కర్నూలు లో హాజిరాని అత్యాచారం చేసి చంపేశారు. ఆమె తల్లి బేగంబి కి కనీసం పోస్టుమార్టం రిపోర్ట్ ఇవ్వకుండా ప్రభుత్వం వేధించింది. ఇప్పటికీ ఆ తల్లికి న్యాయం జరగలేదు. టీడీపీ హయాంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసాం. హజ్ యాత్రకు సహాయం చేసాం. ఆనాడు బిజెపీ తో పొత్తు ఉన్నా మైనార్టీల పై ఒక్క దాడి జరగలేదు. ఒక్క సంక్షేమ కార్యక్రమం ఆపలేదన్నారు.రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ ఊసరవెల్లి జగన్ నేను రాయలసీమ బిడ్డని అంటాడు కానీ ఆయన రాయలసీమ కు పట్టిన క్యాన్సర్ గడ్డ అని లోకేష్ యెద్దేవా చేశారు. అప్పర్ తుంగభద్ర కోసం కేంద్రం 5300 కోట్లు కేటాయించింది. ఆ ప్రాజెక్టు పూర్తి అయితే రాయలసీమ ఎడారిగా మారిపోతుంది. రాయలసీమ ఎత్తిపోతల పథకం ఎత్తిపోయింది. ఎన్జిటిలో స్టే ఉంటే కనీసం లాయర్ ని పెట్టే దిక్కులేదు. బాబాయ్ హత్య కేసు నిందితులను కాపాడటా నికి పెద్ద లాయర్లను పెట్టాడు. టిడిపి ప్రభుత్వం రాయలసీమ ప్రాజెక్టుల కోసం ఖర్చు చేసింది 11 వేల కోట్లు. జగన్ 4 ఏళ్లలో ఖర్చు చేసింది 2,700 కోట్లు మాత్రమే. రాయలసీమ రైతులకు టిడిపి హయాంలో ఇచ్చిన డ్రిప్ ఇరిగేషన్ రద్దు చేసాడు జగన్ రెడ్డి. ఎస్సి,ఎస్టీలకు 100 శాతం సబ్సిడీ, మిగిలిన వారికి 90 శాతం సబ్సిడీ తో డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చాం. అన్నమయ్య ప్రాజెక్టు గేట్లు మరమత్తు కూడా మర్చిపోయాడు. ప్రాజెక్టు మొత్తం కొట్టుకుపోయి 61 మంది చనిపోయారు. రిలయన్స్ అమరరాజా, జాకీ వెళ్లిపోవడం వలన రాయలసీమ యువత ఉద్యోగ అవకాశాలు కోల్పోయారని తెలిపారు.

చైతన్యరథం

# ఎర్రిపప్ప జగన్... ధాన్యం ఎప్పుడు కొంటావ్?

( V వ పేజి తరువాయి)

**యువనేతను కలిసిన వ్యాపారులు**

శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు గౌడ్ బంకు సమీపంలో వ్యాపారులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. నాటుసారా తయారీ సాకుతో బెల్లం విక్రయాలపై పోలీసులు దాడులు చేస్తుండటంతో, మంచి బెల్లం దొరక్క ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆన్ లైన్ వ్యాపారాల వల్ల చిన్న, మధ్య తరగతి వ్యాపారులు గిరాకీ లేక నష్టాలపాలవుతున్నారు. పెనుభారంగా మారిన జీఎస్టీని రద్దు చేయాలి. ఆర్యవైశ్య కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలి. నంద్యాల జిల్లాను ఐటీ రంగంలో అభివృద్ధి చేయాలి. మా పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయాలి. పెట్రోల, డీజిల్ ధరలు తగ్గించాలి. వ్యాపారస్తులు, సామాన్యులకు ఊరట కల్పించాలి.



**లోకేష్ స్పందిస్తూ...**

జె-ట్యాక్స్ కోసమే జగన్ ప్రభుత్వం కుంటిసాకులతో వ్యాపారులను వేధిస్తోంది. టీడీపీ అధికారంలోకి వచ్చాక బెల్లం విక్రయాలపై నిషేధం ఎత్తవేస్తాం. వ్యాపారులు స్వేచ్ఛాయుత వాతావరణంలో వ్యాపారాలు చేసుకునే అవకాశం కల్పిస్తాం. అధికారంలోకి వచ్చాక పన్నులు తగ్గించి. పెట్రోల్. డీజిల్ ధరలను తగ్గిస్తాం. దామాషా పద్ధతిన ఆర్యవైశ్య కార్పొరేషన్ కు నిధులు కేటాయిస్తాం. ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా చిరువ్యాపారులకు సబ్సిడీ రుణాలు అందిస్తాం.



**యువనేత లోకేష్ ను కలిసిన డ్వాక్రామహిళలు**

శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు ఎస్ బిఐ వద్ద డ్వాక్రా మహిళలు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. గత ప్రభుత్వంలో పసుపు-కుంకుమ పేరుతో అన్ని డ్వాక్రా సంఘాలకు లక్ష రూపాయల చొప్పున ఇచ్చారు. వైసీపీ పాలనలో వైఎస్ఆర్ ఆసరా పేరుతో కొన్ని సంఘాలకే డబ్బులు ఇస్తున్నారు. కొన్ని సంఘాలకే సున్నావడ్డీ రుణాలు అందిస్తున్నారు. పెళ్లికానుక, బీమా పథకాలు అందించడం లేదు. గత ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్ లోన్లు డ్వాక్రా మహిళలకు వచ్చేవి. నేడు రావడం లేదు. ఇంటి పన్నులు. కరెంటు బిల్లులు ఈ ప్రభుత్వంలో ఎక్కువగా వసూలు చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్ ధర, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి.

**లోకేష్ స్పందిస్తూ...**

రాష్ట్రంలో జగన్ రెడ్డి ప్రభుత్వం డ్వాక్రామహిళల దాచుకున్న పొదుపు సొమ్మును కూడా వదలడం లేదు. డ్వాక్రా మహిళలకు చెందిన రూ.2,200 కోట్ల అభయ హస్తం నిధులను జగన్ ప్రభుత్వం దొంగిలించింది. టీడీపి ప్రభుత్వ హయాంలో



డ్వాక్రామహిళలకు రు.21వేల కోట్ల ఆర్థిక సాయం అందించాం. పెళ్లికానుక, చంద్రన్న బీమా పథకాలను రద్దు చేసి రాష్ట్ర మహిళలను మోసం చేశాడు. కల్తీ మద్యం అమ్మి మహిళల మాంగల్యాలు తెంచుతున్నాడు. 2019 ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేశాడు. టీడీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిస్తాం. జగన్మోహన్ రెడ్డి వివిధ వర్గాలపై విధించిన అడ్డగోలు పన్నుల విధానాన్ని సమీక్షిస్తాం.





**యువనేత లోకేష్ ను కలిసిన రైతులు, కౌలురైతులు**

శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు శివారు బ్రహ్మనాథపురంలో మండలంలోని రైతులు, రైతుకూలీలు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలు విన్నవించారు. ఆత్మకూరు పట్టణం చుట్టూ సిద్ధాపురం, తెలుగుగంగ, పోతిరెడ్డుపాడు పెద్ద చెరువులు ఉన్నాయి. మా పంట పొలాలకు మాత్రం నీరు దొరికే పరిస్థితి లేదు. వర్షాలపైనే ఆధారపడటంతో ప్రతి ఏటా నష్టపోతున్నాం. టీడీపీ అధికారంలోకి వచ్చాక ఆత్మకూరు పట్టణం ఉత్తరాన ఉన్న పొలాలకు నీళ్లు అందించాలి. రస్తాలకు మరమ్మతులు చేయాలి. నదుల అనుసంధానం ద్వారా నీళ్లు అందించాలి. వడ్లరామాపురం రోడ్డులో రస్తాగుండా కాలువ తీసి దాదాపు 600ఎకరాల మధ్య ఉన్న చిన్నవాగు, పెద్దవాగుకు అనుసంధానం చేయాలి. నేతుపల్లి దావాలో పెద్దవాగు మీద బ్రిడ్జి నిర్మించాలి, రస్తాలు ఏర్పాటు చేయాలి. ఇందిరేశ్వరం పాత రస్తా వాగు మీద బ్రిడ్జి కట్టి రస్తా ఏర్పాటు చేయాలి. రైతు కూలీలకు పొలాల వద్ద మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలి. 50ఏళ్లు నిండిన ప్రతి రైతు. కౌలు రైతులకు రూ.3వేలు పెన్షన్ ఇవ్వాలి. రైతులందరికీ బీమా సౌకర్యం కల్పించాలి. వ్యవసాయ పనిముట్లు, యంత్ర పరికరాలు, ట్రాక్టర్లు, విత్తనాలు సబ్సిడీపై ఇవ్వాలి. కల్తీ విత్తనాలు, పురుగుమందులను అరికట్టాలి.





**లోకేష్ స్పందిస్తూ...**

వ్యవసాయంపై కనీస అవగాహన లేని ముఖ్యమంత్రి వల్లే రైతులకు కష్టాలపాలవుతున్నారు. జగన్ రెడ్డి నిర్వాకం కారణంగా రాష్ట్రం జాతీయస్థాయిలో కౌలురైతుల ఆత్మహత్యల్లో 2వస్థానం, రైతుల ఆత్మహత్యల్లో 3వస్థానంలో నిలబడింది. కల్తీ విత్తనాలు, పురుగుల మందుల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. టీడీపి అధికారంలోకి వచ్చాక గొలుసుకట్టు చెరువులకు నీరందించి సాగునీటి సమస్య పరిష్కరిస్తాం. కల్తీ విత్తనాల విక్రేతలపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఏపీ సీడ్ కార్పోరేషన్ ద్వారా నాణ్యమైన విత్తనాలు. ఎరువులు, పురుగుమందులు అందజేస్తాం.





# లేదు, కాదనడం ధృఢమైన నాయకుల లక్షణం !

జీవితంలో ' నో ' చెప్పడం కీలకమని సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ స్పష్టం చేశారు. అనూషా హన్సారియా రాసిన ది సోర్స్ ఫ్యూయల్ పుస్తకాన్ని శుక్రవారం విడుదల చేసిన సందర్భంగా ఈ విషయం చెప్పారు. కష్టమైనప్పటికి అలవాటు అలవాటు చేసుకోవాలన్నారు.అప్పుడే జీవితం సౌకర్యవంతంగా ఉంటుదని పేర్కొన్నారు. ఈ మాటలు వింటే సగటు వ్యక్తులకు అనుమానం వస్తుంది. కాదు, లేదు అనడం వల్ల మానవ సంబంధాలు దెబ్బతింటాయని భావిస్తారు. అయితే కాదనకుండా లేదనడం, లేదనకుండా కాదనడం ధృఢమైన నాయకత్వానికి నిదర్శనం అంటున్నారు వ్యక్తిత్వ వికాస నిపుణులు. దీనినే ఇంగ్లీషులో అసెర్టివ్ నెస్ అంటారు. దీనిపై ఉన్నత స్థాయి వ్యక్తులకు శిక్షణ ఇస్తుంటారు. అంటే నిర్మోహమాటం. స్పష్టమైన భావం. ధృఢమైన నిర్ణయం అని భావం. చాలా మంది మొహమాటం వల్ల అందరికీ మాట ఇస్తుంటారు. అడిగిన వారికంతా సరే చూద్దాం, చేదాం అంటుంటారు. తరువాత మాట నిలుపుకోలేక, మాట తప్ప లేక వాయిదాలు వేస్తూ, సాకులు చూపుతూ తంటాలు పడుతుంటారు. ఇలాంటి మానసిక స్థితిని సైకాలజిస్టులు జెంటిల్మెన్ సిండ్రోమ్ అంటారు. దీనివల్ల ఆందోళన, మానసిక వత్తిడికి గురికా వలసి వస్తుంది. కొన్ని సందర్భాల లో ఏమీ చేయలేక ఉదాసీనంగా వ్యవహరిస్తుంటారు. ఆకరికి చాతకాని వారు, చవటలు , మోసగాళ్ళు అన్న నిందలు మోయ వలసి వస్తుంది. అందుకే మన పెద్దలు అంత్య నిష్టూరం కంటే ఆది



నిష్టూరం మేలంటారు. వ్యవహార శైలిలో నిర్మోహమాటంగా, ధృఢమైన నిర్ణయాలు తీసుకోవాలని అంటారు నిపుణులు. వ్యవహార శైలి విశ్లేషకులు ప్రవర్తనను మూడు రకాలుగా వర్గీకరిస్తారు. ఒకటి తల్లి దండ్రుల ప్రవర్తన, దీనినే కొంత కటువుగా ఆదేశాలు ఇవ్వడం అని చెప్ప వచ్చు. రెండవది పెద్ద మనుషుల తరహా ప్రవర్తన అంటారు. దీనిని సహానుభూతితో కూడిన గౌరవ ప్రదమైన తీరుగా చెప్పవచ్చు. మూడవది చిన్న పిల్లల మాటతీరు. ఇందులో అమాయకత్వం, గందరగోళం, అయోమయం కనిపిస్తుంటుంది. కాబట్టి పరిణతి చెందిన వ్యక్తులు విజ్ఞత కలిగిన పెద్ద మనుషుల్లా ప్రవర్తించాలి. ఇది ప్రతి రంగంలో అద్భుతంగా పని చేస్తుందని ప్రవర్తనా శాస్త్ర నిపుణులు చెపుతుంటారు.ఇక్కడ కొన్ని అంశాలను గుర్తించాలి. నిర్మోహమాటం అంటే నిర్దాక్షిణ్యం కాదు. అలాగే ధృఢత్వం అంటే నియంతృత్వం కాదు.సమస్యలు ఎదురైనప్పుడు లేదా నిర్ణయాలు తీసుకోవలసి వచ్చి నపుడు విషయాన్ని శాస్త్రీయంగా విశ్లేషించాలి. మంచి చెడులను బేరీజు వేసుకోవాలి. ప్రత్యామ్నాయాలు ఆలోచించి ఉన్నంతలో ఉత్తమమైన మార్గం ఎంచుకోవాలి. నాయకులు అంటే ఒక లక్ష్యం కోసం ఒక బృందాన్ని నడిపించి సాధించే వారు అని అర్థం. లక్ష్య సాధనలో వ్యూహం, సామర్థ్యం, నైపుణ్యం, బృంద ప్రవర్తన, పనితనం, పటిమ,అవరోధాలను అధిగమించడం లాంటి పలు అంశాలు ప్రభావం చూపుతాయి. కాబట్టి వ్యక్తులను అన్ని విధాలా అంచనా వేసి బృందంలో కలుపుకున్నప్పుడే లక్ష్యం సులభ సాధ్యం అవుతుంది. ఈ నేపథ్యంలో నాయకులకు మొహమాటం, ఉదాసీనత, నిర్లక్ష్యం, నిందించే గుణం ఉండకూడదు. నాయకులు బృందంలో స్నేహితులు, ప్రేరకులు, మార్గ దర్శకులు, పరిష్కర్తలుగా వ్యవహరించాలి. అర్హతలను బట్టి పని లేదా పదవి ఇవ్వాలి. అసమర్థులకు అవకాశం ఇస్తే మొదటికే మోసం వస్తుంది. అలాగే బృంద సభ్యులకు తగిన శిక్షణ ఇవ్వడంతో పాటు పని తనాన్ని మదింపు వేయాలి. అవసరమైతే పక్కన పెట్టడానికి వెనకాడ కూడదు. కాబట్టి నాయకులు నిర్ణయాయి తీసుకునే సమయంలో జాగ్రత్తగా ఆరోచించాలి అమలు చేసే సమయంలో ధృఢంగా వ్యవహరించాలి. ఇది తుపాకీ గురి పెట్టి పేల్చడం లాంటిది. అలాగే బృంద సభ్యులకు సకాలంలో సరైన సమాచారం అందించాలి. స్పష్టమైన మార్గదర్శనం చేయాలి. అందరికి అందుబాటులో ఉంటూ ప్రోత్సహించాలి. ఎంతకూ మారని వారిని బాధ్యతల నుంచి తప్పించడం మంచిది. అయితే మరొక తగిన బాధ్యత ఇవ్వడంలో తప్పు లేదు. దిరుగు చిన్నదిగా ఉన్నప్పుడే కుట్టాలి లేదంటే పూర్తిగా చిరిగే ప్రమాదం ఉంటుంది. మధుమేహం ముదిరి వేలు తీయ వలసి వచ్చినపుడు ఉదాసీనంగా వ్యవహరిస్తే కాలు తీసివేయవలసి వస్తుంది. కాబట్టి నాయకులు వ్యవహార శైలి, నిర్ణయాత్మక శక్తి, పరిష్కార యుక్తి, భావ వ్యక్తీకరణ నైపుణ్యం పెంపొందించుకుని ధృఢంగా తయారు కావాలి. ఈ సూత్రాలు, రాజకీయ పార్టీలు, కార్పొరేట్ సంస్థలకు మాత్రమే కాదు ప్రతి చోట అవసరం అవుతాయి.



డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి
రాష్ట్ర అధికార ప్రతినిధి

# 'దీవెనల' ఎగవేతతో రోడ్డున పడ్డ విద్యార్థులు : సయ్యద్ రఫీ

జగన్ రెడ్డి పాలనలో విద్యార్థులపడుతున్న బాధలు, ఇక్కట్లు, వారుపడుతున్న వేదన అంతా ఇంతాకాదని, జగనన్న వసతి దీవెన, విద్యాదీవెన పథకాల అమల్లో ముఖ్యమంత్రి ఘోరంగా విఫలమయ్యాడని, పథకాలకు సంబంధించి 4విడతల సొమ్ముని నిలిపివేశాడని, దాంతో విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారిందని టీడీపీ అధికారప్రతినిధి సయ్యద్ రఫీ తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ "2020-21లో ఒకవిడత, 2022-23లో మూడువిడతల ఫీజురీయింబర్స్ మెంట్ సొమ్ముని జగన్మోహన్ రెడ్డి ఎగ్గొట్టాడు. ఒక్కోవిడతలో రూ.600కోట్ల చొప్పున మొత్తంగా 4విడతల్లో జగ న్ రూ.2,400కోట్లు విద్యార్థుల తరుపున చెల్లించకుండా, ప్రభుత్వం విద్యాసంస్థలకు బకాయిలు పెట్టింది. దానితోపాటు వసతిదీవెన కింద ప్రతిసంవత్సరం రెండువిడతలుగా డబ్బు చెల్లిం చాల్సి ఉంది. 4ఏళ్లలో జగన్ వసతిదీవెన కిందకూడా రూ.2,400కోట్లు ఎగ్గొట్టాడు. విద్యాదీవెన, వసతిదీవెన పథకాలకింద జగన్ మొత్తంగా విద్యార్థులకు రూ.5వేలకోట్ల ఎగ్గొట్టాడు. ముఖ్యమంత్రి చేసిన తప్పుకు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల జీవితాలతో చెలగా టమాడుతున్నాయి. విద్యార్థులకు వారి విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లు ఇవ్వ కుండా యాజమాన్యాలు నిలిపివేస్తున్నాయి. దాంతో విద్యార్థులకు సర్టిఫికెట్లుఅందని దుస్థితి. విద్యార్థులు, తల్లులు వారిబాధల్ని చెప్పుకోవడానికి ముఖ్యమంత్రిని కలుద్దామంటే, ఆయన చుట్టూ పోలీస్ వలయంలో ఉండి, ఎవరినీ దగ్గరకురానివ్వడు. ఉత్తుత్తి బటన్ నొక్కుడు కార్యక్రమాల్లో బిజీగా ఉంటూ, వాటికి సంబంధించి వందలకోట్ల ప్రజలసొమ్ముతో సాక్షిపత్రికలో ప్రకట నలు వేయించడంలో ముందువరుసలో ఉంటు న్నాడు. గతప్రభుత్వ బకాయిలు తాను చెల్లిస్తున్నానన్న ముఖ్యమంత్రి మాటలన్నీ పచ్చి అబద్ధాలే. రూ.450కోట్ల కోసం విద్యాసంస్థల్ని హైకోర్టు మెట్లు ఎక్కించిన ఘనత జగన్ కే దక్కింది. తాను అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా లేదా అనేఆలోచన లేకుండా, పథకాలపేరుతో సాక్షిమీడియాకు ఎలా ప్రకటనలు కట్టబెట్టాలన్న యావతో వ్యవ హరిస్తున్నాడు. గతప్రభుత్వాలు బకాయిలు పెట్టాయని అబద్ధాలు చెబుతున్న ముఖ్యమంత్రి , తనప్రభుత్వ బకాయిలపై ఎందుకు నోరెత్తడన్నారు. విద్యాసంస్థలకు ప్రభుత్వంచెల్లించాల్సిన బకా యిలు చెల్లించకుంటే, సంస్థల మనుగడ ప్రశ్నార్థకంకాదా అని ప్రశ్నించారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకోవ డమే కాకుండా విద్యావ్యవస్థనే జగన్ సర్వనాశనంచేశాడు. రూ.450 కోట్ల బకాయిలకోసం విద్యాసంస్థల యాజమాన్యాలు హైకోర్టు మెట్లు ఎక్కించే దుస్థితికల్పించాడు. 2లక్షల మంది విద్యార్థులు ముఖ్యమంత్రి నిర్వాకంతో నష్టపోయే పరిస్థితి. చదువులు పూర్తిచేసు కొని కూడా సర్టిఫికెట్లు చేతికి అందక తమజీవితాలు ఏమిటా అని తీవ్రంగా ఆందోళనచెందుతున్నారు. బకాయిలు అడిగిన విద్యాసంస్థల్ని బెదిరించడం, బేరాలు ఆడటం ఈ ముఖ్యమంత్రికే చెల్లింది. ఇవ్వాల్సిన బకాయిల్లో 75 శాతం మాత్ర మే చెల్లిస్తామని, కాదం టే తనిఖీలపేరుతో అధికారుల్ని పంపిస్తామని యాజమాన్యాల్ని వేధిస్తూ బేరాలు ఆడు తోంది. రాష్ట్రంలో ఉన్నది ప్రభుత్వ మా లేక వ్యాపారసంస్థా? జగన్ ఫీజురీయింబర్స్ మెంట్ సొమ్ముని తల్లులఖాతాల్లో వేయ డంవల్ల 40శాతంసొమ్ము వారి ఖాతాల్లో పడలేదని, ఈపద్ధతి మార్చు కోవాలని స్వయంగా హైకోర్టే చెప్పింది. జగన్



ప్రభుత్వమిచ్చిన, జీవో-28, జీవో-64లను కొట్టేసింది. హైకోర్ట్ జీవోలు కొట్టేసినా కూడా లెక్కచేయకుండా జగన్ నవంబర్-30, 2021న ఫీజురీయింబ ర్స్ మెంట్ బకాయిలు తల్లులఖాతాల్లోనే వేస్తూ జీవో-35 ఇచ్చాడు. ముఖ్యమంత్రికి కోర్టులంటే లెక్కలేదు. న్యాయమూర్తులంటే గౌరవం లేదు. హైకోర్టుఆదేశాలను బేఖాత రు చేస్తూ ముఖ్య మంత్రి అడ్డగోలుగా వ్యవహరించడంతో విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకమవుతోంది. జగన్ ఫీజు రీయింబర్స్ మెంట్ సొమ్ముని తల్లుల ఖాతాల్లో వేయడంవల్ల వారు కుటుంబ అవసరాలకోసం ఆ సొమ్ముని వాడు కుంటూ, కళాశాలలకు చెల్లించడంలేదు. జగన్ ఓట్లరాజకీయం చేసే పనితో అంతిమంగా విద్యార్థులే నష్టపోతున్నారు. విద్యార్థుల జీవితాలను నాశనంచేసే పను లకు ముఖ్యమంత్రి ఇకనైనా స్వస్తిచెప్పాలని టిడిపి డిమాండ్ చేస్తోంది. రాష్ట్రప్రభుత్వ నిర్ణయాలతో ఏపీ విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసంకోసం పొరుగు రాష్ట్రాల వైపు చూస్తున్నారు.

చైతన్యరథం

# సిబిఐని అడ్డుకుంటున్న సైంధవుడు జగనే : వర్ల రామయ్య

ప్రజల ధన, మాన, ప్రాణరక్షణకోసం, ప్రివెన్షన్ అండ్ డిటెన్షన్ ఈ రెండు సూత్రాలపై పోలీస్ శాఖ పనిచేయాలి. కానీ మనరాష్ట్రంలో జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత పోలీస్ శాఖ తద్భిన్నంగా పనిచేస్తోందని టిడిపి వర్ల రామయ్య ఆరోపించారు. మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజల ధన, మాన, ప్రాణరక్షణకోసం పోలీస్ వ్యవస్థ పనిచేస్తూ ఉంటుంది. ప్రివెన్షన్ అండ్ డిటెన్షన్ ఈ రెండుసూత్రాలపై కూడా పోలీస్ శాఖ పనిచేస్తూ ఉంటుంది. కానీ మనరాష్ట్రంలో దుర్మార్గమైన విషయం గౌరవ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత తద్భిన్నంగా పనిచేస్తోంది. పోలీసులు చాలామంది వారు చేయవలసిన డ్యూటీ, విధ్యుక్తం, వృత్తి ధర్మాన్ని మర్చిపోయి అధికారపార్టీ సేవలో పునీతమవతున్నారు. చాలా దుర్మార్గం. అంద రూ పోలీస్ ఆఫీసర్లను నేను అనడంలేదు. చాలాపిచ్చిమాట అది. కానీ చూడబోతే చాలా ఎక్కువమంది కనపడుతున్నారు. ఈరకంగా. చట్ట ప్రకారం వారునిర్వహించాల్సిన విధ్యుక్త ధర్మాన్ని పూర్తిగా మరిచిపోతున్నారు. ఇది ఎలామరి? వాళ్ల విధ్యుక్తధర్మాన్ని వారికి ఎలా చెప్పాలి. పోలీస్ విభాగంలో ఉన్న పై అధికారులు చెప్పాలి..లేకుంటే ప్రభుత్వం చెప్పాలి. ముఖ్య మంత్రి సీనియర్ ఆఫీసర్లను ఒకసారి పిలిచి మాట్లాడాలి. మావాళ్లుఏంచెబితే అదే చేస్తూ వారి సేవలోనే పునీతమవుతున్నారు అంటా.. అది కరెక్ట్ కాదు. ప్రజలు అన్నిమతాలు, అన్ని వర్గాలు, అన్నికులాల వారికి మీరు సమానంగా సేవచేయాలి అని చెప్పాలి. అందుకే మీకు జీతాలి స్తోంది ప్రభుత్వం. ఇంకొక్కసారి ఏ పోలీస్ అధికారి అయినా, తన విధ్యుక్త ధర్మా న్ని మరిచి, మాపార్టీ వాళ్లుచెప్పారని, తప్పుచేస్తే నేను ఊరుకోను అని ముఖ్య మంత్రి చెప్పా లి. చెబుతారా ఆయన? అందులో ఈ ముఖ్యమంత్రి చెబుతారా? ఆవుచేలో మేస్తే దూడగట్టున మేస్తుందా? ముఖ్యమంత్రి చెప్పడుకాబట్టి, పోలీస్ అధికారులు కూడా చెప్పడం మానేశారు. ఎందుకు నేను ఇదంతా చెబుతున్నాను అంటే.. పోలీస్ అధికారుల్లో మరీ ముఖ్యంగా డీజీ లాంటివారు, అడిషనల్ డీజీలాంటి అధికారుల్లో చలనం వస్తుందని. డీజీ అండ్ సమ్ పోలీస్ ఆఫీసర్స్ అచేతనంగా ఉన్నారు. మీరు ప్రాణమున్న అధికారులు కదలాలి.. చలనం ఉండాలి. స్పందించాలి.. ప్రతిస్పందించాలి. ఇవేవీ లేకుండా అచేతనంగా ఉన్నారు. ప్రజలు ఎక్కడికి వెళ్లి చెప్పాలన్నారు. తెలంగాణకు వెళ్లిచెబుతారా? బెంగుళూరు వెళ్లి చెబుతారా? మీరు ఈ విధంగా అచేతనంగా ఉంటే ప్రజలు ఎక్కడికి వెళ్లాలి. ఎవరికి చెప్పాలి? మీరు ఈరకంగా అచేతనంగా ఉంటే ఇది సబబా అని అడుగుతున్నా. పోలీసులు ఈరకంగా చేయడం సబబా అని అడుగుతున్నా . ఏంచేశారు? గతంలో జరిగినవి కొన్ని గుర్తుచేస్తున్నాను. 2020 లో అమెరికాలో జార్జ్ ఫ్లాయిడ్ అనే నల్లజాతీయుడు ఏదో ఉద్యమంచేస్తూ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా కేకలు వేస్తు న్నాడు. అప్పుడు అలెగ్జాండర్ అనే పోలీస్ అధికారి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న జార్జ్ ఫ్లాయిడ్ మెడపై తనమోకాలిని అదిమి పెట్టి, 8నిమిషాలు ఉంచడంతో అతను ఊపిరాడక చనిపోయాడు. అక్కడి పోలీస్‌కు అంత అవసరమా? అతను ఏమైనా అంతర్జాతీ య నేరస్తుడా.. ఉగ్రవాదా.. మహిళలపట్ల అసభ్యంగాప్రవర్తించిన వ్యక్తా? జాతులు, కులాలు, మతాలపట్ల వ్యతిరేకభావంతో ఏమైనా కల్లోలం సృష్టించాడా? ఒక ఉద్యమకారుడు అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలుచేస్తే చంపేస్తారా? అమెరికాకూడా ప్రజాస్వామ్య దేశమే. మీకందరికీ తెలుసోలేదో? వదల్లేదు అక్కడిపోలీస్ అధికారిని. తప్పుచేసిన ఆ పోలీస్ అధికారి అలెగ్జాండర్ ఇప్పుడు అమెరికా జైల్లో మగ్గిపోతున్నాడు. ఎందుకు నేను ఇదిచెబుతున్నాను అంటే, ఇప్పుడు మీకు ఒక పోలీస్ అధికారిని చూపిస్తా, అమెరికాలో జార్జ్ ఫ్లాయిడ్ ను బలితీసుకున్న పోలీస్ అధికారి అలెగ్జాండర్ కు, బిజెపి నేత సురేశ్ ను తనరెండుకాళ్లమధ్యలో అదిమిపెట్టిన కావలి డీఎస్పీ వెంకటరమణకు ఏమి తేడా ఉంది? అమెరికాలో తప్పుచేసిన అలెగ్జాండర్ జైల్లోమగ్గిపోతున్నాడు? మరి ఇక్కడ తప్పు చేసిన డీఎస్పీని కూడా కఠినంగా శిక్షించాలని, ముఖ్యమంత్రిని డిమాండ్ చేస్తున్నాం. అదికాదు చూడాల్సింది. ఇక్కడ ప్రజాస్వామ్యం కుంటుపడింది. అరాచకం ప్రస్ఫుటంగా కనపడుతోంది.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పొగరుబోతుతనం కనపడుతోంది. నేను ఎందుకు ఊరుకుంటా? అక్కడ అమెరికా సంయుక్తరాష్ట్రాల్లో జార్జ్ ఫ్లాయిడ్ చనిపోయిందాని కి, ఇక్కడ ఈరోజు ఈ బాధితుడు బిజేపికి చెందినసురేశ్ ఆపోలీస్ అధికారి రెండుకాళ్లమధ్య బాధపడుతూ ఉన్నదానికి తేడా ఏమైనా ఉందా? ఈజ్ దేర్ ఎనీ డిఫరెన్స్ మైడియర్ ఫ్రెండ్ రెస్పెక్టెడ్ డీజీ శ్రీ రాజేంద్రనాథ్ రెడ్డి, రెస్పెక్టెడ్ సీఎం శ్రీ జగన్మోహన్ రెడ్డి, రెస్పెక్టెడ్ అడ్వైజ ర్ ఆఫ్ దిస్ గ్రేట్ స్టేట్ మిస్టర్ సజ్జల రామకృష్ణారెడ్డి, రెస్పెక్టెడ్ హెూం మినిస్టర్ శ్రీమతి వనిత గారు? ఇక్కడ ఈపోలీస్ అధికారి ఎవరు.. డీఎస్పీ వెంకటరమణ కావలి డీఎస్పీ అంట! నేను ఒక్కటే అడుగుతున్నాను. జగన్మోహన్ రెడ్డి ఈ పోలీస్ ఆఫీసర్ని ఎప్పుడు అరెస్ట్ చేస్తారు అని నేను అడుగుతున్నాను. దిస్ డీఎస్పీ వెంకటరమణ యాజ్ కమిటెడ్ యాన్ అఫెన్స్ పనిషబుల్ అండర్ సెక్షన్ 307 ఐ.పీ.సీ అటెంప్ట్ టూ మర్డర్. ఆ సురేశ్ అనే బిజేపీ నాయకుడి మెడను తనరెండు మోకాళ్ల మధ్యపెట్టి, అతన్ని చంపేసే ప్రయత్నంచేశాడు. దిస్ ఈజ్ ఏ అటెంప్ట్ టూ మర్డర్. అటెంప్ట్ టూ కిల్ మిస్టర్ సురేశ్ ఆఫ్ బిజేపీ. బిజేపీ వీర్రాజు కాకపోతే నేను అడగకూడదా? వర్లరామయ్య ఎక్కడ అన్యాయంజరిగితే అక్కడ మాట్లాడతాడు.

పోలీస్ ఆఫీసర్ అలాచేయమని ఏచట్టంలో చెప్పలేదు. అందుకే అతన్ని అటెంప్ట్ టూ మర్డర్ 307 కింద వెంటనే ఈరోజేఅరెస్ట్ చేసి, జైలుకుపంపి మీ ప్రభుత్వానికి కొంచెమైనా నైతికవిలువలు ఉన్నాయని నిరూపించుకోండి అని ముఖ్యమంత్రిని కోరుతున్నాం. పైగా ఆ సురేశ్ ది ఏకులమో కనుక్కోమని చెప్పాను. అతను ఎస్సీవిభాగానికి చెందినవాడైతే ఒకవేళ ఎస్సీఎస్టీ కేసుకూడా పెట్టాలి. ఆ వెంకటరమణ డీఎస్పీకి ఒక్కక్షణంకూడా డీఎస్పీగా పనిచేసే నైతిక హక్కులేదు. పోలీస్ అధికారే కాదు అతను. పోలీస్ వ్యవస్థలో చీడపురుగు అతను. అందుకే డీజీగారు వెంటనే అతనిపై ఎఫ్.ఐ.ఆర్ ఇష్యూచేయాల.. అతన్ని అరెస్ట్ చేయాల.. రిమాండ్ కు పంపాల..కోర్టులో ట్రయల్ కూడా తొందరగా పూర్తిచేయించి. అక్కడ అలెగ్జాండర్ జైలుకెళ్లినట్టుగా ఇక్కడ ఇతనుకూడా వెంకటరమణ కూడా జైలుకెళ్లేట్లుచూడాలని కోరుతున్నాం. అవినాశ్ రెడ్డి అరెస్ట్ కాకుండా అడ్డుకుంటున్న అజ్ఞాతశక్తి ఎవరు? మనరాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డే కదా! రాష్ట్రమంతా, అందరూకూడా, దేశమంతాకూడా మొన్న అయిపోయింది.. నిన్న అయిపోయి దని ఎదురచూస్తుంటే వాయిదాపడుతోంది. నేను అడుగుతున్నా మిమ్మల్ని, పాత్రికేయుల్ని సీబీఐని అడుగుతున్నా, అవినాశ్ రెడ్డిని అరెస్ట్ కాకుండా రక్షిస్తున్న ఆ అజ్ఞాత శక్తి ఎవరు? ఆ అజ్ఞాతశక్తి మనరాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ జగన్మోహన్ రెడ్డి కదా! జగన్మోహన్ రెడ్డికి మనరాష్ట్రప్రజలు ఇచ్చిన మొత్తం అధికారాన్ని, జగన్మోహన్ రెడ్డి అడ్డగోలుగా సంపాదించిన తనఅవినీతి సంపాదన మొత్తాన్ని, తనతెలివితేటలు మొత్తాన్ని రాష్ట్రసంక్షేమం కోసం ఉపయోగిస్తున్నారు అని అనుకుంటున్నారా? లేక అల్లకల్లోలంగా మారిన రైతులజీవన విధా నాన్ని బాగుపర్చడానికి, నీళ్లలో తడిచిపోయిన పంట కొనడానికి ఏమైనా ఉపయోగి స్తున్నారా ? కాదు. తొలగించిన దళితసంక్షేమ పథకాలన్నీ కూడా మరలాప్రవేశపెట్టడానికి ఉపయోగిస్తున్నాడా? లేదు. అతని ముందున్న ఏకైకలక్ష్యం తనసోదరుడు అవినాశ్ రెడ్డి అరెస్ట్ కాకుం డా చూడటమే. అతనే ఆ అజ్ఞాతశక్తి, అతను ఏంచేస్తున్నాడో తెలియదు..ఎలా చేస్తున్నాడో తెలియదు.. అతనితరుపున లాబీయిస్ట్ లు ఎలా ప్రయత్నంచేస్తున్నారో తెలియదు? ఇంకా అరెస్ట్ కాలేదనే మీమాంసమాత్రం రాష్ట్రప్రజల్లో ఉంది. నేను అడుగుతున్నాను ఈరోజున సీబీఐని అడుగుతున్నాను. మిమ్మల్ని తప్పుపట్టడం లేదు మిమ్మల్ని కూడా ఇబ్బందిపెట్టారు. సీబీఐ అధికా రులపై తప్పుడుకేసులు పెట్టడం ఇక్క డే సాధ్యమైంది. జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రిత్వంలోనే సాధ్యమైందిఅది. అందుకని మిమ్మల్ని తప్పుపట్టడంలేదు. కానీ ఎందుకు మీనమేషాలు లెక్కేడు తున్నారు? మీరు హైకోర్ట్ లో దేర్ ఈజ్ ఏ సఫిషియంట్ ఎవిడెన్స్ టు ఎఫెక్ట్ ది అరెస్ట్ ఆఫ్ మిస్టర్ అవినాశ్ రెడ్డి అని అఫిడవిట్ వేయలా? వేశారా లేదా? సుప్రీంకోర్టుకు చెప్పలా? మీరు వదిలిస్తే మేం లోపలే స్తామని అన్నారా లేదా? మరి ఇంకెందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారు? నిన్ హైడ్రిన్ టెస్ట్ దేనికి చేస్తారు? ఫోరెన్సికల్ ల్యాబ్ లో ఫింగర్ ప్రింట్ ఎక్స్ పర్ట్స్ కు కూడా కనిపించని ఇన్ విజబుల్ ఫింగర్ ప్రింట్స్ కూడా కనుక్కునే, కనిపెట్టే అవకాశం



ఉంటుంది. అందుకోసం ఆ టెస్ట్ చేస్తారు. దానికి అవినాశ్ రెడ్డి అరెస్ట్ కు సంబంధం ఏమిటి? నిన్‌హైడ్రి న్ టెస్ట్‌కు, అవినాశ్ రెడ్డి అరెస్ట్ కు సంబంధం లేదుకదా! తీసుకెళ్లి అతన్ని లోపలేయచ్చు కదా ! ఆ పనిచేయకుండా మీరు ఎందుకు మీనమేషాలు లెక్కపెడుతున్నారు? మీకు అడ్డుపడు తున్న అశక్తి మనశక్తేనా? ఈ శక్తేనా? చాలా కాలాతీతమైంది. మీ ఎఫీషియన్సీని కూడా ప్రశ్నించేస్థాయిలో ప్రజలు ఉన్నారనికూడా సీబీఐ గమనించాలి. సీబీఐ డైరెక్టర్ ...నాక్కూడా వారి గురించి తెలుసు. తెలుగుదేశం పార్టీ మీ అఫిషియన్సీని తప్పుపట్టడంలేదు. వివేకా కూతురు డాక్టర్ సునీత ఓ వీర వనిత.చరిత్రలో రాణిరుద్రమ, ఝాన్సీరాణి పోరాటంచేసిన శత్రువులకంటే పెద్దశత్రువుతో సునీత చేస్తున్న పోరాటం ఆ అమ్మాయి. డాక్టర్ సునీత, డాటర్ ఆఫ్ వివేకానందరెడ్డి. మనంచెబుతాం..ఝాన్సీ లక్ష్మీభాయి, రాణిరుద్రమదేవి..ఈ అమ్మాయి. రాణిరుద్రమదేవి, ఝాన్సీలక్ష్మీభాయిలు ఎదుర్కొన్న శత్రువులు జగన్మోహన్ రెడ్డి కంటే బలవంతులేమీ కాదు. జగన్మోహన్ రెడ్డి గారు విశాల ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రులు. కాకతీయసామ్రాజ్యం ఆంధ్రప్రదేశ్ కంటే పెద్దదేమీకాదు. పెద్ద సువిశాల సామ్రాజ్యానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. అంత శక్తిమంతుణ్ణి ఢీకొంటున్న మహిళ ఆ అమ్మాయి. ఆ అమ్మాయి..వీరవనిత లేకపోతే పోలీసులు ఎప్పుడో ఈ కేసుని అన్ డిటెక్టబుల్ అని చెప్పేవారు. ఝాన్సీలక్ష్మిభాయి, రాణిరుద్రమ రక్తాన్ని పుణికిపుచ్చుకున్న ఆమె పోరాటపటిమ ఈకేసుని సజీవంగా ఉంచింది. మహిళలం దరూ కూడా ఆమెను ఆదర్శంగా తీసుకోవాలి. పెద్ద డాక్టర్ అయిన ఆఅమ్మాయిని మండు టెండలో చున్నీని నెత్తికి కట్టుకొని పరిగెడుతుంటే, ఈ ప్రభుత్వానికి జాలి, దయ, కరుణ, మానవత్వంలేవా? ఆమె ఎవరో కాదే.. పరాయిమహిళకాదే. నీ సొంత చెల్లెలు. ఆకన్ను.. ఈకన్ను అన్నారు. ఒక కన్ను ఏమో ముద్దాయిని పట్టుకోమని తిరుగుతుంటే, మరోకన్ను ఏమో డోంట్ అరెస్ట్ మీ అన్నా.. అంటోంది. ఇప్పటికైనా సీబీఐ జంపింగ్ టూ యాక్షన్. టేక్ సూటబుల్ యాక్షన్. చట్టప్రకారమే యాక్షన్ తీసుకోండి. మీరు హైకోర్టులో, సుప్రీం కోర్టులో వేసిన అఫిడవిట్ ప్రకారమే ముందుకెళ్లండి. మీ విచారణ మీరుచేసు కోండి. మేంఎక్కడా అడ్డుపడం అని న్యాయస్థానాలు పలుం దాగా చెప్పాయి. అంత స్పష్టంగా చెప్పాక కూడా మిమ్మల్ని అడ్డుకుంటున్నఆ అజ్ఞాతశక్తి ఎవరు? మీ చేతులుబందిస్తున్నది. మీకాళ్లకు అడ్డు పడుతున్నది.అతను అరెస్ట్ కాకుండా చూస్తున్న ఆ అజ్ఞాతశక్తి ఎవరో చెప్పండి అంత శక్తి అడ్డుకున్నాక ఈ కేసు విచారణ మేం చేపట్టలేమని చెప్పండి పోనీఅని వాపోయారు.

# తెలుగుజాతి ఆత్మ గౌరవం టిడిపి

**సౌదీ అరేబియా డుమ్మామ్ లో ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు, మహానాడు కార్యక్రమాలు పాల్గొన్న టీడీపీ నేతలు**



విశ్వవిఖ్యాత నవరస నటనా సార్వభౌము డు పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలు, టీడీపీ మహానాడు కార్యక్రమాలను సౌదీ అరేబియాలోని ఎన్.ఆర్.ఐలు ఘనంగా నిర్వహించారు. ఎన్.ఆర్.ఐ టీడీపీ నేత ఖాలిద్ సైపుల్లా ఆధ్వర్యంలో చేపట్టిన శకపురుషుడు "ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలకు స్థానిక తెలుగువారు భారీగా హాజరైయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మాజీ ఏపీ ఎన్.ఆర్.టి చైర్మన్ డాక్టరు రవికుమార్ వేమూరు, ఎన్.ఆర్.ఐ టీడీపీ గల్ఫ్ కౌన్సిల్ అధ్యక్షు లు రావి రాధకృష్ణ దృశ్య మాధ్యమము ద్వారా పాల్గొని ప్రసంగించారు. సీని, రాజకీయ రంగాల్లో తనదైన ముద్ర వేసి తెలుగువారి గుండెల్లో చిరస్మరణీయు లుగా నిలిచిన మహెూన్నత వక్తి ఎన్టీఆర్ అని నేతలు కొనియాడారు. ముఖ్యమంత్రి గా ఎన్టీఆర్ ఎన్నో సంస్కరణలు తీసుకొ చ్చారని, పటేల్ పట్వారి వ్యవస్థల రద్దుతో పాటు పేదలకు రూ.2లకే కిలో బియ్యం అందించి ఆదుకున్నారని అన్నారు. కూడు, గూడూ, గుడ్డ అనే మూడు ప్రాథమిక సిద్ధాంతాలపై ఏర్పాటైన పార్టీ 41 వసంతాలు పూర్తి చేసుకుని ముందుకు సాగుతుందన్నారు. పేదలకు ఏ కష్టం వచ్చినా తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని, ఎన్టీఆర్ టీడీపీని స్థాపించింది డబ్బు కోసం కాదని, కేవలం తెలుగుజాతి రుణం తీర్చుకోవడానికేనని తెలిపారు. తెలుగుజాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ పేరు, తెలుగుదేశంపార్టీని ప్రజలు మర్చిపోరని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సైకో పాలన సాగుతుందని, రాష్ట్ర విభజన కంటే జగన్మోహన్ రెడ్డి లాంటి సైకో ముఖ్యమంత్రి వల్లే రాష్ట్రం సర్వనాశన మైందన్నారు. ఉమ్మడి ఏపీని, హైదరా బాద్ ను ముఖ్యమంత్రిగా నారా చంద్ర బాబునాయుడు ఎంతో అభివృద్ధి చేశారని ఆ ఫలాలు ఇప్పుడు తెలంగాణ ప్రజలకు అందుతున్నాయన్నారు. విడిపోయిన సీమాంధ్రను టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అభివృద్ధి పథంలో ముందుకు నడిపించారని, రాష్ట్రాభివృద్ధి జరగాలంటే తిరిగి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా రాధా కృష్ణ కోరారు. తెలుగుదేశం పార్టీ అంటేనే తెలుగుజాతి గౌరవమని, అటువంటి పార్టీకి సేవలందించడం సంతోషంగా ఉందని ఎన్.ఆర్.ఐ టీడీపీ నేత ఖాలిద్ సైపుల్లా వ్యాఖ్యానించారు. తెలుగువారికి ఏ సమస్య వచ్చినా తమవంతుగా అండగా నిలుస్తామన్నారు. ఎన్టీఆర్ శతజయంతి, మహానాడు కార్యక్రమాలకు అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయడం పట్ల ఖాలిద్ సైపుల్లా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సంస్కృతిక కార్యక్రమాలు అహుతుల్ని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎన్.ఆర్.ఐ టీడీపీ కార్యదర్శి భాస్కర్, డమ్మామ్ కోఆర్డినేటర్ జాకిర్ హుస్సేన్, రమణ, నరేష్, రావు, ప్రసాద్, సత్యనారాయణ, జాన్సాన్, విక్టర్, షేక్ అహ్మద్, మహ్మద్ మాలిక్, అబ్దుల్ లతీఫ్, దాన్ బాషా, మాజర్సల్ హక్, మహ్మద్ అజీమ్, సుబ్రమణ్యం, రాజా అఘా, మహ్మద్ సాధిక్, ఇక్బాల్ షరీఫ్, హనుమంతురావు, అబ్దుల్ జమీల్, షేక్ అలీ, ముజ్మిల్, కౌసర్ అలీ, షాఫీ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి గెలుపుతోనే బీసీల బతుకు బాగు కొల్లు రవీంద్ర



బీసీలకు ప్రాధాన్యం ఇచ్చింది, రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించింది తెలుగుదేశం పార్టీనే. బీసీ కమిటీల్లో ఉన్న 50 వేల మంది ఒక్కటై రోడ్డెక్కి జగన్ రెడ్డి అరాచకాలపై తిరగబడితే పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించి రోడ్డెక్కాలని తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అధ్యక్షతన కొప్పుల వెలమ, గాండ్ల /తెలకల,అయ్యారక/ సొండి, వీరశివ లింగాయత్ సాధికార సమితి సభ్యులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో కొల్లు రవీంద్ర మాట్లాడుతూ బీసీలను తన కాలికింద పెట్టుకోవాలనే దిక్కుమాలిన ఆలోచనతో జగన్ రెడ్డి పాలిస్తున్నాడు. అలాంటి దుర్మార్గాన్ని తొక్కిపట్టి నారతీసే వరకు బీసీలు పోరాటం చేయాల్సిందే. అందుకే గతంలో ఎన్నడూ లేని విధంగా, ఏ పార్టీలో కూడా లేని విధంగా 54 సాధికార సమితులను ఏర్పాటు చేసుకున్నాం. గ్రామ స్థాయిలో నాయకత్వం పెంచడమే లక్ష్యంగా ముందు కు వెళ్తున్నాం. మన కులాలను మనమే బాగు చేసుకోవాలి. మనమే ముందుకు నడిపించాలి. జగన్మోహన్ రెడ్డి అనే నరరూప రాక్షసుడు బారి నుంచి రాష్ట్రాన్ని రక్షించుకునే యుద్ధంలో ప్రతి బీసీ పాల్గొనాలి. రాక్షసుడు పాలన పోయి రాముడు పాలన రావాలి. మనం కోల్పోయిన సంక్షేమ పథకా లను అభివృద్ధిని పోరాడి సాధించుకుందాం. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చింది అబద్ధాలతోనే. తప్పుడు హామీలు ఇచ్చి ప్రజల్ని మభ్య పెట్టాడు. సిపిఎస్ రద్దు, మద్యపాన నిషేధం, ప్రత్యేక హెూదా, జాబ్ క్యాలెండర్ ఏమయ్యాయని ప్రశ్నిస్తే సమాధానం చెప్పడు తప్పుడు కేసులు పెట్టి జైల్లో పెట్టిస్తాడు. జగన్ రెడ్డి చేస్తున్న అరాచకాలపై బీసీలంతా ఏకమై పోరాడితే భవిష్యత్తు మనదే. ప్రస్తుతం సోషల్ మీడియాతో జగన్ రెడ్డి తప్పుడు ప్రచారంతో మళ్లీ ప్రజల్ని మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నాడు. మనమంతా సోషల్ మీడియాలో చురుగ్గా జగన్ రెడ్డి తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలి. సోషల్ మీడియా వేదికగా బీసీల సమస్యలను వెలికి తీయండి. జగన్ రెడ్డి బీసీలకు చేసిన అన్యాయాన్ని వివరించండి. మనకు దక్కాల్సిన నిధుల్ని ఉద్యోగాలని రాజకీయ అవకాశాల్ని జగన్ రెడ్డి కాల రాస్తున్నాడు. రెండున్నర కోట్లకు పైగా ఉన్న బీసీలను దగా చేసి ఓట్లుగా వాడుకుంటున్నాడు. ఈ దుర్మార్గుడు అమాయకంగా మాట్లాడుతూ, బటన్ నొక్కాను ఉద్ధరించేశాను అంటూ హడావుడి చేస్తున్నాడు. బీసీలకు బంగారు భవిష్యత్తు కావాలంటే.. అంతా ఏకం కావాలి. జగన్ రెడ్డి అరాచకంపై గొంతెత్తి దండయాత్ర చేయాలని పిలుపునిచ్చారు. బీసీల్లోని అన్ని కులాలను ఏకం చేసేందుకే సాధికార కమిటీలను ఏర్పాటు చేసుకున్నాం. అన్ని కులాల స్థితిగతుల్ని తెలుసుకుందాం. అధికారంలోకి వచ్చాక ఆయా కులాలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చే బాధ్యత నేను తీసుకుంటాను. ప్రజాక్షేత్రంలో పని చేసి ప్రజల్ని చైతన్యవంతుల్ని చేద్దాం. బీసీలకు అండగా నిలిచే తెలుగుదేశం పార్టీని గెలిపించుకుని, రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా పురోగతి సాధిద్దాం. బాబుని గెలిపించుకుందాం.. బంగారు భవిష్యత్తును సాధించుకుందాం. కష్టబడేవారికి న్యాయం చేసే బాధ్యత తాను తీసుకుంటా అన్నారు.

## ఎన్నారై టిడిపి మీడియా కోఆర్డినేటర్‌గా సాగర్ దొడ్డనేని



టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సాగర్ దొడ్డప నేనిని ఎన్నారై టిడిపి మీడియా కోఆర్డినేటర్ గా నియమించినట్టు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చె నాయుడు ఒక ప్రకటన లో తెలిపారు. ఎపి ఎన్ ఆర్ టి చైర్మన్‌గా రవి వేమూరి వున్న సమయంలో.సాగర్ మీడియా వ్యవహారాల కో ఆర్డినేటర్ గా బాధ్యతలు నిర్వహించారు.

## ఎన్నారై టిడిపి స్విట్జర్లాండ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ నియామకం

టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎన్నారై టిడిపి స్విట్జర్లాండ్ ఎగ్జిక్యూటివ్ కమిటీని నియమించినట్లు రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కింజ రావు అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా జితేష్ గోడి, ఉపాధ్యక్షుడిగా రఘు ఎర్ర పోతు, ప్రధాన కార్యదర్శి గా మధు డి హాన్ , కోశాధికారిగా తారక్ పాలడుగు, రీజనల్ కౌన్సిల్ రిప్రెసెంటేటివ్ గాకృష్ణ వల్లూరి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా చంద్ర కోనేరును నియమించినట్లు ఆయన తెలిపారు.

## నేడు కౌటిల్య గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో చంద్రబాబునాయుడు

హైదరాబాదులోని కౌటిల్య స్కూల్ అఫ్ పబ్లిక్ పాలసీ లో ఈ జీవితం చేసుకున్న మొదటి బ్యాచ్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. పటాన్ చెరువు మండలం రుద్రారంలోని గీతం యూనివర్సిటీ క్యాంపస్ లో రేపు మధ్యాహ్నం 2.30 గంటలకు గ్రాడ్యుయేషన్ కార్యక్రమం జరుగుతుంది. కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ గీతం యూనివర్సిటీ అనుబంధ సంస్థగా కొనసాగుతున్నది.




- వైసీపీ ప్రభుత్వ అసమర్థతే ప్రాజెక్టుకు పెనుశాపం
- కమీషన్ల కక్కుర్తి కారణంగా ప్రశ్నార్థకంగా మారిన ఏపీ జీవనాడి
- రివర్స్ టెండరింగ్ పేరుతో రిజర్వు టెండరింగ్
- 15 నెలల పాటు పట్టించుకోకపోవడంతో వరదల దాటికి ధ్వంసమైన డయాఫ్రం వాల్
- టీడీపీ హయాంలో రూపాయి అవినీతి జరగలేదని తేల్చిచెప్పిన కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ
- భూనిర్వాసితుల నోట్లో మట్టి కొడుతున్న జగన్ సర్కార్

పోలవరం 26 జిల్లాల సాగు, తాగు నీటికి జీవనాడి. పోలవరం ద్వారా నదుల అనుసంధానం పూర్తి అయితే ప్రత్యేకించి రాయలసీమ,ఉత్తరాంధ్ర రైతులందరికి మేలు జరుగుతుంది. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు తాగు, సాగు నీటి సమస్య తీరడంతోపాటు విద్యుత్ ఉత్పత్తికి అవకాశం కలుగుతుంది. అలాంటి ప్రాజెక్టులో జగన్‌రెడ్డి రివర్స్ టెండరింగ్ పేరుతో నిర్మాణ పనులు జాప్యానికి దారి తీశారు. 15 నెలల జాప్యం కారణంగా డయాఫ్రం వాల్ దెబ్బతింది. నవయుగ కంపెని కొనసాగి ఉంటే 2020లోపే పోలవరం పూర్తి అయి ఉండేది. పనులు ఆలస్యం కావడానికి ముమ్మాటికి జగన్ ప్రభుత్వ అసమర్థతే కారణమని హైదరాబాద్ ఐఐటీ బృందం నిక్కచ్చిగా, నిర్మొహమాటంగా కుండబద్దలు కొట్టింది. సాఫీగా సాగుతున్న పనును అలా కొనసాగించుకుండా రివర్స్ టెండరింగ్ అనే పిచ్చిపని చేయడమే పోలవరం ఆలస్యానికి ప్రధాన కారణమని తేల్చిచెప్పింది. అసలు పోలవరం ప్రాజెక్టు ఎలా పూర్తి చేయాలనే ప్రణాళిక రాష్ట్ర ప్రభుత్వం వద్ద లేదని. అందుకే నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోందని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో చెప్పడం జగన్ రెడ్డి ప్రభుత్వ తీరుకు నిదర్శనం.

### డయాఫ్రం వాల్ ధ్వంసం - రివర్స్ టెండరింగ్ వల్లే

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో అత్యంత కీలకమ్మైన డయాఫ్రంవాల్‌ను చంద్రబాబునాయుడు రికార్డు సమయంలో కేవలం 493 రోజుల్లోనే పూర్తి చేశారు. భూగర్భంలో గట్టి రాతి పొరలు తగిలే ప్రాంతం నుంచి 1.5 మీటర్ల మందం, 1.440 మీటర్ల పొడవున దాదాపు 40నుంచి 100మీటర్ల లోతు వరకు వాల్‌ను నిర్మించారు. జర్మనికి చెందిన బావర్ కంపెనీ.ఎల్ అండ్ టీ కంపెనీలు ఈ పనులు పూర్తి చేసింది.

### రివర్స్ టెండరింగ్ పేరుతో రిజర్వు టెండరింగ్

శరవేగంగా సాగుతున్న పనులు అడ్డుకోవద్దని ప్రాజెక్టు అథారిటీ నిపుణులు చెప్పినా వినకుండా కక్షపూరితంగా నవయుగను తప్పించి మెఘాకు అప్పగించారు. మేఘాకు అప్పగించేందుకు టెండర్ల నిబంధనలను తుంగలో తొక్కారు. ప్రధాన డ్యాం పనులు రూ.1.548కోట్లు,డయా ఫ్రం వాల్ మరమ్మత్తు పనులు రూ.1.599.21 కోట్లు, స్పిల్ ఛానల్ చివర్లో 1.354 మీటర్ల పొడవునా కటాఫ్ డయాఫ్రం వాల్ నిర్మాణానికి రూ.683 కోట్లు, ఎత్తిపోత లకు రూ.776కోట్ల పనులు మొత్తం మీద రూ.4.606 కోట్ల పనులు ఒక్క మేఘాకే అప్పగించి రిజర్వు టెండరింగ్‌గా మార్చేశారు.

### జగన్ అసమర్థతతో డయాఫ్రం వాల్ ధ్వంసం

2019 మే 30న ప్రమాణ స్వీకారం చేసిన రోజునే నవయుగ సంస్థ చే బలవంతంగా పనులు నిలిపి వేయించారు. నవయుగ ద్వారా చంద్రబాబు ప్రభుత్వం శరవేగంగా 71 శాతం పూర్తి చేసింది. 4 ఏళ్లల్లో జగన్ ప్రభుత్వం చేసింది 7 శాతమే. 2019 జూన్1 న పని చేస్తున్న నవయుగ సంస్థను తొలగించడంతో పోలవరం సైట్‌లో కాంట్రాక్టర్ లేడు, అధికారులు లేరు. ఫ్లడ్ మేనేజ్‌మెంట్ చేసే దిక్కు లేక 2019 జూన్ నుండి 2020 అక్టోబర్ వరకు అంటే 15 నెలలు పనులు చేయలేదు. దీంతో 2020 ఆగస్టు - అక్టోబర్ మధ్య వచ్చిన వరదల వలన డయాఫ్రం వాల్ దెబ్బతిన్నదని నీతి ఆయోగ్ నియమించిన హైదరాబాద్ ఐఐటీ నిపుణుల బృందం స్పష్టం చేసింది. అదే విధంగా పనులు ముమ్మరంగా సాగిస్తున్న గుత్తదారుని మార్చవద్దని

- మిగతా తరువాయి పేజీ

## పోలవరం ఎప్పుడు పూర్తి అవుతుంది?

| టీడీపీ | వైసీపీ |
| --- | --- |
| 2020లోపే పూర్తి | 3 సార్లు మాట మార్పు - ఎప్పుడు పూర్తి అవుతుందో చెప్పలేం |
| **డయాఫ్రం వాల్ ధ్వంసం** | |
| రికార్డు సమయంలో కేవలం 493 రోజుల్లోనే పూర్తి | 15 నెలల పాటు పట్టించుకోకపోవడంతో వరదలకు ధ్వంసం |
| **రివర్స్ టెండరింగ్ పేరుతో రిజర్వు టెండరింగ్** | |
| నిబంధనల ప్రకారమే నవయుగ, గుత్తేదారులకు పనులు అప్పగింత | కమీషన్ల కోసం ఏకంగా రూ.4వేల కోట్ల పనులు మెఘాకే అప్పగింత |
| **పనులు ఎవరి హయాంలో ఎంత పనులు** | |
| 71 శాతం పూర్తి చేసింది | 7 శాతం మాత్రమే |
| **ప్రశంసలు - నివేదికలు** | |
| గిన్నీస్ ఆఫ్ రికార్డు, కేంద్రం స్కోచ్ అవార్డులను ప్రకటించింది | కేంద్ర జలశక్తి మంత్రి, పీపీఏ, హైదరాబాద్ ఐఐటి చివాట్లు |
| **అవినీతి** | |
| ఒక్క రూపాయి అవినీతి జరగలేదని ఢిల్లీ హైకోర్టు స్పష్టం | కమీషన్ల కోసమే ఒకే కంపెనీకి రూ.4వేల కోట్ల పనులు |
| **సందర్శనలు** | |
| 28 సార్లు క్షేత్ర ప్రదర్శనలు, 82 వర్చువల్ ఇన్స్పెక్షన్‌లు చేశారు | జగన్ రెడ్డి 4 ఏళ్లల్లో కేవలం 3 సార్లే సందర్శించారు. |
| **ఖర్చు** | |
| రూ.11,059.25 కోట్లు | రూ.5004.75 కోట్లు (23.03.2023 అసెంబ్లీ సమాధానం) |
| **ఎత్తు** | |
| 45.72 మీటర్లతో బహుళార్ధక సాధక ప్రాజెక్టు | 41.15 మీటర్లతో ఎత్తిపోతల పథకంలా మార్పు |

# పోలవరం విధ్వంసకుడు జగన్‌రెడ్డి



ఆనాడే చెప్పినా మీరు వినకపోవడం వలనే అనర్థం జరిగిందని పీపీఏ సీఎస్‌కు లేఖ రాసింది. పనులను అర్ధాంతరంగా ఆపివేసి 15 నెలల పాటు పురోగతి లేకుండా చేసి డయాఫ్రం వాల్ దెబ్బతినడానికి జగన్ రెడ్డి స్వార్థం, అనుభవరాహిత్యం మరియు ఫ్యాక్షన్ మనస్థత్వం కారణాలే. దెబ్బతిన్నంత చోట్ల చిన్నచిన్నగా 'యు' ఆకారంలో సమాంతర డయాఫ్రం వాల్ తో అనుసంధానిస్తే సరిపోతుందని 05.03.23న డ్యాం డిజైన్ రివ్యూ ప్యానెల్ (డీడీఆర్పీ). కేంద్ర జలసంఘం,ఎన్.హెచ్.పి.సి, ఇతర కేంద్ర సంస్థల నిపుణులు స్పష్టతనిచ్చాయి. డయాఫ్రం వాల్ స్థితి అంచనాకు రెండున్నరేళ్లు పట్టిదంటే అది సిఎం అసమర్థత కాదా? వైసీపీ నిర్లక్ష్యం కారణంగా ప్రాజెక్టుపై అధనంగా రూ.1800 కోట్ల భారం పడింది. సమయం ఉన్నా ఎగువ, దిగువ కాఫర్ డ్యాంల నిర్మాణం పూర్తి చేయకపోవడం వల్లే పోలవరం ప్రాజెక్టులో ఇంత తీవ్ర సమస్య ఏర్పడటానికి కారణం.

### టీడీపీ హయాంలో పనులు ముమ్మరం

పోలవరం ప్రాజెక్టులో స్పిల్ వే, స్పిల్ ఛానల్, ఎగువ, దిగువ కాఫర్ డ్యాం నిర్మాణాలు సమాంతరంగా చేయాలని టీడీపీ లక్ష్యంగా పెట్టుకొని పని చేసింది. స్పిల్ వే, కాఫర్ డ్యాంలు నిర్మాణాలు సమాంతరంగా చేసేందుకు పోలవరం ప్రాజెక్టు అథారిటీ, డ్యాం డిజైన్ రివ్యూ కమిటీలు ఆమోదించాయి.

### ఎగువ, దిగువ కాఫర్ డ్యాంలను జగన్ రెడ్డి ఎందుకు పట్టించుకోలేదు?

ఎగువ కాఫర్ డ్యాంలో 35.82 లక్షల క్యూబిక్ మీటర్లు, దిగువ కాఫర్ డ్యాంలో మిగిలి ఉన్న పని కూడా 25.46 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి పనిని జగన్ ప్రభుత్వం చేయకపోవడంతో ఈ సమస్య ఏర్పడింది.

### అసెంబ్లీలో ఎందుకు దాచిపెట్టారు?

2020 వరదల్లో పోలవరంలో విధ్వంసం జరిగిందని జగన్ 2022 మార్చి 22న అసెంబ్లీలో చెప్పారు. అప్పటి వరకు నిర్వహించిన సమావేశంలో ఎందుకు దాచిపెట్టారు?

### పోలవరం పూర్తికి నిధులెక్కడ జగన్ రెడ్డి

జాతీయ హెూదా లభించిన తర్వాత ఇరిగేషన్ కంపోనెంట్ కు 100 శాతం నిధులు భరిస్తున్నాం. దాని ప్రకారం రూ.15,688 కోట్ల నిధులు ఇస్తామని అందులో ఇప్పటికే 13.226.04 కోట్లు రీయంబర్స్ చేశాం. మిగిలిన రూ.2,441 కోట్లు మాత్రమే ఇవ్వాల్సి ఉంది అని పార్లమెంట్‌లో కేంద్ర సహాయ మంత్రి (12.12.22) లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. 2013-14 ధరల ప్రకారం అంచనా వ్యయం రూ. 29,027.25 కోట్లు ఉండగా 2017-18 ధరల ప్రకారం రూ.47,725.74 కోట్లు. చంద్రబాబు నాయుడు కేంద్రం టెక్నికల్ అడ్వైజరీ కౌన్సిల్ చేత రూ.55వేల కోట్లకు ఆమోదింపజేసుకున్న డీపీఆర్ -2 ను జగన్ రెడ్డి సాధించుకోవడానికి కనీసం ప్రయత్నం చేయలేకపోవడం సిగ్గుచేటు

### కేంద్రం విడుదల చేసిన నిధులను సైతం పక్కదారి

జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి డిసెంబర్ 12, 2022 వరకు పోలవరంలో పెట్టిన ఖర్చుకు కేంద్రం రీయంబర్స్ మెంట్ చేసిన నిధులు పార్లమెంట్ సాక్షిగా డిసెంబర్ 12,2022న సమాధానమిచ్చింది. 2019-20 జనవరిలో విడుదల చేసిన రూ.1,850 కోట్లు మినహాయిస్తే రూ.4,611.88 కోట్లు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి రీయంబర్స్ చేసింది. కేంద్రం రీయంబర్స్ చేసిన రూ.4వేల కోట్లు పరిహారం కింద గిరి పుత్రులను ఎందుకు సాయం అందించలేదు.

### నత్తకు పోటీగా పనులు

చంద్రబాబు 5 ఏళ్లల్లో రూ.11,537 కోట్లు ఖర్చు పెట్టి దాదాపు 71 శాతం పూర్తి చేశారు. జగన్ మాత్రం రివర్స్ టెండరింగ్ పేరుతో నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టర్‌ను మార్చారు. 2019 నుండి ఆగస్టు 31, 2022 నాటికి రూ.4.748 కోట్లు మాత్రమే వ్యయం చేశారు. 7 శాతం పనులు పూర్తి మాత్రమే పనులు చేపట్టినట్లు సెప్టెంబర్ 21, 2022న అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం సమాధానం ఇచ్చింది.

### బహుళార్థక సాధక ప్రాజెక్టును ఎత్తిపోతల పథకంలా మారుస్తున్న జగన్ రెడ్డి

41.15 మీటర్ల కాంటూరుకే ప్రాజెక్టును పరిమితం చేయాలంటూ కేంద్రానికి రాష్ట్ర జల వనరుల శాఖ లేఖ రాసింది. దీనిపై ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే సాగు నీటి ప్రాజెక్టులో అంచెలంచెలుగా నీటిని నిల్వ చేస్తారంటూ ప్రభుత్వం ఎదురుదాడిని చేస్తుంది. ఒక మీటర్ లెవల్ తగ్గించుకుంటే మునిగేదేంది. దానికి మా భద్రాచలం టెంపుల్ కూడా ఆందోళనలో ఉందని చెబితే దానికి జగన్మోహన్ రెడ్డి సుముఖత వ్యక్తం చేశారని సెప్టెంబర్ 15, 2019న తెలంగాణ అసెంబ్లీలో కేసీఆర్ చెప్పారు. నేడు జగన్ రెడ్డి చేతగానితనంతో బహుళార్థక సాధక ప్రాజెక్టు 26 జిల్లాల రైతాంగానికి వరప్రసాదమైన పోలవరాన్ని ఎత్తిపోతల పథకంలా మార్చారు.

| చంద్రబాబు హయాం | జగన్ రెడ్డి హయాం |
|---|---|
| ఎత్తు | |
| 45.72 మీటర్లు | 41.15 మీటర్లు |
| అడుగులు | |
| 150 | 135 |

### భూసేకరణలో జగన్ రెడ్డి అక్రమాలు

కొండ పోరంబోకు భూములకు నకిలీ డిఫాం పట్టాలతో దొంగ లబ్ధి దారులను సృష్టించి రూ. కోట్ల పరిహారం దోచేశారు. పోలవరం భూసేకరణలో ఒక్క దేవీపట్నం మండలంలోనే 345 ఎకరాల వరకు ఇలా అక్రమ పట్టాల రూపేణా పరిహారం దారి మళ్లించారు.

### పోలవరాన్ని చంద్రబాబు వరంలా మారిస్తే... జగన్ రెడ్డి శాపంలా మార్చేశారు

ఐదేళ్లల్లో చంద్రబాబు నాయుడు 28 సార్లు క్షేత్ర ప్రదర్శనలు, 82 వర్చువల్ ఇన్స్పెక్షన్‌లు చేశారు. పనులు పరుగులు తీయించారు. ప్రతి సోమవారం పోలవరంగా మార్చి కేంద్ర, రాష్ట్ర అధికారుల సమన్వయంతో పనులు ముమ్మరం చేశారు. పీపీఏ అనుమతితో సెంట్రల్ వాటర్ కమీషన్ డిజైన్‌కి అనుగుణంగా డ్యామ్ డిజైన్ రివ్యూ ప్యానెల్ పర్యవేక్షణలో చంద్రబాబునాయుడు 71 శాతం పనులు పూర్తి చేశారు. పోలవరం రివ్యూకి వచ్చిన పుడు నాడు చంద్రనాయుడు పనితీరును గడ్కరీ ప్రశంసించారు. టీడీపీ రూ.25వేల కోట్లు అవినీతి చేసిందని జగన్‌రెడ్డి ఆరోపించారు. ఒక్క రూపాయి అవినీతి జరగలేదని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఢిల్లీ హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. ఏపీకి చెందిన ప్రజా వ్యవహారాల కార్యకర్త పెంటపాటి పుల్లారావు వేసిన కేసులో కేంద్రం పై విధంగా స్పందించడం గమనార్హం.



# రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

మరోమారు వయవంచకుడు జగన్ మాయలో పడకుండా మీ సంక్షేమం కోసం పనిచేసే చంద్రన్నను ముఖ్యమంత్రిని చేసేందుకు సహకరించాల్సిందిగా దళిత సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

- నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి



## బాపట్ల ఎంపీ స్థానం నుంచి పోటీ చేస్తా



తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశిస్తే బాపట్ల లోక్ సభ నుంచి తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధమేనని మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి అన్నారు. బాపట్ల టీడీపీ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వేగేసేన నరేంద్ర వర్మతో కలిసి శనివారం విలేకరుల సమావేశంలో పనబాక మాట్లాడారు. తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్‌పై వైసిపి నేతలు విమర్శలు చేయడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి అభిప్రాయం చెప్పే హక్కు ఉంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో బాపట్ల సీటు కేటాయించాలని అధినేత చంద్రబాబుని అడుగుతానన్నారు. పార్టీ ఆదేశానుసారం ఎక్కడ పోటీ చేయమంటే అక్కడ పోటీ చేస్తానన్నారు.

## హైకోర్టు తీర్పు హర్షదాయకం



జీవో నెంబర్ ఒకటికి సంబంధించి హైకోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయమని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్ తెలిపారు. నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధులు సాబీర్ ఖాన్ కువ్వారపు బాలాజీలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాబీర్ ఖాన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బ్రిటీష్ కాలం నాటి జీవోను తీసుకొచ్చారని, వాక్ స్వేచ్ఛను హరించే, ఆర్టికల్ 19 కు వ్యతిరేకంగా ఉన్న జీవో నెంబర్ వన్ ను ఉన్నత న్యాయస్థానం రద్దు చేయడం హర్షదాయకం అన్నారు.

## ద్వారకానాథ్.. తప్పుడు ప్రచారం మానుకో



కర్నూలులో జరిగిన సమావేశంలో ఆర్యవైశ్యులు కష్టపడి పైకి వస్తారని తెదేపా ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారని. దీనిని ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడైన ద్వారకానాథ్ తప్పుగా ప్రచారం చేస్తున్నారని కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు మండిపడ్డారు. ఆయన కర్నూలు నగరంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే ఆర్యవైశ్యులను రెండుగా చీల్చారని ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా ఉన్న సుబ్బారావును దౌర్జన్యంగా తొలగించి ద్వారకానాథ్ అధ్యక్షుడిగా కొత్తకమిటీని దౌర్జన్యంగా ఏకపక్షంగా ప్రకటించుకున్నారని దుయ్యబట్టారు. ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడైన తర్వాత ద్వారకానాథ్ ఎన్నో అక్రమాలకు పాల్పడ్డారని వాటిపై నిగ్గు తేల్చమని పలువురు ప్రశ్నిస్తే అమ్మవారిశాల దగ్గర ప్రమాణం చేస్తానన్నారు.

## చల్లా బాబుకు ఘనస్వాగతం పలికిన మహిళలు

పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలంలో ఇంటింటికి మీ చల్లా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు చల్లా రామచంద్రారెడ్డికి వెంగల పల్లి పంచాయతీలో మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ సమయంలోనైనా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హైకోర్టు ఇచ్చిన తీర్పు ముఖ్యమంత్రికి చెంపపెట్టు



జీవో నెం1 రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పు ముఖ్యమంత్రికి చెంపపెట్టు అని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అవనిగడ్డలో శనివారం మాజీ ఉపసభాపతిని కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజంగా సిగ్గు ఉన్న వ్యక్తి అయితే ఖచ్చితంగా రాజీనామా చేస్తారని, సిగ్గులేకుండా మంత్రులు సుప్రీంకోర్టుకు వెళతామని అంటున్నారన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో స్వేచ్ఛ ఇవ్వకపోతే పాదయాత్ర చేసేవారా? అని ప్రశ్నించారు. జాతీయ స్థాయిలో ఏపీ పరువుపోయిందన్నారు. నాలుగేళ్లు ఏమీ చేయకుండా ఇప్పుడు కొత్తగా చేసిన వాటికే మళ్లీ శంఖుస్థాపనలు చేస్తున్నారన్నారు. జీఎంఆర్ పనికిరాడు, చంద్రబాబు బినామీ అన్నారు, కానీ నేడు ఆయనకే పనులు అప్పగించారన్నారు. జీ ప్లస్ గృహాలు ఇన్నాళ్లు గుర్తుకురాలేదు, ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ఇప్పుడు ఇస్తామంటున్నారన్నారు. కమీషన్ల కక్కుర్తితోనే బందరు పోర్టుకు మళ్లీ శంఖుస్థాపన చేస్తున్నారన్నారు. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని డబ్బులు దండుకునేందుకు ఎత్తుగడ వేస్తున్నారన్నారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా కాపాడే బాధ్యత ప్రతిపక్షంగా మాపై ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో జిల్లాలో అన్ని స్థానాల్లో గెలుచుకుంటామన్నారు.

## జర్నలిస్టును పరామర్శించిన బుద్ద ప్రసాద్



అవనిగడ్డ నియోజకవర్గానికి చెందిన పాత్రికేయుడు శివ కారును గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయగా, శనివారం ఉదయం మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ శివను ఫోన్లో పరామర్శించారు. సంఘటనకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ధాన్యం బస్తాలకు నిప్పు పెట్టేందుకు ప్రయత్నించిన ఘటనపై పోలీసులు వెంటనే విచారణ చేసి నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. వేకనూరు గ్రామం నేడు ప్రశాంతతకు నిలయంగా మారుతోందని, అలాంటి సమయంలో విలేఖరి గరికిపాటి శివ కారును ధ్వంసం చేయటం బాధాకరమన్నారు. వెంటనే పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని బుద్ధప్రసాద్ కోరారు.

## యువగళం-ప్రజాగళం'కు సన్నాహక సమావేశాలు



లోకేష్ పాదయాత్ర ఈనెల 15వ తేదీ నాటికి వంద రోజులు పూర్తవుతున్న సందర్భంగా అదే రోజు నరసరావుపేట నియోజకవర్గంలో పార్టీ కార్యాలయం నుంచి ఇక్కుర్తి గ్రామం వరకు వేలాది మందితో యువగళం - ప్రజాగళం పాదయాత్ర జరుగుతుందని నరసరావుపేట టీడీపీ నాయకులు తెలిపారు. నరసరావుపేట మండలం ఇక్కుర్తి గ్రామంలో టీడీపీ నాయకులు ఈ యాత్ర గురించి సన్నాహ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ. సైకో పాలనపై లోకేష్ పూరించిన శంఖారావం టీడీపీ విజయానికి సంకేతంగా మారబోతుంది. రాబోయేటువంటి రోజులలో మంచి సుపారి పాలన అందించేటువంటి విధముగా రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమాని దృష్టిలో పెట్టుకొని తెలుగుదేశం పార్టీ తరపున ముందుకు సాగుతామని తెలియజేశారు. యువగళం- ప్రజాగళం పాదయాత్రకు వేలాదిగా పాల్గొని వైసీపీ అవినీతిపరుల గుండెల్లో ఓటమి భయం పుట్టించాలన్నారు. వైసీపీ బెదిరింపు రాజకీయాలను ఎదిరిస్తేనే ప్రజాస్వామ్యం మనుగడ సాగిస్తుందని వైసీపీ బెదిరింపులను ఎదిరించి ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని వైసీపీ అవినీతి, అక్రమాల అంతానికి పునాదులు వేయాలని పిలుపునిచ్చారు.

## జీవో నెం 1 రద్దు.. ప్రతిపక్ష గెలుపు: కోళ్ల లలిత కుమారి

శృంగవరపుకోట మండలం శృంగవరపుకోట గ్రామంలో శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి అధ్వర్యంలో మండలం కేంద్రంలో ఉన్న టీడీపీ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ " టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు మన నియోజకవర్గంలో ఈ నెల 18వ తేదిన జరగబోయే ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా బహిరంగ సభ కు, రోడ్ షోకు శృంగవరపుకోట మండలంలోని అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ అభిమానులు అందరూ విజయవంతం చేయాలవలసిందిగా కోరారు". బహిరంగ ప్రదేశాల్లో సభలు సమావేశాలు పెట్టకూడదని ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 1ను నేడు రద్దు చేసిన ఏపీ హైకోర్టు జీఓ నెం 1 రద్దు పైన సర్వోత్తర న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ప్రతిపక్షాల గెలుపుగా అభివర్ణించారు. శృంగవరపు కోట మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ అభిమానులు సమక్షములో కేకు కట్ చేసి, తమ సంతోషాన్ని పంచుకొన్నారు. జీఓ నెం 1 నకలు కాపీ పత్రాలను చింపివేసి తెలుగు తమ్ముళ్లు ఆనందంతో సంబరాలు చేసుకొన్నారు.

# మోయలేని పన్ను భారం

రాష్ట్ర ఆర్థిక స్థితి వైసీపీ పాలలో అధోగతికి దిగజారింది. 2019లో జగన్ అధికారం చేపట్టిన నాటి నుంచి పరిస్థితి ఇలాగే ఉన్నా ఏడాది ఈ దుస్థితి పతాక స్థాయికి చేరింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంతగా దిగజారి పోయిందంటే ఒట్టిపోయిన ఖజానా నింపేందుకు శాఖలను అడుక్కునే అంతగా అని చెప్పాలి. శాఖలలోని డబ్బంతా ఖజానాకు మళ్ళించాలని వైసిపి సర్కార్ కీలక ఆదేశాలు జారీ చేయడం గమనార్హం. అంతే కాదు ఈలోగా పట్టణాల్లో పన్ను బాదుళ్లను సర్కార్ మొదలుపెట్టింది. ఆస్తి పన్ను మరో 15 శాతం అదనంగా వసూలు చేయడం ప్రారంభించింది. ఇప్పటికే ఆస్తి పన్ను భారంతో ప్రజలు సతమతమవుతున్న ప్రజలు మరొక 15% పెంచడంతో లబోదిబోమంటున్నారు. ఈ పెంపుపై గత ఏడాది నుంచి వివిధ సంఘాలు చేసిన ఆందోళనలు, ఉద్యమాలు జరిగినా వీటిని ప్రభుత్వం ఖతరు చేయకుండా పెంచిన ఆస్తిపన్ను వసూలు చేయడానికి నడుం బిగించింది. సంక్షేమం పేరుతో అభివృద్ధిని మరిచి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ పన్నులు పెంచి రాష్ట్ర ప్రజలను పీక్కొని తింటున్నారు. మరోవైపు చెత్త చెత్త పన్నును తప్పని సరి చేస్తూ ఆస్తిపన్నుతో కలిపి వసూలు చేస్తున్నారు. వాస్తవానికి విజయవాడ గుంటూరు నగరాల ప్రజలు హైదరాబాద్ మహానగర వాసుల కంటే ఎక్కువగా ఆస్తి పన్ను చెల్లిస్తున్నారంటే ఆశ్చర్యం కలుగుతుంది. రాష్ట్రంలో 2004 నుంచి 2019 వరకు ఆస్తి పన్ను ఒక రూపాయి కూడా పెరగలేదు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పట్టణాలతో పాటు విశాఖ మహానగరంలో నివసిస్తున్న ప్రజలపై భారీగా పన్నులు విధించి మోయలేని భారాన్ని ప్రజల నెత్తిన వేశారు. ఎలాగో చెత్త పన్నుతో ప్రజల నడ్డి విరుస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన విలువ ఆధారిత పన్నుల విధానం మన ఒక్క రాష్ట్రంలోనే అమలు చేస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మెప్పు కోసం, జనాన్ని మరింతగా బాది అధిక ఆదాయాన్ని పొందేందుకు జగన్ సర్కార్ కు అవకాశం అంది వచ్చింది. 2020 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా పట్టణవాసుల నుంచి రూ. 1235 కోట్ల వసూలు చేసిన కార్పొరేషన్లు గత ఏడాది అంటే 2021బి 22 సంవత్సరంలో రూ.1412 కోట్ల వసూలు చేయడం గమనార్హం. ప్రజలపై ఎంతో జాలి, దయ ఉన్నట్టు బిల్డప్ ఇస్తూ గతంలో ఉన్న బకాయిలను నెలాఖరులోపు చెల్లిస్తే వడ్డీ మాఫీ చేస్తామని ప్రభుత్వం మెహర్బానీ చూపించింది. కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టం అయితే తెచ్చింది కానీ తప్పనిసరని మాత్రం చెప్పలేదు. స్థానిక సంస్థలు ప్రత్యేక తీర్మానం ద్వారా గతంలోని ఆస్తి పన్ను వసూలు చేసుకోవచ్చని వెసులుబాటు కల్పించింది. దీనితో అన్ని రాష్ట్రాలు పాత ఆస్తి పన్ను విధానాన్ని అమలు చేస్తున్నారు. ఒక ఏపీ మాత్రమే ఇందుకు మినహాయింపుగా ఉంది. ఎడాపెడా అప్పులు చేస్తున్న వైసీపీ సర్కార్ అవకాశం ఉన్న చోటల్లా జనాన్ని బాదేస్తోంది. కేంద్ర చట్టాన్ని జగన్ మాత్రమే తూ.చ.తప్పకుండా అమలు అమలు చేస్తూ ప్రజలను అష్ట కష్టాలు పాలు చేస్తున్నారు. ఈ పన్నుల బాధలతో ప్రజలు విసిగి వేసరిపోయి ఉన్నారు బుద్ధి చెప్పడానికి అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు అంతే.

# అమరావతి అంతం జగన్ రెడ్డి పంతం

అమరావతి అంతమే జగన్ పంతంగా కనిపిస్తుంది. అమరావతిలో రాజధాని ఏర్పాటు చేస్తే చంద్రబాబు కి పేరు వస్తుందన్నఅక్కసు, దుర్బుద్ధి తోనే పేదలకు ఇళ్ల స్థలాల పేరుతొ అమరా వతి మాస్టర్ ప్లాన్ విధ్వంసానికి పూనుకొన్నజగన్ ప్రభుత్వం. రాజధానికి భూములు ఇచ్చిన రైతులను, అమ రావతిని అంతం చెయ్యడానికే జగన్ రెడ్డి ఆర్ 5 జోన్ తెచ్చారు.ఏ రాష్ట్రంలో ఇంత ద్వేషం.ఈర్ష్య.కుళ్ళు.కుట్ర రాజకీయం లేదు. విజ్ఞత, రాజనీత జ్ఞత.భాధ్యత లేని స్వార్థ.మరుగుజ్జు నాయకులు అమరావతి పై కక్షగట్టి, పగపట్టి పడ గొడుతున్నారు. రాజధాని కోసం స్వచ్ఛందంగా రూపాయి తీసుకోకుండా 33 వేల ఎకరాలు భూములు ఇచ్చిన రైతులు ఏం పాపం చేశారని ఈ విధంగా వేధిస్తున్నారు? భోగాపురం విమానాశ్రయానికి భూములు ఇచ్చిన రైతులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని చెప్పిన పెద్దమనిషి ముఖ్యమంత్రి జగన్ రాజ ధాని నిర్మాణానికి ఉచితంగా భూములు ఇచ్చిన రైతులను నాలుగేళ్లుగా ఎందుకు వేధిస్తున్నారు.ఇదేమి ద్వంద నీతి?రాజధానికి భూములు ఇచ్చిన వారు రైతులు కాదా?నాలుగేళ్లుగా అమరావతి రాజధాని మాస్టర్ ప్లాన్ ధ్వంసం చెయ్యడానికి జగన్ ప్రభుత్వం చెయ్యని ప్రయత్నం లేదు. అమరావతిపై వైసీపీ నాయకులు, మంత్రులు చేసిన విమర్శలు అన్నీ ఇన్నీ కావు.రాజధానికి అక్కడ భూములు పనికి రావని, ముంపునకు గురి అయ్యే ప్రాంతమని, అది ఒక శ్మశానం అని,ఎడారి అని.కమ్మరావతి అని.అవినీతి అని. బ్రమరావతి అని చెయ్యని విమర్శ లేదు.ఇప్పుడు ఏకంగా ఆర్-5 జోన్ తెచ్చి రాజధాని మాసర్ ప్లాన్ నే ధ్వంసం చేస్తున్నారు.ఇన్ని విమర్శలు చేసి రాజధాని భూములు పేదల నివాసయోగ్యానికి ఎలా పనికి వస్తా యో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. ప్రభుత్వం అవినీతి జరిగిందని చెబుతున్న భూములను పేదలకు ఎలా ఇస్తారు? ఇతర ప్రాంతాల్లోని పేదలకు రాజధాని ప్రాంతంలో ఇళ్లస్థలాలు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్ 5 జోన్ ఏర్పాటు చేసింది. దీనిని ఒక పక్క రైతులు ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రతిఘటిస్తున్నారు.అమరావతి పై అక్కసు తో.దుర్బుద్ధితో ఇళ్ల పట్టాల పేరుతొ రాజధాని మాస్టర్ ప్లాన్ ను విచ్చినం చేసేందుకు పూనుకొన్నది ప్రభుత్వం. అమరావతి రాజధాని ప్రాంతంలో స్థానికంగా గతప్రభుత్వం నిర్మించిన 5034 టిడ్కో ఇళ్లను నాలుగేళ్లుగా లబ్దిదారులకు కేటా యించకుండా.మిగిలి వున్నపేదల పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వకుండా ఇతర ప్రాంతాలకు చెందిన పేదలకు భూములు కేటాయించేందుకు ఏర్పాట్లు చేసింది. అందులో భాగంగానే సి ఆర్ డి ఏ చట్టాన్ని సవరించి ఆర్ -5 జోన్ పేరుతొ రాజధాని మాస్టర్ ప్లాన్ ధ్వంసం చేసి 50 వేలమందికి పట్టాలు ఇచ్చేందుకు పూనుకొన్నారు. ఇందు కోసం ఇప్పటికే 1134 ఎకరాలు కేటాయించి ఎన్టీఆర్ జిల్లాకు 584 ఎకరాలు,గుంటూరు జిల్లాకు 550 ఎకరాలు కేటాయించారు. తాజాగా మరో 268 ఎకరాలు కేటాయించారు.

రాజధాని అంశం పై సుప్రీం కోర్టులో విచారణ నడుస్తుండగా పేదలకు భూములు ఎలా పంచుతారు? రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన మాండమస్ ఆర్డర్ అమలు చెయ్యకుండా ఈ విధంగా చెయ్యడం చట్ట విరుద్ధం. అమరావతి పై రైతులతో చేసుకున్న ఒప్పందానికి భిన్నంగా మాస్టర్ ప్లాన్ మార్చే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని గతంలో హైకోర్టు తీర్పు చెప్పింది. ల్యాండ్ పూలింగ్ చట్టం ద్వారా రైతులు భూములు ఇచ్చారు. రైతుల భూములు ఇచ్చి ఎనిమిది ఏండ్లు దాటినా రైతులకు ప్లాట్లు ఇవ్వలేదు. ల్యాండ్ పూలింగ్ చట్టప్రకారం మూడే ళ్లలో రైతుల ప్లాట్లు అభివృద్ధి చేసి ఇవ్వా లి. కానీ రైతులకు ఇంతవరకు ప్లాట్లు ఇవ్వలేదు.సి ఆర్ డి ఏ చట్టం ప్రకారం అప్పటి ప్రభుత్వం చేసుకొన్నఒప్పందం ప్రకారం రైతులకు తగిన న్యాయం చెయ్యాల్సి వుంది.ఏపి రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు.సి ఆర్ డి ఏ మధ్య ఒప్పందం ఆషామాషిగా. తూ.తూ మంత్రంగా జరిగింది కాదు. స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన రైతులకు తగిన బెనిఫిట్స్ ఇవ్వడానికి గాను సిఆర్డీఏకు, రైతులకు మధ్య నెగోషియేటెడ్ సెటిల్మెంట్ జరిగింది. 9.14ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014కు భారత రాష్ట్రపతి ఆమోద ముద్ర కూడా ఉంది.సెంట్రల్ యాక్ట్ కు అనుగుణంగానే అప్పటి సిఎం చంద్ర బాబు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సిఆర్డీఏ యాక్ట్ ను తీసుకువచ్చింది. సిఆర్డీఏ యాక్ట్ ప్రకారమే రాజధాని అమరావతికి ల్యాండ్ పూలింగ్ జరిగిన విషయం ప్రభుత్వం గుర్తించాలి.సి ఆర్ డి ఏ చట్టం ప్రకారం ఉచితంగా భూమి ఇచ్చిన రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చెయాల్సి వుంది .రైతులు హక్కులు సి ఆర్ డి ఏ చట్టం పూలింగ్ నిబంధనలోని రాజధాని నిర్మాణంతో కూడిన రైతుల ప్లాట్లు అభివృద్ధి చెయ్యాల్సి వుంది. రైతులు ఇచ్చిన భూములను రాజధాని అవస రాలకు తప్ప ఇతర అవసరాలకు వినియోగించరాదనీ గతంలో హైకోర్టు చెప్పింది. రైతులకు ప్లాట్లు నిబంధనల మేరకు అభివృద్ధి చేసి కోర్టు తీర్పు ప్రకారం సకాలంలో ఇవ్వాల్సి వుంది. జగన్ రాజకీయ పైత్య ప్రకోపం రాష్ట్రాభివృద్ధికి శరాఘాతం అయింది. నా రాజ్యం ,నా ఇష్టం అన్న విధంగా హద్దులు దాటి అహంకారంతో వ్యవహరిస్తున్నారు. రాజధాని నిర్మాణం కోసం గత ప్రభుత్వం రూపొందించిన అమరావతి మాస్టర్ ప్లాన్‌కి అనుగు ణంగా ఉచితంగా భూములి చ్చిన రైతులకు కౌలు కూడా సక్రమంగా చెల్లించకుండా కనీసం తమ వాటాగా ఇవ్వాల్సిన ప్లాట్లను అభివృద్ధి చెయ్య కుండా తమ భూమిలో మరొకరికి స్థలాలు కేటాయించడం దుర్మార్గమని రైతులు ఆవేదన చెందుతున్నారు. పేదల పట్ల ప్రేమ,చిత్తశుద్ధి ఉంటే ఆర్-3 జోన్ లో రాజధాని మాస్టర్ ప్లాన్ లో కేటాయించిన 2,500 ఎకరాలు వినియోగించుకొనే అవకాశం వుంది. అలాకాకుండా పారిశ్రామిక అవసరాల కోసం ఎలక్ట్రానిక్ సిటీ కోసం కేటాయి ంచిన భూములను ఆర్ -5 జోన్ పేరుతొ ఏర్పాటు చేసి స్థానికంగా వున్న పేదలకు వదిలేసి ఇతరప్రాంతాల వారి కి స్థలాలు కేటాయించడం ఏమిటి?

అమరావతికి అంతం చెయ్య డంకోసమే ఎన్నో సాకులు చెప్పారు. రాజధానిలో చేపట్టవలసిన ప్రాజెక్టులను మౌలిక సదుపాయాల కల్పనను పట్టించుకోలేదు.కేంద్ర ప్రాజెక్టులను అటకెక్కించారు. అమరా వతి అభివృద్ధి చెందకూడదని, పాడు పెట్టాలనే దురుద్దేశ్యంతోనే దుర్మార్గపు చర్యలు చేపట్టారు.అందులో భాగం గానే నే పేదలకు స్థలాల పేరిట రాజధానిలోని భూమిని పందేరం చేసేందుకు జగన్ ప్రభుత్వం సిద్ధమైంది. నిజానికి గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలి అనుకొం టే పెదకాకాని, మంగళగిరి, తాడేపల్లి మండలాలు, పట్టణ ప్రాంతాల పరిధి లోనే చాలా భూములున్నాయి. అక్కడ తక్కువ ధరకే భూములు దొరుకుతాయి. అక్కడ భూములు సేకరించి పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వొచ్చు.కానీ ఎక్కడో 20నుంచి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాజధానిలో ఇచ్చేందుకు పూనుకోవడం అంటే ప్రభుత్వం కావాలనే రాజధాని అమరావతిని ధ్వసం చెయ్యాలనే దుర్బుద్ధితోనే ఎలక్ట్రానిక్ సిటీ, పారిశ్రామిక అవసరాల కోసం కేటాయించిన భూముల్లోనే ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి పూనుకోన్నారు.



నీరుకొండ ప్రసాద్

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



అకాల వర్షాలకు రైతాంగం నష్టపోతే తనంతట తానుగా రైతుల దగ్గరికి వెళ్లి వాళ్ళ బాధలను వెలుగులోకి తెచ్చారు చంద్రబాబుగారు. అప్పుడుగానీ తాడేపల్లి ప్యాలెస్ లోని కుంభకర్ణుడు నిద్రలేవలేదు.
- అచ్చెన్నాయుడు, తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు

# జీవో 1 రద్దు ప్రభుత్వానికి చెంపపెట్టు: దేవినేని



జీవో నెం. 1 రద్దు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు.
ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు గొంతుఎత్తడం హక్కు అన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం నడవాలి కానీ రాజారెడ్డి రాజ్యాంగం కాదన్నారు. మైలవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టువీడని మంచి సంకల్పంతో నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్నారన్నారు. 15వ వంద రోజులు పూర్తవుతుందన్నారు. యువగళానికి స్ఫూర్తి ఇచ్చేందుకు మైలవరం పట్టణంలో ఆయన పాదయాత్ర చేస్తున్నట్లు తెలియజేశారు. పాదయాత్రలో పార్టీ నాయకులందరు భాగస్వామ్యం కావాలన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. లక్షలాది ఎకరాల్లో పంట దెబ్బతింటే వైసీపీ ప్రభుత్వం ఎందుకు మీనమేషాలు లెక్కిస్తుంది ? అని ప్రశ్నించారు. లక్షల ఎకరాల్లో పంట దెబ్బతింటే జగన్ ప్రభుత్వంకు కానరావడం లేదన్నారు. మంత్రి రైతులను పట్టుకొని ఎర్రిపప్ప అనడం, టీడీపీ నేతలను తిట్టే కార్యక్రమం తప్పితే రైతులకు ఏం చేసారో చెప్పే పరిస్థితి లేదని ఆరోపించారు. మార్క్ ఫెడ్ రంగంలోకి వచ్చిందని చెప్పారు ఇప్పటి వరకు మొక్కజొన్న లు కొనలేదన్నారు. ఎమ్మెల్యే, మంత్రి పనితీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు. చంద్రబాబు మళ్ళీ వారం డెడ్ లైన్ పెట్టారు దమ్మంటే ప్రభుత్వం స్పందించాలన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డిని కాపాడుకునే శ్రద్ధ ప్రజా సమస్యలపై జగన్ పెట్టడం లేదని విమర్శించారు. రైతులు తరపున డిమాండ్ చేస్తున్నాం రైతులను ఆదుకోవాలన్నారు. పోలవరంలో మేము చేసిన పనులకు కేంద్రం మొత్తం డబ్బులు చెల్లించింది. మీ ప్రభుత్వంలో చేసిన పనులకు ఎందుకు డబ్బులు తీసుకురాలేకపోతున్నావు జగన్ అని ప్రశ్నించారు. పోలవరం విషయంలో జగన్ చరిత్ర హీనుడుగా మిగిలిపోతారని హెచ్చరించారు.
పోలవరం ప్రాజెక్ట్ విషయంలో జగన్ మాటలు పచ్చి మోసం. వర్షాలకు వరద వస్తే నిర్వాసితులు గుట్టలు, గట్లు ఎక్కి ప్రాణాలు కాపాడుకోవాల్సిందేనా అని సూటిగా ప్రశ్నించారు. పోలవరం మట్టి పంది కొక్కుల్ల అమ్మేసేకున్నారు. మైలవరం ఎమ్మెల్యే, వైసీపీ మంత్రులు, ఎంపీ లు పందికొక్కుల్లా వందల కోట్లు కొల్లగొట్టేసారన్నారు.
ఎన్.జీ.టీ ఆదేశాలు ఇచ్చినా గ్రావెల్ దందా ఆగడం లేదు. ఇసుక, మట్టి, మందు, గ్రానైట్ ల ద్వారా లక్షల కోట్లు అవినీతి జరిగింది త్వరలో వీళ్ళ అవినీతి ని ప్రజలకు తెలియజేస్తామని హెచ్చరించారు.

## హైకోర్టు తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేసిన పోతుల



ప్రజలు, రాజకీయ పార్టీల ప్రాథమిక హక్కులను రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛను హరించేందుకు జగన్ ప్రభుత్వం తీసుకుని వచ్చిన జివో నెంబర్ 1 కొట్టివేత ప్రజాస్వామ్య శక్తుల విజయం అని కందుకూరు టిడిపి మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు శనివారం అన్నారు. హై కోర్ట్ తీర్పుతో ఫ్యాక్షన్ పాలనపై ప్రజాస్వామ్యం గెలిచిందని, ప్రభుత్వమే పాదయాత్రలు, ర్యాలీలు సభలకు ఆటంకం కలిగించడం సరికాదన్నారు. జివో నెంబర్ 1 అడ్డం పెట్టుకొని రాక్షస పరిపాలన చేద్దామని కలలు కన్న ముఖ్యమంత్రి కలలు హైకోర్టు చెంప పెట్టు అని ఇకనైనా రాజ్యాంగాన్ని చట్టాలను గౌరవించి పరిపాలన చేయాలని వైసీపీ ప్రభుత్వం పై పోతుల రామారావు మండిపడ్డారు.

## ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీని పరామర్శించిన కళా వెంకట్రావు



రాజమహేంద్రవరం అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానిని శ్రీకాకుళం జిల్లా టీడీపీ సీనియర్ నాయకుడు, పొలిట్ బ్యూరో సభ్యులు కిమిడి కళా వెంకట్రావు ఆమె నివాసంలో కలిసారు. ఎమ్మెల్యే భవాని భర్త ఆదిరెడ్డి వాసు మరియు మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావుపై కేసులు పెట్టి అరెస్ట్ చేయడం జరిగింది. ఇటీవల బెయిల్‌పై విడుదల అయిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులను తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి, ఎచ్చెర్ల నియోజకవర్గ ఇంచార్జ్ కిమిడి కళావెంకట రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ హోంమంత్రి చినరాజప్ప ఉన్నారు.

# ఫ్యాక్షన్ పాలనపై ప్రజాస్వామ్యం గెలిచింది



రోడ్లపై బహిరంగ సభలు, సమావేశాలపై రాష్ట్రప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం1ను హైకోర్టు కొట్టివేయడంపై తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్ హర్షం. వ్యక్తం చేస్తున్నారు. ఆయన మాట్లాడుతూ రోడ్డుషోలు, బహిరంగ సభలను కట్టడి చేస్తూ ఈ ఏడాది జనవరి 2వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 1ను హైకోర్టు కొట్టేసిందన్నారు. ఈ జీవో ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగించేలా ఉందని ఉన్నత న్యాయస్థానం అభిప్రాయపడిందన్నారు. ఈ మేరకు జీవో నెం1 ను సస్పెండ్ చేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించిందన్నారు. జీవో నెం1పై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. దేశంలో అంతిమంగా గెలిచేది, నిలిచేది అత్యున్నతమైన అంబేదర్కర్ రాజ్యాంగమే అని తెలిపారు. జగన్ లాంటి నాయకులు వస్తారని నాడే ఊహించి భారత రాజ్యాంగంలో పౌరుల ప్రాథమిక హక్కులకు రక్షణ కల్పించారని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యమే ఉన్నతమైనదని అధికారం తెచ్చిన అహంకారం, నియంత ఆలోచనలు దాని ముందు నిలబడవని మరోసారి స్పష్టమైందన్నారు. ప్రజలను, ప్రతిపక్షాలను, ప్రజా సంఘాలను, ప్రజావ్యతిరేక ప్రభుత్వంపై గొంతెత్తకుండా చేయాలనే దురుద్దేశ్యంతో వైసీపీ ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 1ను హైకోర్టు కొట్టి వేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.

# రైతులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న ప్రభుత్వం



మదనపల్లి నియోజకవర్గం నిమ్మనపల్లి మండలంలో చల్ల వారి పల్లి, గౌని వారి పల్లి వద్ద క్షేత్రస్థాయిలో ఆర్.జె వెంకటేష్ శనివారం టమాటా పంటను పరిశీలించి రైతులతో మాట్లాడి వారి సాధక బాధకాలు తెలుసుకొన్నారు. టమాటా పంటకి ఈ ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడం లేదని ఉద్యానవన శాఖలో భాగంగా ఉన్న టమాటాకు ప్రభుత్వం క్రాప్ ఇన్సూరెన్స్ చేయనందువలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా టమాటో పంటకు ధర పడిపోతే ప్రభుత్వమే రెవిన్యూ శాఖల ద్వారా పంటను కొనుగోలు చేయించి రైతులకు కిలో ఐదు రూపాయల లెక్కన డబ్బులు కట్టించారన్నారు. ఈ ప్రభుత్వం రైతుల మీద సవతి తల్లి ప్రేమ ప్రదర్శిస్తున్నదన్నారు. రైతులు పట్ల మొసలి కన్నీరు కారుస్తూ జగన్మోహన్ రెడ్డి నటన చేస్తున్నారని విమర్శించారు.
నిన్న కావలిలో చుక్కల భూములుగా ఉన్న భూములను జాబితా నుండి తొలగిస్తూ రైతులకు మేలు చేస్తున్నామని మాటలు చెప్పాడని నిజానికి 2018లోనే చంద్రబాబు నాయుడు చుక్కల భూములను డీ నోటిఫై చేస్తూ జీవో జారీ చేశారన్నారు. ఈ ప్రభుత్వం నాలుగు సంవత్సరాలు జీవోను తొక్కి పట్టి ఇప్పుడు మేమే ఏదో ఘనకార్యం సాధిస్తాపున్నట్లుగా ఫోజులు పెడుతున్నారని అన్ని విషయాలు ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రభుత్వం క్రియేట్‌కు 500 రూపాయలు చొప్పున కొనుగోలు చేయాలని లేనిచో మదనపల్లి సబ్ కలెక్టర్ ఆఫీస్ ముందు సోమవారం నాడు టమాటో రైతులంతా ధర్నాకు తరలి రావలసిందిగా రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్, రాష్ట్ర రైతు కార్యనిర్వాహ కార్యదర్శి రాటకొండ మధుబాబు, నిమ్మనపల్లి మండలం మాజీ తెలుగుదేశం అధ్యక్షులు శ్రీనివాసులు, మాజీ సింగల్ విండో డైరెక్టర్ రెడ్డప్ప, పూల మురళి, చెనరాయుడు, హసన్ ఖాన్ రైతులు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

"ఆ 16 మంది ఎమ్మెల్యేల పదవీ కాలం ఇక తాత్కాలికమే. ఎందుకంటే వారి అనర్హతపై నిర్ణయం తీసుకునేందుకు సహేతుక సమయాన్ని సుప్రీం కోర్టు నిర్దేశించింది. అంటే దానికి పరిమితులున్నట్లే లెక్క. స్పీకర్ తన నిర్ణయాన్ని వెంటనే తీసుకోవాలి" - ఉద్ధవ్ ఠాక్రే



# ఖంగుతిన్న కమలం- పుంజుకున్న హస్తం

### కర్ణాటకలో కాంగ్రెస్ జయకేతనం

**బీజేపీకి మిగిల్చిన నిరాశ | డబుల్ ఇంజిన్‌కు ట్రబుల్**

దేశమంతా ఉత్కంఠ రేపిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు శనివారం వెలువడ్డాయి. ఇక్కడ ఇప్పటి వరకు పాలక పార్టీగా ఉన్న బీజేపీ ఈసారి చతికిలపడింది. కాంగ్రెస్ విముక్త్ భారత్ అని నిత్యం కలవరించే బీజేపీని కాంగ్రెస్ మట్టికరిపించి తన సత్తాను చాటుకుంది. దీంతో అధికారం ఉన్న ఒక్క దక్షిణాది రాష్ట్రాన్ని కూడా కోల్పోయి కేవలం ఉత్తరాదికే పరిమితమైన పార్టీగా బీజేపీ నిలిచింది. కర్ణాటక ఎన్నికల కౌంటింగ్ ఉదయం 8 గంటలకు కౌంటింగ్ మొదలైంది. మొదటి నుంచి బీజేపీపై కాంగ్రెస్ పైచేయి చూపుతూనే ఉంది. కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఖాయమని మధ్యాహ్నం 12 గంటలకే తేలిన నేపథ్యంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై శనివారం సాయంత్రమే తన పదవికి రాజీనామా చేయనున్నారు. కర్ణాటక ఎన్నికల ఫలితాలకు సంబంధించి ఎన్నికల సంఘం విడుదల చేసింది. కాంగ్రెస్ 134 నియోజకవర్గాల్లో, బీజేపీ 66 చోట్ల, జేడీఎస్ 20 చోట్ల, ఇతరులు 4 స్థానాల్లో, ఇతరులు మరో 2 చోట్ల ఆధిక్యంలో ఉన్నారని ఈసీ వెబ్‌సైట్ డేటా పేర్కొంది. హస్సన్‌లో జేడీఎస్ అభ్యర్థి స్వరూప్ 10 వేల ఓట్ల తేడాతో విజయం



సాధించారు. బళ్లారి రూరల్ నియోజకవర్గంలో శ్రీరాములు ఓటమి పాలయ్యారు. దేవనగరిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన తండ్రీకొడుకులు విజయం సాధించారు. దేవనగరి సౌత్‌లో తండ్రి శమనూర్ శివశంకరప్ప, దేవనగరి సౌత్‌లో ఎస్ఎస్ మల్లికార్జున్ విజయం సాధించారు. బీజేపీ ఓటమికి ప్రధాన కారణం తమలో ఉన్న విభేదాలన్నింటినీ పక్కకు పెట్టి అన్ని వర్గాలు ఒక్కటై కాంగ్రెస్ నేతలు ఐక్యంగా పనిచేయడం! అంతేగాక బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను కర్ణాటక రాష్ట్రంలో ఆ పార్టీ సంపాదించినంత అపఖ్యాతి మరొకచోట కనిపించదు. ఏకంగా ఏ పనిచేయాలన్నా కమీషన్లు తప్పనిసరనే అవినీతికి మారుపేరని బొమ్మై ప్రభుత్వం అపఖ్యాతిని కొనితెచ్చుకుంది. అందుకే '40 శాతం కమీషన్ల ప్రభుత్వ'మంటూ కాంగ్రెస్ చేసిన ప్రచారం ప్రజల్లోకి బాగా దూసుకెళ్లింది. ముస్లింలకు రిజర్వేషన్ శాతాన్ని తగ్గించి, అసలు ముస్లింల ఓట్లే తమకు అక్కరలేదని బీజేపీ నేతలు చేసిన ప్రచారం ఎదురుతన్నింది. ఫలితాలపై కాంగ్రెస్ నేత సిద్దరామయ్య స్పందించారు. ఫలితాల సరళిపై హర్షం వ్యక్తం చేశారు. మత రాజకీయాలకు కర్ణాటకలో చోటులేదని ప్రజాతీర్పు ద్వారా స్పష్టమైందన్నారు. నడ్డా, అమిత్, మోదీ వంటి నేతలు ప్రచారం చేసినా కాంగ్రెస్‌కే ప్రజలు పట్టం కట్టారన్నారు. బీజేపీకి కాలం చెల్లిందని, అవినీతి ప్రభుత్వాన్ని కర్ణాటక ప్రజలు గద్దె దింపారని వ్యాఖ్యానించారు. కోలార్ జిల్లా కేజీఎఫ్ నియోజకవర్గంలో 8వ రౌండ్ ముగిసే సమయానికి కాంగ్రెస్ పార్టీ 18,997 ఓట్ల మెజారిటీతో కొనసాగుతోంది. కాంగ్రెస్‌కు 37,849 ఓట్లు రాగా.. బీజేపీకి 18,852 ఓట్లు వచ్చాయి. కర్ణాటకలో విజయం దిశగా కాంగ్రెస్ పయనిస్తుండటంతో ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయం కోలాహలంగా మారింది. ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాలు జరుపుకుంటున్నారు. కన్నడనాట గెలిచే పార్టీపై ఇంకా సంపూర్ణ స్పష్టత రాకపోయినప్పటికీ అప్పుడే రాజకీయాలు మొదలయ్యాయి. హైదరాబాదులోని ప్రముఖ హోటల్స్‌లో రూమ్‌ల పెద్ద సంఖ్యలో బుకింగ్ అయినట్టు తెలుస్తోంది. తాజ్ కృష్ణలో 18, పార్క్ హయత్‌లో 20 రూమ్‌లు, నోవాటెల్ హోటల్‌లో 20 రూమ్‌లను కర్ణాటక వ్యక్తులు బుక్ చేసినట్టు తెలుస్తోంది.

## 36వేల ఉపాధ్యాయుల ఉద్యోగాలు రద్దు



కలకత్తా హైకోర్టు శుక్రవారం బెంగాల్‌లోని పాఠశాలల్లో 36,000 మంది ప్రాథమిక ఉపాధ్యాయుల నియామకాలను కొట్టివేసింది. రాష్ట్రంలోని ఉద్యోగాల కోసం నగదు కుంభకోణంపై విచారణలో భాగంగా ఇది స్వతంత్ర భారతదేశ చరిత్రలో అతిపెద్ద వన్-టైమ్ అపాయింట్‌మెంట్ రద్దుగా కనిపిస్తోంది. అభ్యర్థులను నియమించిన 2014 టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్)లో తప్పనిసరిగా అవసరమైన శిక్షణ ఉపాధ్యాయులకు లేదనే కారణంతో నియామకాలు రద్దయ్యాయి. శిక్షణ పొందని అభ్యర్థులకు నియామకాల కోసం ఇచ్చే తుది మార్కుల వెయిటేజీలో ఎప్పుడూ నిర్వహించని ఆప్టిట్యూడ్ పరీక్షల్లో కల్పిత మార్కులు కేటాయించడం ద్వారా అవకతవకలు జరిగే అవకాశం ఉందని కోర్టు పేర్కొంది. అనర్హులు రాష్ట్ర ప్రాథమిక విద్యా మండలి ద్వారా 2016లో నియమితులయ్యారు మరియు 2016-17 విద్యా సంవత్సరం నుండి ఉద్యోగాలలో నిమగ్నమై ఉన్నారు.

## 'కేరళ స్టోరీ' నిషేధంపై బెంగాల్‌కు సుప్రీంకోర్టు నోటీసులు



కేరళ స్టోరీ చిత్రాన్ని పశ్చిమబెంగాల్‌లో నిషేధించడంపై సుప్రీంకోర్టు శుక్రవారం బెంగాల్ ప్రభుత్వానికి నోటీసు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం జస్టిస్ డి.వై చంద్రచూడ్, జస్టిస్ పి.ఎస్.నరసింహాతో కూడిన ధర్మాసనం శుక్రవారం సన్‌షైన్ పిక్చర్స్ లిమిటెడ్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపింది. తమిళనాడు ప్రభుత్వానికి కూడా జస్టిస్ నరసింహ అదే విధమైన నోటీసును జారీ చేశారు. దేశంలోని ఇతర ప్రాంతాల్లో ఎలాంటి అడ్డంకులు లేకుండా సినిమాను నడుపుతున్నప్పుడు ఆ రాష్ట్ర ప్రభుత్వం ఎలా నిషేధించగలదని బెంగాల్ తరపు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. సినిమా చూడదగ్గది కాదని పబ్లిక్ అనుకోకపోతే ఈ నిషేధం వల్ల వారు చూడలేరని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. అయితే, శాంతిని కాపాడేందుకు సినిమాను నిషేధించే అధికారం రాష్ట్రానికి ఉందని వాదించేందుకు సింఘ్వీ పశ్చిమ బెంగాల్ సినిమాస్ యాక్ట్, 1954లోని సెక్షన్ 6ను ఉదహరించారు.

## అనుమతి లేకుండా వాణిజ్య ప్రకటనల్లో సచిన్ పేరు: ఫిర్యాదు



దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ అనుమతి లేకుండా ఔషధ ఉత్పత్తుల ప్రచారం కోసం అతని పేరు, ఫోటో, వాయిస్‌ని ఉపయోగించినందుకు గుర్తు తెలియని వ్యక్తులపై ముంబై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు శుక్రవారం ఒక అధికారి తెలిపారు. ఈ విషయమై సచిన్ సహాయకుడు ఒకరు వెస్ట్ రీజియన్ సైబర్ పోలీస్ స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశారు. మాస్టర్ బ్యాటర్ తమ ఉత్పత్తి శ్రేణికి ఆమోదం తెలిపిందని ఒక ఔషధ కంపెనీ ఆన్‌లైన్ ప్రకటనలు చూశానని ఫిర్యాదుదారు తెలిపారు. టెండూల్కర్ తన పేరు, ఛాయాచిత్రాలను ఉపయోగించుకోవడానికి కంపెనీకి ఎప్పుడూ అనుమతి ఇవ్వలేదని, అది అతని ఇమేజ్‌కు హాని కలిగిస్తుంది కాబట్టి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అతను తన సహాయకుడిని ఆదేశించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ఒడిశాలో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ?

2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరగవచ్చనే ఊహాగానాల మధ్య ఒడిశా శాసనసభ స్పీకర్ బిక్రమ్ కేశరీ అరుఖ్, నవీన్ పట్నాయక్ క్యాబినెట్‌లోని ఇద్దరు మంత్రులు శుక్రవారం తమ పదవులకు రాజీనామా చేశారు. 'నా రాజీనామాను డిప్యూటీ స్పీకర్‌కి పంపాను. పార్టీ లేదా ప్రభుత్వం నాకు అప్పగించిన ఏదైనా బాధ్యతను నిర్వర్తిస్తానని అరుఖ్ అన్నారు. పాఠశాల, సామూహిక విద్యా శాఖ మంత్రి సమీర్ రంజన్ దాష్, కార్మిక మంత్రి శ్రీకాంత సాహు కూడా తమ రాజీనామాలను సమర్పించారు. దాష్, సాహు ఇద్దరూ గతంలో వివాదాల్లో చిక్కుకున్నారు. ప్రతిపక్షాలు వారి రాజీనామాలను డిమాండ్ చేశాయి.

## పెద్దమొత్తంలో బంగారం స్వాధీనం



పశ్చిమ బెంగాల్ నార్త్ 24-పరగణాస్‌లోని మధుపూర్ సరిహద్దు ఔట్‌పోస్టు సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తి నుంచి సరిహద్దు భద్రతా దళం (బిఎస్ఎఫ్) శుక్రవారం 2.914 కిలోల బరువున్న 25 బంగారు కడ్డీలను స్వాధీనం చేసుకుంది. బెటాలియన్ 68కి చెందిన 34 ఏళ్ల అమీర్ మోండల్‌ను తనిఖీ చేస్తున్నప్పుడు, అతని నడుము చుట్టూ బంగారు కడ్డీలు కట్టి ఉండటాన్ని బిఎస్ఎఫ్ సిబ్బంది కనుగొన్నారు. స్మగ్లింగ్ రాకెట్‌కు చెందిన అనుమానిత లింక్‌మ్యాన్ మరొక లింక్‌మ్యాన్‌కు కాష్‌ను అప్పగించడానికి మధుపూర్ సరిహద్దు ఔట్‌పోస్ట్ సమీపంలోని ఒక గ్రామానికి వస్తాడని ఇంటెలిజెన్స్ వింగ్ ఇచ్చిన సూచన మేరకు చర్య తీసుకున్నట్లు బిఎస్ఎఫ్ అధికారి ఒకరు తెలిపారు.

## పంచిన చీరలిచ్చేసిన ఓటర్లు

గత బుధవారం తమకు కర్ణాటక పట్టు, యువజన సాధికారత, క్రీడల మంత్రి కె.సి నారాయణ పంచిపెట్టిన చీరలు, దుస్తులను ఓటర్లు మంత్రికి తిరిగిచ్చేశారు. ఎన్నికల సందర్భంగా తమకు మంత్రి చీరలు, చికెన్ పంపిణీ చేశారని గంజిగెరె గ్రామస్తులు తెలిపారు. కెఆర్‌లోని కొంత మంది ఓటర్లు ఇక్కడ సమీపంలోని మాండ్యా జిల్లాలోని పెట్ అసెంబ్లీ నియోజకవర్గంలో గత బుధవారం పోలింగ్ సందర్భంగా ఓటర్లకు బహుమతిగా ఇచ్చిన చీరలను తిరిగి ఇచ్చేశారు.

ఇటలీలో గతేడాది జననాల రేటు రికార్డుస్థాయిలో పడిపోయింది. దంపతులు ఎక్కువ మంది పిల్లలను కనాలి. జనాభా పెరుగుదల మందగమనాన్ని తిప్పికొట్టేందుకు రాజకీయ చర్యలు అవసరం. తమ కుటుంబాలను వృద్ధి చేసుకొనేందుకు తగిన వనరులు అందుబాటులో ఉంచాలి. - పోప్ ఫ్రాన్సిస్





# మాస్కో, కైవ్‌కు ప్రత్యేక రాయబారి!

### శాంతి చర్చలపై చైనా విదేశాంగ శాఖ వెల్లడి

### బఖ్ముట్‌లో రష్యా వెనకడుగు

ప్రపంచపటంలో తనదే ప్రథమస్థానమని, తానే అగ్రతాంబూలం అందుకోవాలని ఉవ్విళ్లూరుతున్న చైనా తన ఆలోచనలకు, పథకాలకు పదును పెడుతోంది. ప్రపంచంలో ఎక్కడ యుద్ధపూరిత వాతావరణం ఏర్పడినా అక్కడికి చేరిపోతోంది. రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధ నివారణకు చైనా చీఫ్ జిన్‌పింగ్ స్వయంగా మాస్కోకు వెళ్లి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో చర్చలు జరిపి సంధి ప్రతిపాదనలు అందజేశారు. అలాగే ఇజ్రాయెల్-పాలస్తీనాల మధ్య యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో అక్కడ కూడా శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు కృషిచేస్తోంది. ఇప్పుడు తాజాగా రష్యా-ఉక్రెయిన్ల మధ్య సంధియత్నాల్లో భాగంగా వచ్చేవారం రెండు దేశాలకు ప్రత్యేక దూతను పంపనుంది. యురేషియా వ్యవహారాలకు చైనా ప్రత్యేక ప్రతినిధి, మాస్కోలో మాజీ రాయబారి అయిన లి హుయ్ పోలండ్, ఫ్రాన్స్, జర్మనీలను కూడా సందర్శిస్తారని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి వాంగ్ వెన్బిన్ తెలిపారు.



ఉక్రెయిన్ సమస్యపై తాము తటస్థులమని చైనా ప్రకటించిన విషయం విదితమే. ఈ ప్రాంతంలో సంఘర్షణను పెరిగేందుకు అమెరికా, నాటో కూటమి కారణమని ఆరోపించింది. ఉక్రెయిన్ కోసం శాంతి ప్రణాళికను బీజింగ్ ముందుకు తెచ్చింది. రష్యా తన దాడులను ఆపివేసి, ఉక్రెయిన్ భూభాగం నుంచి దళాలను ఉపసంహరించుకున్నప్పుడు మాత్రమే స్పష్టత వస్తుందని పరిశీలకులు చెప్పారు. చైనా నాయకుడు జి జిన్‌పింగ్ గత నెలలో ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీతో ఫోన్‌లో మాట్లాడారు. దౌత్యపరమైన పుష్‌కు వేదికను ఏర్పాటు చేశారు. పరిస్థితి తీవ్రతరం కాకుండా నిరోధించాలని చైనా కోరుకుంటోంది.

#### బఖ్మట్ నుంచి రష్యా తిరోగమనం

బఖ్మట్ చుట్టూ ఉక్రెయిన్ దళాలు పురోగమించడంతో రష్యాకు ఎదురుదెబ్బ తగిలినట్లయింది. తమ దళాలు బఖ్మట్‌కు ఉత్తరప్రాంతంలో వెనకడుగు వేశాయని రష్యా వాగ్నెర్ ప్రైవేట్ సైన్యానికి అధిపతి తెలిపారు. ఈ అంశాన్ని రష్యా కూడా అంగీకరించింది. బఖ్మట్‌ను ఎలాగైనా స్వాధీనం చేసుకోవాలని రష్యా చేస్తున్న ప్రయత్నాలకు ఎప్పటికప్పుడు ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. బఖ్మట్ నుంచి రష్యన్ దళాలు ఉపసంహరించేలా చేసేందుకు సమన్వయంతో ముందుకు సాగాలని తమ దళాలకు కైవ్ సూచించింది. నగరం చుట్టూ ఉక్రేనియన్ పురోగమనాల నివేదికల తర్వాత రష్యాకు ఎదురుదెబ్బ తగిలింది మరియు బఖ్ముట్‌లో రష్యన్ దళాలను చుట్టుముట్టడానికి కైవ్ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించింది. ఇది యుద్ధం యొక్క రక్తపాత పోరాటంలో నెలల తరబడి మాస్కో యొక్క ప్రధాన లక్ష్యం. రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఇగోర్ కోనాషెంకోవ్ మాట్లాడుతూ ఉక్రెయిన్ బఖ్ముట్‌కు ఉత్తరాన 1,000 కంటే ఎక్కువ మంది సైనికులు 40 ట్యాంకులతో దాడిని ప్రారంభించారని తెలిపారు.

## ఇంటింటికీ చెబుతా: ఇమ్రాన్

### బెయిల్ మంజూరు, లాహోర్ చేరిక

పాకిస్తాన్ మాజీ ప్రధాని, పిటిఐ చీఫ్ ఇమ్రాన్ ఖాన్ రెండు రోజుల నిర్బంధం తర్వాత బెయిల్ మంజూరు కావడంతో శనివారం తెల్లవారుజామున లాహోర్‌లోని జమాన్ పార్క్‌లోని తన నివాసానికి తిరిగి వచ్చారు. ఇస్లామాబాద్ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ తనను లాహోర్‌కు వెళ్లకుండా నిరోధించడానికి విస్తృత ప్రయత్నాలు చేశారని అతను వెల్లడించారు. పలు కేసుల్లో ఇస్లామాబాద్ హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన తరువాత ఇమ్రాన్ ఖాన్ లాహోర్‌లోని జమాన్ పార్క్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. లాహోర్‌లో ఆయనకు పిటిఐ మద్దతుదారులు స్వాగతం పలికారు. అవినీతి కేసులో ఇస్లామాబాద్ హైకోర్టు శుక్రవారం అతనికి రెండు వారాల రక్షణ బెయిల్ మంజూరు



చేసింది. సోమవారం వరకు దేశంలో ఎక్కడా నమోదైన ఏ కేసులోనైనా పాకిస్తాన్ మాజీ ప్రధానిని అరెస్టు చేయకుండా అధికారులను నిషేధించింది. ఇస్లామాబాద్ కోర్టు ప్రాంగణం వెలుపల అల్-ఖాదిర్ ట్రస్ట్ కేసులో ఇమ్రాన్ ఖాన్‌ని గత వారం అరెస్టు చేయడం హింసాత్మక ఘర్షణలకు దారితీసింది. అయితే పాకిస్తాన్ సుప్రీంకోర్టు ఆ అరెస్టును చట్టవిరుద్ధమని ప్రకటించింది.

## మార్షల్ లా మాటే లేదు:పాక్ సైన్యం

రాజకీయ గందరగోళం మధ్య మార్షల్ లా విధించే అవకాశాన్ని పాకిస్తాన్ సైన్యం తోసిపుచ్చింది ఇమ్రాన్ ఖాన్ అరెస్ట్ కారణంగా దాదాపు నాలుగు రోజుల రాజకీయ గందరగోళం చెలరేగిన తర్వాత ఇంటర్-సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ (ఐఎస్‌పీఆర్) డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో మార్షల్ లా విధించే ప్రశ్నే లేదని ఆయన స్పష్టంచేశారు. ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌తో పాటు మొత్తం సైనిక నాయకత్వం ప్రజాస్వామ్యాన్ని విశ్వసిస్తుందని అన్నారు. సైన్యం పాకిస్తాన్ అత్యంత శక్తిమంతమైన సంస్థగా మిగిలిపోయింది. మూడు తిరుగుబాట్ల ద్వారా దాని 75 సంవత్సరాల చరిత్రలో దాదాపు సగం వరకు నేరుగా పాలించింది. సైన్యం ఐక్యత అచంచలమైనదని, స్థిరత్వం, భద్రతకు మూలస్తంభంగా పనిచేస్తుందని చౌదరి నొక్కిచెప్పారు.

# టైటిల్ 42 స్థానంలో కొత్త వలస నియమాలు

అమెరికాలోకి వలస వచ్చేందుకు ప్రయత్నిస్తున్న వారితో తరచూ అమెరికా-మెక్సికో సరిహద్దులో వివాదాలు, ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయి. టెక్సాస్‌లోని ఎల్ పాసోలో 2020 నుంచి సరిహద్దు వద్ద వలస వచ్చిన వారిని ఆశ్రయం పొందకుండా కరోనా-19 మహమ్మారి నిరోధించింది. తరువాత టైటిల్ 42 పరిమితులను ఎత్తివేయడానికి యుఎస్ సిద్ధమవుతున్నందున వలసదారులు సరిహద్దు రహదారి వెంబడి బోర్డర్ గేట్ 42 దగ్గర వేచివున్నారు. దేశంలోకి ప్రవేశించే వలసదారుల వరదలను అరికట్టడానికి అధికారులు దానిని కఠినమైన ఆశ్రయం నియమాలతో భర్తీ చేశారు. కొత్త ఆశ్రయ నియమాలు గతంలో కంటే సరిహద్దు క్రాసింగ్‌లను మరింత కష్టతరం చేస్తాయని ఇప్పటికే వలసదారులలో వదంతులు వ్యాప్తిలో ఉన్నాయి. మెక్సికోలోని టిజువానా నుంచి కాలిఫోర్నియాలోని శాన్ డియాగోలోని రెండు ఎత్తైన సరిహద్దు గోడల వద్ద దుప్పట్లతో చుట్టబడిన చిన్న పిల్లలతో ఉన్న కుటుంబాలు ప్రాసెస్ చేయడానికి ఎదురుచూస్తున్నాయి. మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టైటిల్ 42ను ఆకస్మికంగా ముగించినందుకు రిపబ్లికన్లచే యుఎస్ ప్రెసిడెంట్ జో బైడెన్ స్లామ్ చేయబడింది.

అయితే బిడెన్ సమగ్ర ఇమ్మిగ్రేషన్ సంస్కరణను ఆమోదించనందుకు కాంగ్రెస్‌ను నిందించాడు. కోవిడ్ ప్రపంచవ్యాప్తంగా వ్యాపించడంతో ట్రంప్ తొలిసారిగా టైటిల్ 42ని మార్చి 2020లో అమలు చేశారు. రద్దీగా ఉండే నిర్బంధ సౌకర్యాల్లో వైరస్ వ్యాప్తిని అరికట్టడం ఈ ఉత్తర్వు లక్ష్యం అని ఆరోగ్య అధికారులు తెలిపారు. ఇది యుఎస్ ఆశ్రయం అభ్యర్థించడానికి అవకాశం లేకుండా మెక్సికో లేదా ఇతర దేశాలకు వలస వచ్చినవారిని త్వరగా వెళ్లగొట్టడానికి యుఎస్ అధికారులను అనుమతించింది.నిరోధించబడిన ట్రంప్ హయాంలో ప్రతిపాదించిన పరిమితులను పోలి ఉన్నాయని న్యాయవాదులు తెలిపారు.

## బలూచిలో ఉగ్రదాడి: నలుగురు మృతి

బలూచిస్థాన్‌లోని ముస్లిం బాగ్ పట్టణంలోని ఫ్రాంటియర్ కానిస్టేబులరీ క్యాంపుపై ఉగ్రవాదులు జరిపిన దాడిలో ఇద్దరు ఉగ్రవాదులు, ఇద్దరు సైనికులు మరణించారు. పాకిస్తాన్ అంతటా తీవ్రవాద గ్రూపులు దాడులు చేయడంతో దేశంలో శాంతిభద్రతలు క్షీణించాయి.
నిషేధిత తెహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్తాన్‌తో గత ఏడాది నవంబర్‌లో చర్చలు విఫలమైనప్పటి నుంచి ఆ సంస్థ తన దాడులను తీవ్రతరం చేసింది.

## పాక్ జైలు నుంచి 198 మంది భారతీయ జాలర్ల విడుదల



దేశ జలాల్లో అక్రమంగా చేపల వేట సాగిస్తున్నారని ఆరోపిస్తూ అరెస్టయి కరాచీ జైలులో మగ్గుతున్న 198 మంది భారతీయ జాలర్లను పాకిస్తాన్ అధికారులు విడుదల చేసి, వాఘా సరిహద్దులో భారత్‌కు అప్పగించారు. గురువారం సాయంత్రం కరాచీలోని మలిర్ జైలు నుంచి మత్స్యకారులు విడుదలయ్యారు. మలిర్ జైలు సూపరింటెండెంట్ నజీర్ తునియో మాట్లాడుతూ, తాము మొదటి బ్యాచ్ భారతీయ మత్స్యకారులను విడుదల చేశామని, జూన్, జూలైల్లో మరో రెండు బ్యాచ్‌లు విడుదల చేస్తామని చెప్పారు.